సింగయార్య ప్రణీత

జాతకరాజము

ఆంధ్ర వ్యాఖ్యాతలు :

శ్రీధర వెంకయ్య సిద్ధాంతి

శ్రీధర విశ్వనాధ శాస్త్రి

Sampath kumar .M

శ్రీః

ప్రస్తావన

అరుణకిరణజాలై రంచితాశావకాశా విధృతజపపటీకా పుస్తకాభీతిహస్తా
ఇతరవరకరాఢ్యా ఫుల్లకల్హారసంస్థానివసతు హృది బాలా నిత్యకల్యాణశీలా

ప్రపంచములో సుఖదుఃఖానుభవములు మానవసహజములు. కష్టము వచ్చినప్పుడు దుఃఖించుటయు, సుఖముకలిగినపుడు సంతోషించుటయు మానవ స్వభావము. అందుచే మానవుడు నిరంతరసుఖాభిలాష కలిగి కష్టనివృత్తికై ప్రయత్నించును. అప్పుడత డనుభవించు కష్టములెట్లు తొలగును, ఆగామి కష్టములెట్లు తెలియును, తన్నివారణకై సాధనము లెవ్వి అను విచారమునకు గడంగును. అంత కష్టసుఖములు పాప పుణ్యకర్మఫలితము లనియు, వానికి జన్మజన్మాంతరములందు తామే కర్తలమనియు, అందుచే నీ జన్మయందు కష్టనివృత్తికిని, సుఖావాప్తికిని తామే కర్తలము కాగలమనియు బోధపడును. వెంటనే తదుపాయములకొఱకు జాతకశాస్త్రమును, శాంతికపౌష్టికాదికర్మలను శరణుజొచ్చును. కనుక సర్వజనులును తమతమ భవిష్యద్వర్తమానకష్టకారణములను తెలిసికొని తన్నివృత్తికై పాటుపడి సుఖింతురుగాకయను సౌహార్ద్యముతో ననుకంపామతులగు ఋషీశ్వరులును, తత్సదృశులగు పండితోత్తములును జాతకశాస్త్రముల రచించినారు. అట్టి యుత్తమగ్రంథములలో జాతకరాజ మొకటి.

గ్రంథకర్త - తత్కాల నిర్ణయము

ఏలనో కాని మన పూర్వులకు చారిత్రకదృష్టి చాలస్వల్పము. జాతకరాజమను నిట్టి యపూర్వగ్రంథమును రచించిన సింగయార్యుడుగూడ నీకోటిలోనివాడే; ఇతడు కాశ్యపగోత్రోద్భవుడనియు, నాంధ్రుడనియు

శ్రీకాశ్యపకులీనేన సింగయార్యేణ ధీమతా

అని మాత్రము గ్రంథారంభశ్లోకమునుబట్టి స్పష్టమగుచున్నది. కాని యీ గ్రంథకర్త యెచ్చటివాడో యే కాలమునాటివాడో నిర్ణయించుటకు తగిన యాధారములు లభించుటలేదు. రమారమి యిరువదియైదు సంవత్సరముల క్రిందట బ్రహ్మశ్రీ పిడపర్తి సుబ్బయ్యశాస్త్రుల వారియొద్ద తాము విద్యాభ్యాసము చేయుకాలములో తమకీ గ్రంథము లభించినట్లు మానాయనగారు చెప్పుచున్నారు. వారి గురువులు తమకీ గ్రంథము గురుపరంపరా ప్రాప్తమైనదనియు, గ్రంథకర్త చాల ప్రాచీనుడనియు చెప్పుచుండెడివారట! ఈ విషయమై యించుక వివరించుచున్నాము. కృష్ణాగోదావరీ మండల ప్రాంతములందలి సిద్ధాంతులలో 'నరసింహ' మను పేరుతో ప్రచారములోనున్న గణితగ్రంథమొకటి కలదు. అందు ప్రారంభములో నిట్లున్నది.

తిథిచక్రం యత్ప్రణీతం మల్లిఖార్జునసూనువా
కాలేన మహతా తస్మిన్ ఖిలీభూతే తదాదరాత్

నౌపురీ సింగయార్యస్య నారసింహేన సూనునా
ఏతదేవం స్ఫుటతరం క్రియతే సౌరసమ్మతమ్

పై శ్లోకములవలన నీ నరసింహుడు సింగయార్యుని కుమారడనియు ఓడ (వాద)పల్లి వాస్తవ్యుడనియు స్పష్టపడుచున్నది. పై శ్లోకముల తరువాత-

షష్ఠిం కరకరగుణిం వ్యపగతసంవత్సరేణ సమ్మిశ్రం
నవగగనాబ్ధిసమేతం శకనృపకాలం విజానీయాత్

అనియున్నది. అనగా నరువదిని నిరువదిరెంటిచేపెంచి యన్నిటికి గతించిన ప్రభవాది సంవత్సరములనుజేర్చి, నాలుగవందల తొమ్మిదికలిపినచో తాత్కాలిక శాలివాహనసంవత్సరములు వచ్చునని భావము. ఇందు కరకరగుణితం అనునది శ్రీసుబ్బయ్యశాస్త్రులవారియొద్ద లభించిన గ్రంథములోని పారము. తరువాత మా నాయనగారు పంచాఙ్గములు గుణించు కాలమునకు గుణకరగుణితం అనుపారము ప్రచారములోనికి వచ్చినది. ఇప్పుడిరువది నాల్గింటిచే గుణించినగాని శకకాలము రాదు. దీనినిబట్టి యరువది సంవత్సరముల కొకమారాయరువదిని గుణించివలసిన సంఖ్య కొక్కక్కటి కలుపుకొనివలెననియు, శిష్యబోధకై గురువులు తదనుగుణముగా పారము మార్చుచుండెడివారనియు విశదమగుచున్నది. ఇందువల్ల నరసింహుడు తన గ్రంథమును రచించునప్పటి పారమేదియో నిరూపించుట కాధారము లభించుట లేదు. ఇది యిట్లుండగా నవగగనాబ్ధి సమేతం (409) అను నీ సంఖ్యాసంజ్ఞ నెందుకు గ్రహించవలసి వచ్చినదో బోధపడకున్నది. ఏతద్విషయము సిద్ధాంతులు విచారింతురు గాక! ఇక 'కరకరగుణితం అనునదే యాదిమపారమని యభ్యువగమించినచో నీ నరసింహుడు సుమారు నూరు నూటయిరువది యేండ్ల క్రిందటివాడనియు, నితని తండ్రియగు సింగయార్యుడు సుమారు నూటయరువది సంవత్సరములనాటి వాదనియు తేలును. కాని యది సమంజసముగా గనబడుటలేదు. ప్రస్తుతము మా నాయన గారివయస్సు ఎనుబదిమూడు వత్సరములు. వారు వారి గురువులయొద్ద విద్యాభ్యాసము చేయుకాలమునకు వారి వయస్సు పదునెనిమిదేండ్లు. అప్పటికి శ్రీ శాస్త్రులవారి వయస్సు ఎనుబదిరెండు వత్సరములట! కనుక నూటనలువది యేడు సంవత్సరముల క్రిందట జన్మించి పండిత ప్రకాండులని దేశమందెల్ల ప్రసిద్ధినొందిన శ్రీ శాస్త్రులవారు సుమారు నూటయిరువదేండ్ల క్రిందట గ్రంథము రచించిన నరసింహుని పేరైనను వినకుండుట యసంభావ్యము. అంతేకాక వారే యీ నరసింహుడు సుమారైదువందల సంవత్సరముల క్రిందటి వాడినిచెప్పుచుండెదివారట! కనుక 'కరకరగుణితం' అనుపారము ప్రచారములోనికి రాకపూర్వము 'శశికరగుణితం' 'దివకరగుణితం' వంటి పారము లెన్ని మారిపోయినవో చెప్పజాలము. కాని వృద్ధ వ్యవహారమునుబట్టి యీ సింగయార్యుడు సుమారారువందలయేండ్ల క్రిందటివాడని మాత్రము చెప్పవలసియున్నది. ఈ విషయమై సప్రమాణముగ నిరూపించు భార మైతిహాసకులకు వదలివేయుచున్నాము.

గ్రంథ స్వభావము - తత్త్వాశస్తము

బహుకాలమునుండియు పారాశర జైమినీయమతములు సుప్రసిద్ధములుగా నున్నవి. ఆంధ్రదేశములో మాత్రము పరాశరమతమున కున్నంత ప్రచారము జైమిని మతమునకు లేదని చెప్పవచ్చును. కారణము మృగ్యము. ప్రాచీన తరమగుటచే గాబోలు బృహత్పరాశరహోరయందు జైమినీయ మతబీజము లతి సంక్షేపముగా గనబడుచున్నవి. అయినను జైమిని మహర్షి స్వతంత్రమార్గమున తన తంత్రమును నడపి యనేకాపూర్వ విషయములను నిబద్ధము చేసినాడు. జైమిని సూత్రము లెనిమిది యధ్యాయముల గ్రంథము. ఈ విషయము జ్యోతిష రత్నమాలయందలి-

ద్వాపరే వ్యాసశిష్యో జైమిని ర్వ్యాసప్రసాదా దష్టాధ్యాయసూత్రశాస్త్ర మకరోత్ అను వాక్యమువల్ల విశదమగుచున్నది. ఫలనిర్ణయములో జైమినీయపద్ధతి సమగ్రమైనది. ఒక్కొక్క భావమును విచారించుటకు వివిధ దృష్టులతో బహు విషయములను సంపదించి ఫలితార్థముల నిది స్పష్టపరచును. అయితే వ్యాఖ్యానాపేక్ష లేకుండ సూత్రహృదయ మవగత మగుట కష్టము. ముద్రిత గ్రంథములు గూడ సమగ్రములుగలేవు. ప్రస్తుతము పలభ్యమానమగు గ్రంథమున నీలకంఠవ్యాఖ్యాన సహితముగ మొదటి రెండధ్యాయములును తద్రహితముగ మూడు నాలుగధ్యాయములును గానవచ్చుచున్నవి. ఇంకను బాలకృష్ణానంద సరస్వతీయమను విస్తృత వ్యాఖ్య కలదు. కాని యదియు నారుపాదములకు మాత్రమే యుపలభ్య మగుచున్నది. ఇది కాక వేంకటేశ్వరవృత్తి, గురువృత్తి, జ్యోతిషఃప్రదీపిక, జాతక సారసంగ్రహము, జైమినీయసూత్రవృత్తి, జ్యోతిషకల్పలత మొదలగు వ్యాఖ్యలు లభ్యము లగుచున్నవి. కాని వీనిలో నొక్క జ్యోతిషకల్పలత తప్ప మిగిలిన వన్నియు మొదటి రెండధ్యాయములకు మాత్రమే వ్యాఖ్యలుగా నున్నవి. ఇవి యిట్లుండ జైమినీయమతము ననువదించుచు తదావిష్కరణము కొరకు రచించిన స్వతంత్రగ్రంథము లనేకములున్నవి. అందు జ్యోతిషరత్నమాల, వాంఛానాధీయము, జంబునాథీయము, శ్రీకృష్ణీయము మొదలగునవి ప్రధానములు. అట్టి యుత్తమ గ్రంథములలో నీ జాతకరాజమొకటి. ఇదియు జైమినీయ గ్రంథములోని మొదటి రెండధ్యాయములకే వివరణ రూపమైన గ్రంథమని చెప్పవలసియున్నది. అయినను నేతద్గ్రంథకర్తయగు సింగార్యుడు తన గ్రంథమును గొంతవరకు సూత్రానుసారముగను, గొంత వివృతి రూపముగను రచించుటయే గాక స్వానుభవమును గూడనిందు మేళవించినాడు. ఇయ్యది సూత్రశాస్త్రదృష్టిచే నసమగ్రమైనను ఫలవిషయమున సమగ్ర గ్రంథమనియే చెప్పవలెను. అంతేకాక సూత్రగ్రంథమందును, తదితర గ్రంథములందును పేర్కొన బడనవియు, ననుభవసిద్ధములును నగు నపూర్వ విషయములిందెన్ని యేని గలవు. వానిలో గొన్నిటిని దిఙ్మాత్రముగా నిచట ప్రదర్శించుచున్నాము. సత్యవాక్కారక శ్చక్రకంరస్య కారక స్సౌమ్యఃఇత్యాది విశేష కారకత్వ ములును,

పూర్ణచంద్రశనీ కేతూ రాశిస్థా ద్వాదశం ధనం
ఛాదయే త్తద్గతాన్ జీవస్తృతీయాయో చ తద్గతాన్

ఇత్యాది గ్రహాచ్ఛాదనములును

గుర్వాచ్ఛాదితరాశిస్థచంద్ర శ్చోత్కృష్టలాభదః
శనినాచ్ఛాదితే రాశౌ కుజయుక్తేచ శత్రువత్
తద్దశాయాం తు యో గర్భ స్స మాతృమృతికారకః
గుర్వాచ్ఛాదిత రాశీయదశాయాం వా సుతోదయః

ఇత్యాద్యాచ్ఛాదనఫలములును

లగ్నాదీనాంచ తత్రత్యగ్రహాణాం చ తృతీయగాః
వేధకా బంధకా స్తేషాం చతుర్థస్థా గ్రహా స్స్మృతాః
ఇత్యాది విశేష సంజ్ఞలును శనిదృష్టేశ్చ వేధాచ్చ సహస్రప్రద ఏవ సః
గురుదృష్టేశ్చ వేధాశ్చ సహస్రాణాం ప్రదోభవేత్

ఇత్యాది వేధకాధి ఫలములును

ద్వితీయం స్యా దుపపదం లగ్నాదారూఢ నామకాత్
తస్మిన్ పాపే పాపయోగే ప్రవ్రజ్యా దారనాశనమ్

ఇత్యాది విశేష సంజ్ఞలనుబట్టి :- కళత్ర విచారణయు మొదలగు ననేకా పూర్వ విషయము లీ జాతకరాజమున గలవు.

గ్రంథ ప్రచురణావశ్యకత

జాతకరాజీయ మనుపేరుతో నీ గ్రంథములోని కొంత భాగము మాత్రము తాత్పర్యసహితముగ నొకానొకరు ప్రకటించినారు కాని యందు మూలములోనే తప్పు లెన్నియో గలవు. అంతేకాక యనేక స్థలములందు తాత్పర్యము మూలానుగుణ ముగ లేకపోవుటయే గాక విరుద్ధముగ గూడ నున్నది మేమీ గ్రంథమును చెన్నపురి ప్రాచ్యలిఖిత పుస్తక భాండారములోని జాతక రాజీయము ప్రతిని, మైసూరు ప్రాచ్యలిఖిత పుస్తకభాండారములోని జాతకరాజము ప్రతిని, ఇందుపల్లి గ్రామమున దొరకిన ప్రతిని, మావద్దనున్న ప్రతిని పరిశీలించి మూలమును నిర్ధారించినాము. ఇందులో చేరి మూలమువలె నున్న శ్లోకములు కొన్ని పునరుక్తములుగా కనబడుటచే ప్రక్షిప్తములని యెంచి యాయాస్థలములందు పత్రాధోభాగమున నుదాహరించినాము. దీని కెల్లరకు సుబోధ మగునట్లు త్వాత్పర్య ములును, సవసరమగుచోట్ల స్వానుభవమును గురుపరంపరా ప్రాప్తసంప్రదాయమును గూడచేర్చి రచించినాము. ఈ గ్రంథమును కూర్చుటయందును తాత్పర్యముల రచించుటయందును మాకు సర్వవిధముల సాయపడిన తర్కాద్యనేక శాస్త్రపారంగతులు, సుప్రసిద్ధులు నగు బ్రహ్మశ్రీ వేమూరి రామగోవిందశాస్త్రిగారికిని, తెనాలి సంస్కృతకళాశాలా ప్రధానాధ్యాపకులును వేదాంత సాహిత్యాది శాస్త్రవేత్తలును నగు బ్రహ్మశ్రీ త్రిపురారి భట్ల వీరరాఘవ స్వామి గారికిని మా కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించు చున్నాము. ఈ గ్రంథము జ్యోతిశ్శాస్త్రవేత్తలకును తదభిమానులకును నుపకరించినచో మాశ్రమసార్థకమైనదని సంతసించెదము.

-శ్రీధర విశ్వనాధశాస్త్రి

శ్రీ

జాతకరాజము

ముంగళాయతనం సర్వమంగళాలింగనోత్సుకం,
గంగాతరంగశీరంగదుత్తమాంగ మహంభజే.

తా. శిరస్సునందలి గంగానదిచే ప్రకాశించువాడును, పార్వతిని కౌగలించు కొనుటయందుత్సాహముకలవాడును, సకల శుభములకు పట్టుగొమ్మయు నగు నీశ్వరుని భజించుచున్నాను.

శ్రీకాశ్యపకులీనేన సింగయార్యేణ ధీమతా
నామ్నా జాతకరాజోఽయం బాలబోధాయ తన్యతే.

తా. పూజ్యుడగు కశ్యపమహర్షివంశజుడగు సింగయార్య పండితునిచే జ్యోతి శ్శాస్త్రేచ్ఛగలవారికి సులభముగా తెలియునట్టు లీజాతకరాజమను గ్రంథము రచింప బడుచున్నది.

గురుః పూర్ణశుభ శ్శుక్ర స్త్రిపాదశుభ ఈరితః
బుధస్సార్ధ శుభః క్షీణచంద్రః పాదశుభః స్మృతః. 1

తా. బృహస్పతి సంపూర్ణశుభుడు, శుక్రుడు త్రిపాద శుభుడు. బుధుడు అర్ధ శుభుడు. క్షీణచంద్రుడు పాదశుభుడు.

పూర్ణచంద్రో గురుసమ శ్శుక్రతుల్య స్త్రిపాచ్ఛశీ
అర్ధచంద్రోఽప్యర్ధశుభః పూర్ణపాపౌ శనిధ్వజౌ. 2

తా. పూర్ణచంద్రుడు గురుతుల్యుడు. త్రిపాద పూర్ణుడగు చంద్రుడు శుక్ర తుల్యుడు. అర్ధచంద్రుడు అర్ధశుభుడు. శని కేతువులు పూర్ణపాపులు. వివరణ : శని కేతుపులు గ్రంధకర్త పూర్ణపాపులనిరి, కాని కేతువు ఎట్లున్నను శని భగవానుడు మాత్రము కూడా. లగ్నాత్తు ఆధిపత్యము రీత్యా శుభా అశుభములను నిర్ణయింపక ఫలితములు చెప్పిన వాస్తవమునకు విరుద్ధముగానుండును.

కుజ స్త్రిపాదపాప స్సాదర్ధపాపో రవి స్స్మృతః
క్షీణచంద్ర స్త్రిపాత్పాపః పాపయుక్తో బుధస్తథా. 3

తా. కుజుడు త్రిపాదపాపుడు. రవి అర్ధపాపుడు. క్షీణ చంద్రుడు త్రిపాద పాపుడు. పాపులతో గూడిన బుధుడును త్రిపాదపాపుడే. వివరణ : బుధుడు పాపులతో కూడిన త్రిపాద పాపుడనిరి కాని కన్యాలగ్నమునకు లగ్నరాజ్యాధిపతియైన బుధుడు కేంద్రాదిపత్య దోషముచే కేంద్రములోనున్న యోగమిచ్చుటలేదు. కాని ఏ యొక్క పాపితో కలిసినను, పాపస్థానములో ఉన్నను కేంద్రాధిపత్య దోషము పోయి యోగము నిచ్చును. కాని ఆ భావాధిపత్య భావములును కొద్దిగా పాడుచేయును.

క్షీణచంద్రేణ సహితౌ బుధశుక్రౌ గురూపమౌ
రాహుర్నక్రీ ధనుస్సూర్యోగురుతుల్యో న సంశయః 4

తా. క్షీణచంద్రునితో గూడిన బుధశుక్రులు బృహస్పతివలె సంపూర్ణశుభులు. అట్లే మకరమందున్న రాహువును ధనుస్సునందున్న సూర్యుడును గురు సమానులే.

నీచశ్చాస్తమిత శ్చంద్ర శ్శనితుల్యో న సంశయః
శనీక్షితశ్చ తత్తుల్య శ్చంద్రో నీచోఽళి రస్యతు 5

తా. నీచను పొందినట్టిగాని అస్తమించినట్టిగాని చంద్రుడు నిశ్చయముగా శనితో సమానుడగును. అట్లే శనిచే చూడబడు చంద్రుడును శనితుల్యుడే అగును. చంద్రునకు నీచస్థానము వృశ్చికము.

శనిదృష్టః క్షీణచంద్రో గురుదృష్టో భవేద్యది
గురుతుల్యః పూర్ణచంద్రో గురురాశి గత స్తథా. 6

తా. క్షీణచంద్రుడైనను శనిచే చూడబడినను గురునిచే చూడబడెనేని గురు సమానుడగును. అట్లే పూర్ణచంద్రుడు గురురాసులగు ధనుర్మీనములందుండెనేని గురునితో సమానుడగును.

పాపసంబంధతః పాప శ్చంద్రః కర్కటగోఽపివా
బుధోఽపి పాపసంబంధా త్పాపః స్వస్థానగోపిఽవా 7

తా. చంద్రుడు స్వక్షేత్రమైన కర్కాటకమందున్నను పాపులతో సంబంధించెనేని పాపుడే అగును. అట్లే బుధుడు తన స్థానములగు కన్యామిధునములందున్నను పాపసంబంధము కలిగెనేని పాపుడే అగును.

నైసర్గిక శుభత్వం హి పాపత్వ మపి కీర్తితం
ఆగంతుకశుభత్వం చ పాపత్వ మపి కథ్యతే 8

తా. ఇంతవఱకు స్వాభావికములగు శుభాశుభత్వములు చెప్పబడినవి. ఇక ముందు తాత్కాలికములగు శుభాశుభత్వములు చెప్పబడును.

కేంద్రాధిపత్య దుస్థానవృత్తి పాపప్రసక్తితః
శుభానా మపి ఖేటానాం పాపత్వం సంభవే ద్ధ్రువమ్ 9

తా. శుభగ్రహములకు గూడా కేంద్రాధిపత్యములచేతను దుష్టస్థానము లందుండుటచేతను పాపులతో సంబంధించుట చేతను పాపత్వమే సంభవించును.

లగ్నాధిపత్యా త్తద్దృత్తేః కేంద్రకోణాధిపత్యతః
పాపానా మపి ఖేటానాం శుభత్వమపి సంభవేత్. 10

తా. పాపగ్రహములకుగూడా జన్మలగ్నాధిపత్యము, జన్మలగ్నస్థితి కేంద్రకోణాధిపత్యములు వీనివల్ల శుభత్వము కలుగును.

షష్ఠం రంధ్రం వ్యయంచాపి దుస్థానం పరికీర్తితం
సర్వేషాం కోణనేతృత్వం శుభత్వస్య ప్రయోజకమ్ 11

తా. ఆఱు ఎనిమిది పండ్రెండు ఇవి దుస్థానములు. గ్రహములన్నిటికిని కోణాధిపత్యము శుభప్రదము.

త్రిషడాయపతిత్వం స్యా దశుభత్వ ప్రయోజకం
రంధ్రవ్యయేశతా చ స్యా దశుభత్వ ప్రయోజకా 12

తా. మూడు ఆఱు పదకొండు స్థానముల ఆధిపత్యమును, ఎనిమిది పండ్రెండు స్థానముల ఆధిపత్యమును పాపత్వమునిచ్చును.

శుభానాం కేంద్రవాసిత్వం శుభదానస్య సాధనం,
పాపానాం కేంద్రవాసిత్వ మశుభస్య హి సాధనమ్ 13

తా. కేంద్రములందున్న శుభగ్రహములు శుభఫలములను పాపగ్రహములు పాపఫలములను ఇచ్చును.

లగ్నకర్మాధిపత్యం తు శుభయో రతిశోభనం
పాపానాం చాశుభం ప్రాయస్సర్వేషాం కోవర్తనం 14

తా. శుభగ్రహములకు లగ్నరాజ్యాధిపత్యములు శుభప్రదములు, పాపగ్రహము లన్నిటికి కోణస్థితి తరచుగా అశుభప్రదమైనది.

జన్మరాశిస్తు లగ్నం స్యాల్లగ్నం చంద్రాశ్రితోఽపి చ
లగ్నేశ్వరోఽపి చంద్రశ్చ స్యాల్లగ్నం స తు కారకం 15

తా. జన్మలగ్నమును, చంద్రుడున్న రాశియు, జన్మలగ్నాధిపతి ఉన్న రాశియు, చంద్రలగ్నాధిపతి ఉన్న రాశియు లగ్నములగును. ఆ చంద్రాధిష్ఠిత రాశ్యధిపతయే కారకుడగును.

లగ్నమేవ తనస్థానం ద్వితీయం ధనముచ్యతే
ముఖస్థానం చ తద్ముక్తం స్థానం భోజనసత్యయోః 16

తా.జన్మలగ్నమే దేహస్థానమనియు, ద్వితీయము ధనస్థానము ముఖస్థానము భోజనస్థానము సత్యస్థానము (వాక్‌స్థానము) అని చెప్పబడుచున్నవి.

బాహ్వాల్పాహారనేత్రాణాం స్థానం దక్షిణదృక్బతత్
ధనస్య మృదుభాషాణాం కారకో గురురుచ్యతే 17

తా. ఆద్వితీయస్థానము బాహువులకు, అల్పాహారమునకు, నేత్రములకు విశేషించి దక్షిణనేత్రమునకు స్థానమగుచున్నది. ధనమునకును, మృదువాక్కులకును బృహస్పతి కారకుడగుచున్నాడు.

నేత్రస్య కారక శ్శుక్ర శ్చంద్రో భోజనకారకః
సత్యవాక్కారక శ్శుక్రో గురు ర్వచనకారకః 18

తా. శుక్రుడు నేత్రకారకుడు, చంద్రుడు భోజనకారకుడు, శుక్రుడు సత్య వాక్కారకుడు, గురుడు వక్తృత్వకారకడు.

భ్రాతృస్థానం తృతీయం చ కంరస్థానంచ విక్రమః
పాత్రాభరణయుద్ధానాం స్థానం తత్కారకాన్భుణు 18

తా. మూడవది సోదరులకు కంరమునకు పరాక్రమమునకు పాత్రలకు ఆభరణములకు యుద్ధములకు స్థానము. ఆ యాకారకులను చెప్పుచున్నాను. వినుము.

భ్రాతురుద్ధస్యభౌమ స్స్యాత్కారకో భూషణేరవిః
కంరస్య కారక స్సౌమ్యో విక్రమస్య శనిః స్మృతః
పాత్రాణాం కారకో దేవమంత్రీ త్యేవం వినిర్ణయః 20

తా. అంగారకుడు సోదరునకు యుద్ధమునకును, రవి భూషణములకును, బుధుడు కంరమునకును, శని పరాక్రమమునకును, బృహస్పతి పాత్రలకును, కారకులని శాస్త్రనిర్ణయము.

చతుర్థం వాహనం బంధుర్మాతా సింహాసనం తథా
సుఖం గృహం భూమి మిత్రం బాహుస్థానంతు కారకః 21

తా. నాలుగవది వాహనమునకును, బంధువులకును, తల్లికిని సింహాసనమునకును, గృహమునకు, భూమికి, మిత్రునకు, బాహువులకు స్థానమగుచున్నది. ఆయా కారకులను ముందు చెప్పుచున్నాడు.

వాహనస్యతు శుక్రశ్చ దివా మాతుశ్చ భార్గవః
నిశిమాతుశ్శశీ బంధో సుఖస్యాపి గురుఃస్మృతః 22

తా. వాహనమునకును, పగలుజన్మించెనేని జననికిని శుక్రుడు కారకుడగును. రాత్రి జన్మించెనేని చంద్రుడు మాతృకారకుడగును. బంధువులకును సుఖమునకును గురుడు కారకుడగుచున్నాడు.

భూకారకః కుజోజ్ఞేయో గృహస్య గురు దీరితః
బాహ్యోశ్చంద్రః కారకః స్యాదితి శాస్త్రవినిర్ణయః 23

తా. కుజుడు భూమికిని, గురుడు గృహమునకును, చంద్రుడు బాహువులకును కారకులని శాస్త్రనిర్ణయం.

పంచమం హి సుతస్థానం బుద్ధిస్థానం తథైవచ
మంత్రాభిచారదేవానాం స్థానం చ హృదయస్య చ 24

తా. పంచమము పుత్రులకు బుద్ధికి మంత్రములకు ఇతరులకు హానికరమగు కార్యములకు దేవతలకు హృదయమునకు స్థానము.

మాతులస్య సుమంత్రస్య స్థానం తత్కారకా ఇమే
గురుః పుత్రస్య బుద్ధేశ్చ బుధో మాతులకారకః 25

తా. ఆ పంచమము మేనమామకు మంచి ఆలోచనలకు స్థానము. గురువు పుత్రునకు బుద్ధికిని, బుధుడు మేనమామకు కారకులు. వివరణ : ఇతర గ్రంధము లందు షష్ఠస్థానమును మేనమామకు స్థానముగా చెప్పబడినద. ఎందుచేతననగా లగ్నాత్తు చతుర్థము మాతృస్థానము అయినది. ఆ స్థానాత్తు తృతీయము తల్లి సోదర స్థానము అగుచున్నది.

అభిచారాదిమంత్రాణాం దేవానాం కారకో బుధః
హృదయస్య సుమంత్రాణాం కారకో గురురుచ్యతే 26

తా. అభిచారాదిమంత్రములకు దేవతలకు బుధుడు కారకుడు. హృదయము నకు యోగ్యములైన మంత్రములకు గురువు కారకుడు.

షష్ఠం స్యాచ్చ రిపుస్థానం జ్ఞాతిస్థానం ఋణస్యచ
రోగస్థాన మథౌదార్యస్థానం తత్కారకాः పునः 27

తా. ఆఱవది శత్రువులకు, జ్ఞాతులకు, ఋణమునకు, రోగమునకు, ఔదార్య మునకు, స్థానమగుచున్నది. ఆయా కారకులను ముందు చెప్పుచున్నాడు.

రిపూణాం కారకో భౌమः జ్ఞాతీనాం కారక శ్శనిः
కుజో ఋణస్య రోగస్య కారక శ్చంద్ర ఉచ్యతే. 28

తా. అంగారకుడు శత్రువులకును, ఋణమునకును, శని జ్ఞాతులకును, చంద్రుడు రోగమునకు కారకులు.

ఔదార్యకారకో మందః సప్తమస్థాన మీరితం
కళత్రభోగదంతానాం నాభేస్తత్కారకా ఇమే. 29

తా. శని ఔదార్యమునకు కారకుడు. సప్తమము కళత్రమునకు భోగమునకు దంతములకు నాభికిస్థానము. ఆయా కారకులు ముందు చెప్పబడుచున్నారు.

కళత్రకారక శ్శుక్ర శ్చంద్రో భోగస్య కారకః
దంతానాం కారకో జీవో నాభే స్సౌమ్యః ప్రకీర్తితః 30

తా. శుక్రుడు కళత్రమునకును, చంద్రుడు భోగములకును, బృహస్పతి దంతము లకును, బుధుడు నాభికిని కారకులు.

అష్టమం హ్యాయుషస్థానం మరణం గుహ్య మీరితం
ఆయుర్మరణయోర్మందో బుధో గుహ్యస్య కారకః 31

తా. అష్టమము ఆయుస్సుకు మరణమునకు గుదమునకు స్థానము. శని ఆయుస్సుకు మరణమునకు కారకుడు. బుధుడు గుహ్యమునకు కారకుడు.

భాగ్యతీర్థ పితృస్థానం నవమం తపసస్తథా
కవి ర్భాగ్యస్య తీర్థస్య కారకస్తపసో గురుః
శనిర్నిశి దివా సూర్యః ప్రోక్తౌ జనక కారకౌ. 32

తా. నవమము భాగ్యమునకు తీర్థములకు తండ్రికి తపస్సుకు స్థానము. శుక్రుడు భాగ్యమునకును తీర్థములకును, గురువు తపస్సుకును కారకులు. రాత్రియందు పుట్టిన వారికి శనియు, పగలు పుట్టినవారికి సూర్యుడును పితృకారకులు.

రాజ్యాఖ్యం దశమస్థానం ఆజ్ఞాయాః కీర్తిమానయోః
స్థానం జీవోరుజానూనాం కారకాగ్రుణు తత్ఫలం 33

తా. దశమము రాజ్యమనుపేరు గలిగి, ఆజ్ఞకును, కీర్తికిని, గౌరవమునకును, జీవికకును, తొడలకును, మోకాళ్ళకును స్థానమగుచున్నది. ఆయా కారకులను ముందు చెప్పుచున్నాడు.

రాజ్యాజ్ఞా కీర్తిమానానాం కారక శ్శుక్ర ఉచ్యతే
జీవస్య కారక శ్చంద్రః జానూర్వోర్గురు రీరితః 34

తా. రాజ్యము ఆజ్ఞకీర్తి గౌరవము వీనికి శుక్రుడు కారకుడు. జీవికకు చంద్రుడును, తొడలకు మోకాళ్ళకు గురువును కారకులు.

లాభజ్యేష్ఠ భ్రాతృ జంఘాస్థాన మేకాదశం స్మృతం
వామకర్ణస్య చ స్థానం శనిర్లాభస్య కారకః 35

తా. ఏకాదశము లాభము జ్యేష్ఠభ్రాత పిక్కలు ఎడమచెవి వీనికి స్థానము. శని లాభమునకు కారకుడు.

జ్యేష్ఠభ్రాతుర్గురు శ్చంద్రో జంఘాయాః కారకః స్మృతః
బుధో వామస్య కర్ణస్య కారకో ద్వాదశం వ్రణు. 36

తా. గురువు జ్యేష్ఠ భ్రాతకును, చంద్రుడు పిక్కలకును, బుధుడు ఎడమ చెవికిని కారకులు. ద్వాదశమునుగూర్చి ముందు చెప్పుచున్నాడు. వివరణ : కొన్ని గ్రంధములందు శనిని భాతృకారకుడుగా చెప్పిరి.

పాపస్య స్వర్గనరకపిత్యాణాం స్థానమీరితం
వాద్యఘోషస్య సదసద్వ్యయ భృత్యపదం స్మృతమ్
అసద్వ్యయస్య దినకృత్ స్వర్గసద్వ్యయయోర్గురుః 37

తా. ద్వాదశము పాపము స్వర్గము నరకము తండ్రి మృదంగాది వాద్యధ్వని సద్వ్యయము అసద్వ్యయము భృత్యులు వీనికి స్థానము. సూర్యుడు అసద్వ్యయమునకు గురువు సద్వ్యయమునకు కారకులు.

కారకః పితృభృత్యానాం బుధ ఇత్యుచ్యతే బుధైః
శని ర్వాజ్యే ధ్వజః పాపే నరకే కారకః స్మృతః 38

తా. బుధుడు తండ్రికిని, సేవకులకును, శని మృదంగాది వాద్యములకును, కేతువు పాపమునకును నరకమునకును కారకులు.

బలవచ్ఛుభసంధో భవే చ్ఛుభఫలప్రదః
బలవత్పాపసంబంధో భవే త్పాపఫలప్రదః 39

శుభ శుభైస్తు సంబంధః శుభాశుభ ఫలప్రదః
సాహచర్యంచ దృష్టిశ్చ సంబంధః పరికీర్తితః 40

తా. బలవంతులగు శుభులతోడి సంబంధము శుభఫలము నిచ్చును. బలవంతులగు పాపులతోడి సంబంధము పాపఫలమునిచ్చును. శుభులతోను పాపులతోను సంబంధము మిశ్రఫలమునిచ్చును. ఒకరాశియందుంటట సామాన్య విశేష దృష్టులు కలిగియుండుట సంబంధము మనబడును. వివరణ: శత్రు క్షేత్రమందున్న గ్రహము, అస్తంగతమైన గ్రహము పాపుడైన తాను స్థితిపొందిన భావమును పాడుచేయక తన ఆధిపత్య భావములను పాడుచేయును.

స్వమిత్రోచ్చక్షేత్రగత స్తదృక్సంబంధవాన్ బలీ,
నీచారిక్షేత్రగస్తాదృక్సంబం ధ్యస్తగతోఽబలః 41

తా. స్వక్షేత్రమును మిత్రక్షేత్రమును ఉచ్చక్షేత్రమును పొందినవాడును, అట్టి వారితో సంబంధము గలవాడును బలవంతుడగును. నీచక్షేత్రమును శత్రుక్షేత్రమును పొందినవాడును, అట్టివారితో సంబంధము గలవాడును, అస్తంగతుడును దుర్బలుడగును.

చరాం శ్చరగతాః ఖేటాః స్థిరాః స్థిరగతానపి
స్థిరాస్థిరగతాః ఖేటా శ్చరాచరగతా నపి
ద్విస్వభావో ద్విస్వభావం తత్రస్థా స్తత్రసంస్థితాన్ 42
పశ్యంతి నికటాం స్తక్ష్వా పార్శ్వాభిముఖ సంస్థితాన్ 43

తా. చరరాశియందున్న గ్రహములు చరరాశియందున్న వానిని, స్థిరరాశియందున్న గ్రహములు స్థిరరాశియందున్నవానిని, స్థిరచరరాసులయందున్న గ్రహములు చరస్థిర రాసుల యందున్నవానిని, ద్విస్వభావము ద్విస్వభావమును, ద్విస్వభావమందున్నవి ద్విస్వభావమందున్న వానిని, చరస్థిరములందలి గ్రహములు సమీపమందున్న వానిని వదలి పార్శ్వము లందున్న వానిని, ఎదురుగ నున్నవానిని చూచును.

ఏకాదశే చతుర్థే చ ద్వితీయేసంస్థితా గ్రహాః
ద్రష్టు ర్దృష్టే రవష్టంభకరా హ్యర్గళవ త్సృతాః 44

తా. పదకొండు, నాలుగు, రెండు ఈ స్థానములందున్న గ్రహములు అర్గళము వలె చూచెడి గ్రహము దృష్టికి సహాయకారులగుచున్నవి.

ఏకాదశస్థాః ప్రబలాః ద్వితీయస్థ గ్రహార్గళం
ఏతే భవంతి శుభదా శ్శుభా శ్చే దర్గళగ్రహాః 45

తా. ఏకాదశమందుండు గ్రహములు ద్వితీయమందున్న గ్రహముల అర్గళమునకు ప్రబలములైనవి. ఈ అర్గళగ్రహములు శుభులైన శుభఫలము నిచ్చును.

అశుభా శ్చేదశుభదా దృష్టేః స్థైర్యకృదర్గళః
తృతీయే దశమే ద్రష్టు ర్ద్వాదశే సంస్థితా గ్రహాః 46

తా. అర్గళగ్రహములు పాపులైన దుష్టఫలము నిచ్చును. ద్వాదశము తృతీయము దశమము, ఈ స్థానములందుండు గ్రహములు చూచెడి గ్రహము దృష్టికి బలము కలిగించు అర్గళమగును.

క్రమా ద్విరోధ్యర్గళాని పూర్వేషాం ఫలదాయినః
చతుర్ద్వి లాభదశమ వహ్నిద్వాదశవర్తినః
గ్రహాణా మర్గళాని స్యు ర్విరుద్ధాని త్రికోణగాః 47

తా. నాలుగు రెండు పదకొండు ఈ స్థానములందుండు గ్రహములు క్రమముగా పది పండ్రెండు మూడు ఈ స్థానములందున్న గ్రహములును, గ్రహములకు త్రికోణ ములందున్న గ్రహములును, విరుద్ధార్గళము లగుచున్నవి.

చరస్థితో గ్రహః పశ్యే దేకాదశగతగ్రహం
స్థిరస్థో నవమస్థంచ ద్వంద్వస్థ స్సప్తమే స్థితమ్. 48

తా. చరరాశియందున్న గ్రహము తనకు ఏకాదశ మందుండు గ్రహమును, స్థిరరాశియందున్న గ్రహము తనకు తొమ్మిదవరాశియందున్న గ్రహమును, ద్విస్వభావ రాశియందున్న గ్రహము తనకు సప్తమమందున్న గ్రహమును చూచును.

అష్టమం చ తృతీయం చ ఆయుస్థానం చ మారకం
స్థానంతు సప్తమం నేత్రం పూర్వాత్పబల ముత్తరమ్ 49

తా. అష్టమము, తృతీయము, ఆయుస్థానములు. సప్తమము ద్వితీయము మారక స్థానములు. వీనిలో తృతీయ ద్వితీయముల కంటె అష్టమ సప్తమములు ప్రబలములు.

తదీశో మారక స్తేన సహ తత్ర స్థితో గ్రహః
లగ్నత్రికోణకర్మేశసంబంధీ తత్పతి ర్భవేత్. 50

తా. అద్వితీయ సప్తమాధిపతులు లగ్న పంచమ నవమదశమాధిపతులతో సంబంధించనియెడల వారును, వారితో గలసి అచట నున్నవారును మారకులగుదురు.

పూర్ణచంద్ర శ్శనీకేతూ రాశిస్థా ద్వాదశం ధనం
ఛాదయే త్తద్గతాన్ జీవస్తృతీయాయౌ చ తద్గతాన్ 51

తా. పూర్ణచంద్రుడును శనియు కేతువును తామున్న రాసులకు రెండు పండ్రెండు రాసులను, అచటనున్న గ్రహములను ఆచ్ఛాదింతురు. గురువు తానున్నరాశికి మూడు పదకొండు రాసులను అందున్న గ్రహములను ఆచ్ఛాదించును.

వివరణ : గురుడు, శని, పూర్ణచంద్రుడు, కేతువు ఆచ్ఛాదన గలదు అనిరి. కాని తత్కాల మిత్రత్వములోని గ్రహమున్న భావమునుండి 2,3,4,10,11,12 లందున్న గ్రహములు తత్కాల మిత్రులు అగుదురున్న విషయము దీనికి సరిపోవును. దశానాధుడు, అంతర్దశానాధుడు దశాంతర్దశలలో ఇచ్చే ఫలితముల మీద ఆచ్ఛాదన చేసే గ్రహములు ప్రభావము తప్పక ఉండును.

లగ్నాత్తృతీయగే మందే కేతౌ లగ్నదశాంతరే
బలవత్పుంగ్రహా స్సంతి నోచే త్పుత్రీం లభేద్ధ్రువమ్ 52

తా. లగ్నమందు కేతువును తృతీయమందు శనియు నుండి వారికి బలవంతులగు పురుషగ్రహముల సంబంధము లేనియెడల వారి అంతర్దశలందు పుత్రిక కలుగుట నిశ్చయము. పంచమస్థానము (సంతానం) తృతీయ దృష్టితోశని, పంచమ దృష్టితో కేతువును చూచినప్పుడు పంచమ శత్రుక్షేత్రమైనచో అయినచో సంతానము కలుగకపోవచ్చును.

గురుణాచ్ఛాదితే లగ్నే తద్దశాయాం లభేత్సుతం
తేనాచ్ఛాదిత రాశీశదశాయాం వా సుతోదయః
పాపగ్రహాణాం సంబంధోనస్యా దితి వినిర్ణయః

తా. లగ్నము నాచ్ఛాదిందచుచున్న గురునిదశయందును, ఆ గురుదాచ్ఛాదించిన రాశ్యధిపతిదశయందును, పాపగ్రహములు సంబంధము లేనియెడల పుత్రసంతానము తప్పక కలుగును. 53

అష్టమే పాపసంబంధే గురుణాచ్ఛాదితే సతి
గురుశ్శుభో యది భవే త్తద్దశాయాం శుభం భవేత్

తా. అష్టమమందు పాపులుండి శుభుడైన గురునిచే నాచ్ఛాదింపబడెనేని, అష్టమమందున్న గ్రహముల దశలయందును గురుదశయందును అష్టమాధిపతిదశయందును శుభము కలుగును. 54

శనినాచ్ఛాదితే రాశౌ కుజయుక్తేచ శత్రువత్
తద్దశాయాం తు యోగర్భ స్స మాతృమృతికారకః

తా. కుజుడున్న రాశి శనిచే నాచ్ఛాదింపబడెనేని వారిదశలందు కలిగెడు సంతానము తల్లికి మరణప్రదమగును. 55

శుభాచ్ఛాదితరాశౌ చ శనిభౌమోభయావృతే
తద్దశాయాం గర్భమృతి ర్యోగచ్ఛే ద్వీక్షణం నచేత్.

తా. ఏ గ్రహము శుభులచేతను శన్యంగారకులచేతను ఆచ్ఛాదింపబడి శుభగ్రహ వీక్షణము లేకుండునో ఆ గ్రహదశయందు గర్భనాశనము కలుగును. 56

గురుస్తు స్వాశ్రితం రాశిం ఛాదయే త్సత్యమేవహి
కోణద్వయం సప్తమంచ గురుః పూర్ణంహి పశ్యతి.

తా. గురుడు తానున్నరాశిని ఆచ్ఛాదించును. పంచమనవమములను సప్తమమును చూచును. 57

గురుదృష్టౌ మందయోగే గురుదృష్టి ర్బలాధికా
తయోర ప్యుభయో ర్యోగే మందదృష్టి ర్బలాధికా

అయంహి నిర్ణయః పుత్రపుత్రీ జననహేతవే
జీవనే గురుయోగాచ్చ మందదృష్టి ర్బలాధికా

తా. గురుదృష్టి కలుగుచుండగా శనియొక్క దృగ్యోగాది సంబంధమున్నను గురుదృష్టియే బలవత్తరమైనది. ఆ యిరువురిదృగ్యోగాది సంబంధము కలిగినపుడు శనిదృష్టి బలవత్తరమగును. ఈ నిర్ణయము సంతానవిషయమున వర్తించును. సంతానము జీవించు విషయములో గురుని దృగ్యోగాదులకన్న శనిదృష్టియే బలవత్తరమైనది. 58 59

శనే ర్దశమదృష్టేశ్చ తృతీయా ప్రబలా తథా
నవమ్యాః పంచమీదృష్టి ర్గురోః ప్రాబల్య మాప్నుయాత్.

తా. శనికి దశమదృష్టి కంటె తృతీయదృష్టియు, గురునకు నవమదృష్టికంటె పంచమదృష్టియు ప్రబలములు. 60

గురుణాదృష్టచంద్రోఽపి గురుతల్యః ప్రకీర్తితః
పాపాధికోఽశుభోఽపి స్యా ద్గురుదృష్ట్యా శశీశుభః

తా. గురునిచే చూడబడిన చంద్రుడు గురునితో సమానుడగును. అధిక పాపుడైనను అశుభుడైనను గురునిచే చూడబడెనేని చంద్రుడు శుభుడగును. 61

లగ్నేమందే స్థితే లగ్నదశాయాం ప్రేష్యతాం వ్రజేత్
భైక్ష్యంవా దుర్లభం తస్య పాపాంతరయుతే శనౌ

తా. లగ్నమందున్న శనిదశ వచ్చినపుడు జాతకుడు దాసత్వమును పొందును. ఆ శని ఇతరపాపులతో కూడెనేని వానికి భిక్షముకూడా దొరకదు. లగ్నములో శని ఉన్నంతమాత్రము శనిదశలో దాస్యము కలుగుటలేదు. అనుభవములో అట్టి దాస్యము శనికి దశమాధిపతితో సంబంధముండిన గాని కలుగుటలేదు. కాని లగ్న శని తన సప్తమదృష్టితో వ్యాపారస్థానమైన సప్తమమును చూచుటచేత చేసే వ్యాపారము లేదా ఉద్యోగములో చిక్కులు తెచ్చి పెట్టును. 62

శనిదృష్టస్య లగ్నస్య దశాయా మశుభం భవేత్
కుజస్యాష్టమదృష్టేశ్చ చతుర్థీ ప్రబలామతా.

తా. లగ్నమును చూచుచున్న శనిదశయందు అశుభముకలుగును. కుజుని కష్టమదృష్టికంటె చతుర్థదృష్టియే ప్రబలమైనది. 63

స చే దశుభసంబంధ శ్శుభో వా యోగకారకః
చంద్రరాహు బుధార్కారా శ్శుక్రలగ్నగతాః పురః
రాశీ నేనవాచ్ఛదయంతి నలగ్నం పశ్చిమంగ్రహాన్

తా. లగ్నకుజునకు పాపసంబంధములేనియెడల శుభుడుగాని యోగకారకుడు గాని అగును. శుక్రరాసులను పొందిన చంద్రరాహు బుధసూర్య కుజులు ముందున్న రాశిని గ్రహములను ఆచ్ఛాదింతురు. వెనుకనున్న రాశిని గ్రహములను ఆచ్ఛాదించరు. 64

లగ్నాధిపదశాబ్దాస్తు షడేవ స్యు రనంతరం
తథా ద్వితీయాధిపతేః తృతీయేశస్య వత్సరాః
తతస్తృతీయస్థానస్య దశా షడ్వార్షికా మతా
పశ్చాల్లగ్నదశావర్షా ద్వావింశతి రుదీరితాః

65 66

తా. లగ్నాధిపతికి ద్వితీయాధిపతికి తృతీయాధిపతికి దశాసంవత్సరములు ఆరు ఆరు. తృతీయస్థానమునకును ఆరు సంవత్సరములే. లగ్నదశావర్షములు ఇరువది రెండు.

వింశత్యబ్దా శశిదశా దశమాధిపతే ర్దశా
పంచాశద్వర్షపర్యంతా ఇతి శాస్త్రవినిర్ణయః 67

తా. చంద్రుని దశ ఇరువది వత్సరములు, దశమాధిపతిదశ ఏబది వత్సరములు.

వ్యయస్థానే శుభయుతే తద్దశైశ్వర్యభంజికా
స్వభావపాపయుక్తం చే న్మహదైశ్వర్యదాయినీ 68

తా. వ్యయస్థానమందున్న శుభులు ఐశ్వర్యమును నశింప జేయుదురు. అచటనున్న పాపులు గొప్ప ఐశ్వర్యము నిత్తురు. వృశ్చికలగ్నమునకు వ్యయములోనున్న గురుని దశయందు పుత్రులు, పుత్రికలు వారి వారి వివాహములకు గురుడు ఖర్చు చేయించుట తప్పక జరుగును. మకరలగ్నమునకు నైసర్గిక పాపి అయిన శని ధనుస్సునందు స్థితిపొందిన తృతీయ దృష్టితో ధనమును చూచుటచేత ఐశ్వర్యము కలిగించెను.

ద్వితీయభావతన్నాథౌ శుభయుక్తౌ స్థితౌ యది
మహదైశ్వర్యభోగస్స్యా చ్ఛుభదృష్టౌ తు కిం పరమ్. 69

తా. ద్వితీయస్థానము, స్థానాధిపతి శుభులలో కూడినను సంబంధించినను మహదైశ్వర్యము కలుగును. ఆద్వితీయముగాని స్థానాధిపతిగాని శుభులచే చూడబడిన యెడల మరింత మహదైశ్వర్యము కలుగును.

శుభదృష్టౌ శ్శుభై ర్విద్ధా ద్వితీయానౌ శుభాధిపాః
బలిన శ్చే చ్ఛుభాభ్యాం తే మహదైశ్వర్య మాప్నుయాత్. 70

తా. ద్వితీయము మొదలైన స్థానములందున్న శుభస్థానాధిపతులు శుభులచే చూడబడినగాని విద్ధులైనగాని, లేక ఇద్దరు శుభగ్రహముల దృక్సంయోగములవల్ల బలవంతులైనగాని గొప్ప ఐశ్వర్యము కలుగును.

లగ్నే గ్రహో ద్వితీయో వాతృతీయే వా శుభో నచేత్
అశనాచ్ఛాదనే తస్య లభేతాం నాత్ర సంశయః 71

తా. లగ్న ద్వితీయ తృతీయములందు శుభగ్రహము లేకున్నను, ఆ జాతకునకు అన్నవస్త్రములుండును.

లగ్ననేత్ర తృతీయేషు తదీశేషు పదేషు వా
శుభేషు విద్ధదృష్టేషు స సహస్రప్రదో భవేత్. 72

Scanned by CamScanner

తా. లగ్న ద్వితీయ తృతీయ స్థానములందుండు గ్రహములును, ఆస్థానాధిపతులును, వారున్న స్థానములును శుభములయ్యేనేని లేక శుభులచే చూడబడినను వేధనుపొందినవారైనను వారు వేలకొలది ధనము నిచ్చువారగుదురు.

తృతీయస్థే తృతీయేశీ ద్విస్వభావంచ తద్యది
శుభేన విద్ధదృష్టే చస సహస్రప్రదో భవేత్. 73

తా. తృతీయము ద్విస్వభావమై తదధిపతి అచటనేయుండి శుభగ్రహముచే చూడబడి విద్ధుడయ్యేనేని ఆ గ్రహము వేలకొలది ధనము నిచ్చును.

శతప్రదః స్థిరం స్యా చ్చే చ్చరం చే ద్ద్విశతీ భవేత్
తృతీయం తత్పతౌ తద్గే శుభదర్శనవేధయో 74

తా. తృతీయము స్థిరరాశియైన యెడల వందలకొలది ధనము వచ్చును. ఆ తృతీయము చరరాశియై అందు తధిపతిగాని అందున్న గ్రహముగాని శుభదృష్టి వేధలు పొందెనేని రెండు వందలకొలది ధనము వచ్చును.

పాపో లగ్నే ద్వితీయేచ తృతీయే చ గ్రహోయది
స సహస్రప్రదః కింతు భవేద్దాతృత్వమాత్రవాన్. 75

తా. లగ్నమందు పాపుడుండి ద్వితీయ తృతీయములందు గ్రహము లున్న యెడల వేలకొలది ధనము వచ్చును. కాని జాతకుడు దాతృత్వము మాత్రము కలవాడ గును.

శనిదృష్టేశ్చ వేధాచ్చ సహస్రప్రద ఏవ సః
గురుదృష్టేశ్చ వేధాచ్చ సహస్రాణాం ప్రదోభవేత్. 76

తా. లగ్నమునకు శని దృష్టిగాని వేధగాని ఉన్నయెడల సహస్రము మాత్రము వచ్చును. గురుని దృష్టిగాని వేధగాని ఉన్నయెడల వేలకువేలు ధనము వచ్చును.

లగ్నే గ్రహో ద్వితీయేచ తృతీయేచ శుభోయది
సీమాప్రభు ర్వదే న్నూనం వేధదర్శనయో స్సతోః 77

తా. లగ్న ద్వితీయ తృతీయములందు శుభగ్రహముండి, శుభగ్రహముల వేధ దృష్టులు కలిగెనేని ఆ జాతకుడు కొంత దేశమునకు ప్రభువగును.

లగ్నే గ్రహవిహీనేచ పాయుక్తేచ తద్గ్రహే
మధ్యగే శనికేత్వోశ్చ న సహస్రప్రదో భవేత్. 78

తా. లగ్నమందు గ్రహము లేకున్నను, లగ్నాధిపతి పాపయుక్తుడైనను, శని కేతువులకు నడుమ నున్నను సహస్రము ధనమిచ్చువాడు కాడు.

బలవచ్ఛనికేతుభ్యాం విద్ధ స్సమ్ముఖగోపిఒ వా
సహస్రప్రద ఏవ స్యా స్నాత్ర కార్యావిచారణా 79

తా. లగ్నాధిపతి శనికేతువులచే వేధను పొందినను, వారి కెదురుగా నున్నను వేలకొలది ధనమిచ్చువాడే అగును.

యది లగ్నే గ్రహోనాస్తి ద్వితీయేచేద్గ్రహస్థితిః
లగ్నస్య గురుశుక్రాభ్యాం వేధే సాహస్రదో భవేత్ 80

తా. లగ్నమందు గ్రహములేకున్నను, ద్వితీయమందు గ్రహముంది లగ్నము నకు గురుశుక్రుల వేధ కలిగినేని వేలకొలది ధనమిచ్చువాడగును.

పాపాంతరితలగ్నే చ శనౌ సంపద్వినశ్యతి
గురుయోగే తు సంపత్స్యాత్తర్వభావే వ్యయం క్రమః 81

తా. లగ్నము పాపమధ్యస్థమై అందు శని యున్నచో సంపద నశించును. ఆ లగ్నమునకు గురుసంబంధమున్నచో సంపద కలుగును. భావము లన్నిటికి నిదే క్రమము. లగ్నము పాపమధ్యస్థము అయి అందు శనియున్న సంపద నశించును అనిరి. కాని లగ్నమునకు ద్వితీయ, వ్యయములందు పాపులున్న లగ్నమునకు పాపార్గళముపట్టి లగ్నమధ్యములో (అనగా ఒకేభాగలో లగ్నము, అందుశని) ఉన్న తప్పక ఫలితము జరుగును.

మధ్యగోభయరాశిస్థ భానుకేతు శనైశ్చరాః
ఐశ్వర్యఘాతుకా న స్యుః కింతు స్త్రీధనకారకాః 82

తా. పాపగ్రహమధ్యస్థమైన ద్విస్వభావరాసులందు సూర్య కేతు శనులున్న ఐశ్వర్యమును పోగొట్టరు. పైగా స్త్రీ ధనము నిచ్చువారగుదురు.

మధ్యస్థ గురురాశిస్థ కేతుమంద దివాకరా
నస్త్రీసంపత్కరాః కింతు కించి దైశ్వర్యకారిణః 83

తా. పాపగ్రహమధ్యస్థములైన ధనుర్మీనములందు కేతు శని సూర్యులున్నచో స్త్రీ ధనము నీయరు. కాని కొంచెముగా నైశ్వర్యము నిత్తురు.

మధ్యస్థ చరరాశిస్థ కేతుమందౌ దరిద్రతాం
కుర్వాతే చాంగనాశంచ భానుజో మాతృమారకః 84

తా. పాపగ్రహ మధ్యస్థములైన చరరాసులందు కేతుశనులున్నచో దారిద్ర్యమును అంగవైకల్యమును నిత్తురు. శని మాతృమారకము చేయును.

స్త్రీ ప్రజాః ప్రసవా త్పూర్వం నశ్యంతి నతు తత్పరం
శనియోగే తథా భౌమయోగేచే త్పూత్యనంతరమ్. 85

తా. ఆ యోగమందు స్త్రీ సంతానము ప్రసవమునకు పూర్వమే నశించును. శని సంబంధముగాని కుజసంబంధముగాని కలిగినేని ప్రసవించిన తరువాత ఆ స్త్రీ సంతానము నశించును.

లగ్న స్యాంతరితే ద్వారి శనివేధే ధనీ భవేత్
ద్వంద్వరాశీశ సంబంధి దశా ద్రవ్య ప్రదాయినీ. 86

తా. జననము లగ్నముకు మధ్యభాగమందు కలిగి శనివేధనొందెనేని జాతకుడు ధనవంతుడగును. ద్విస్వభావరాశ్యధిపతికి సంబంధించిన దశ ద్రవ్యము నిచ్చును. అనగా పై లగ్నాధిపతిగాని శనిగాని సంబంధించినపుడని భావము.

శుభత్వం చించితం తస్య ప్రతిబంధాది లక్షణం
ఫలప్రదగ్రహస్యైవం బ్రూయా ద్బలవినిర్ణయః 87

తా. లగ్నాధిపతియొక్క శుభత్వము విచారింపబడినది. ఫలమునిచ్చు గ్రహము యొక్క శుభత్వము విచారింపబడినది. ఫలమునిచ్చు గ్రహముయొక్క ప్రతిబంధాది లక్షణమును నిట్లే చెప్పవలెను. బలనిర్ణయము కూడా ఇట్లే చేయవలెను.

స్వస్థానగతఖేటస్తు న ఫలప్రతిబంధకః
వేధశ్చ సర్వశాస్త్రేషు న చోక్తః ప్రతిబంధకః 88

తా. స్వక్షేత్రమందున్న గ్రహము ఫలమునకు ప్రతిబంధకము కాదు. ఏ శాస్త్ర మందును వేధయు ప్రతిబంధకమును చెప్పబడలేదు.

లగ్నాత్తతృతీయసంబంధిగ్రహస్య శుభవీక్షితా
సహస్రప్రదతాయాం వా ప్రభుత్వే వా నృణాంబుధైః 89

తా. తృతీయస్థానముతో సంబంధించిన గ్రహమునకు శుభవీక్షణము వేల కొలది ధనమిచ్చుటకును ప్రభుత్వ మిచ్చుటకును సమర్థమైనది.

లగ్నాదీనాంచ తత్రత్యగ్రహాణాంచ తృతీయగాః
వేధకా బంధకా స్తేషాం చతుర్థస్థా గ్రహాస్స్మృతాః 90

తా. లగ్నము మొదలైన వానికిగాని అందుండు గ్రహములకుగాని తృతీయ మందున్న గ్రహము వేధక మనియు, చతుర్థమందున్న గ్రహము బంధకమనియు చెప్పబడును.

ద్వితీయే వా తృతీయే వా శనికేతూ యది స్థితౌ
తచ్ఛాదితస్య లగ్నస్య దశాయా మశుభం భవేత్. 91

తా. లగ్నలగ్నాధిపతులకు ద్వితీయమందుగాని తృతీయమందుగాని శని

Scanned by CamScanner

అధిపః ప్రథమః ప్రోక్తో ద్వితీయ స్తత్ర సంస్థితః
తృతీయః కారకః ప్రోక్తః ఫలదానే తు పండితైః 92

తా. ఫలము నిచ్చుటలో విచారాశ్రయీ భూతమైన స్థానముయొక్క అధిపతిని మొదటివానిగను స్థానమందున్న వానిని రెండవవానిగను కారకుని మూడవవానిగను గ్రహించవలెను.

త్రింశద్భాగాత్మకే లగ్నేయో గ్రహోధికభాగవాన్
సామాన్యకారకా దాత్మకారకః ప్రబలో హిసః 93

తా. ఏ లగ్నమందైనను ముప్పది భాగలలో నెక్కువభాగలు భుక్తమైన గ్రహము ఆత్మకారకుడనబడును. ఆ గ్రహమునకు చెప్పబడిన సామాన్య కారకత్వములకంటె ఆత్మకారకత్వమే ప్రబలమైనది.

స శుభశ్చే చ్ఛుభం పుంసామశుభత్వేఽ శుభం యది
తన్యూనభాగోఽ మాత్యస్యా త్తస్యానుసరణాద్గ్రహాః 94

తా. ఆ ఆత్మకారకుడు శుభుడైన శుభఫలమును పాపుడైన పాపఫలమును నిచ్చును. ఆత్మకారకునికంటె తక్కువభాగలు భుక్తమైన గ్రహము అమాత్యకారకుడగుచున్నాడు.

తన్యూనభాగోభ్రాతా స్యాన్మాతాతన్యూనభాగవాన్
పితా తన్యూనభాగస్యా త్పుత్ర స్తన్యూనభాగవాన్. 95

తా. అమాత్యకారకునికంటె తక్కువభాగలు భుక్తమైనవాడు భ్రాతృకారకుడు. అతనికంటె తక్కువభాగలు భుక్తమైనవాడు మాతృకారకుడు. అతనికంటె తక్కువభాగలు భుక్తమైనవాడు పితృకారకుడు. ఈతనికన్న తక్కువభాగలు భుక్తమైనవాడు పుత్ర కారకుడు.

తన్యూవభాగోజ్ఞాతిస్యా ద్దారా స్తన్యూవభాగవాన్
అశుభా అపి తేఽ మాత్య శ్శుభశ్చే చ్ఛుభదాయినః 96

పుత్రకారకునికంటె తక్కువభాగలు భుక్తమైనవాడు జ్ఞాతికారకుడు. వీనికన్న తక్కువభాగలు భుక్తమైనవాడు కళత్రకారకుడు. అమాత్యకారకుడు శుభుడయ్యేనేని భ్రాత్రాది కారకులశుభులైనను శుభఫలమునే ఇచ్చెదరు.

గుర్వాచ్ఛాదిత లగ్నస్య దశా తు ఫలదాయినీ
తతస్యా త్ప్రథమం పుత్రగర్భో ద్రవ్యార్జనం తతః 97

తా. లగ్నము గుర్వాచ్ఛాదితమైనచో ఆ లగ్నదశ శుభఫలము నిచ్చును. అందు వలన ముందు పుత్రసంతానము తదుపరి ద్రవ్యసంపాదనము కలుగును.

పితృబంధుకరౌ మందరవీ కవిసుధాకరౌ
మాతృబంధుకరౌ మధ్యేతయోస్స్యాన్మారకోభవేత్ 98

తా. శనిసూర్యులు పితృబంధుకారకులు. శుక్రచంద్రులు మాతృబంధు కారకులు. వీరిలో బలవంతమైన గ్రహము వారి వారికి మారకుడగును.

లగ్నం దృష్ట్వేందులగ్నం చ సర్వభావాధిపాన్ స్థితాన్
తద్దృష్ట్యాచాదకాన్ జ్ఞాత్వా బ్రూయా త్ప్రబలతః ఫలమ్ 99

తా. లగ్నమును, చంద్రలగ్నమును, అందున్న భావాధిపతులను, ఆచ్ఛాదకులను పరిశీలించి అందలి ప్రబలమైన గ్రహమునుబట్టి ఫలము చెప్పవలెను.

ప్రాబల్యం రాశినాధస్య వీక్ష్యాచ్ఛాదక బాధకాన్
రాశిస్థితగ్రహదశాఫలం రాశే ర్వదే ద్బుధః 100

తా. రాశ్యధిపతియొక్క బలమును, ఆచ్ఛాదక గ్రహమును, బంధక గ్రహమును పరిశీలించి, రాశియొక్కయు రాశియందున్న గ్రహముయొక్కయు దశాఫలమును చెప్పవలెను.

గుర్వాచ్ఛాదితరాశీయదశాయాం పూర్ణజీవనం
ఏష్యరాశిం ఛాదయతి శుభపాకే గురుః పునః 101

తా. గురుడాచ్ఛాదించిన రాశిదశయందు పుష్కలమైన జీవనము కలుగును. ఆ గురువు శుభఫలవిషయములో రాబోవు రాశినిగూడ నాచ్ఛాదించును.

యుగ్మరాశిచ్ఛాదకత్వే బహులాబో భవే దురోః
స్థిరస్య మధ్యమం కించి చ్చరస్య ఛాదనే ఫలమ్. 102

తా. గురువు ద్విస్వభావరాశి నాచ్ఛాదించినపుడు పూర్ణఫలమును, స్థిరరాశి నాచ్ఛాదించినపుడు మధ్యమఫలమును, చరరాశి నాచ్ఛాదించినపుడు స్వల్పఫలమును నిచ్చును.

శుభగ్రహే సహచరే గురుర్బహుఫలప్రదః
ఛాదితస్య గురోశ్చ స్యా ద్బహులాభప్రదా దశా. 103

తా. శుభగ్రహముచే నాచ్ఛాదింపబడిన గురుని దశకూడా నిచ్చును. శుభ గ్రహముచే నాచ్ఛాదింపబడిన గురుని దశకూడా బహులాభము నిచ్చునదే.

గుర్వాచ్ఛాదితరాశిస్థ శ్చంద్ర శ్చేత్కృష్టలాభదః
యుగ్మరాశిదశా ద్రవ్యస్త్రీ సంభోగప్రదా నృణామ్ 104

తా. గురునిచే నాచ్ఛాదింపబడిన చంద్రునిదశ ఉత్కృష్ట లాభము నిచ్చును. అట్లే గురునిచే నాచ్ఛాదింపబడిన ద్విస్వభావరాశిదశ ధనమును స్త్రీ సంభోగమును నిచ్చును.

గురుస్స్వాశ్రిత రాశీయదశాయాం చ శుభప్రదః
స్వపూర్వపరరాశీయదశాయాం క్షేమదస్త్వసౌ 105

తా. గురుడున్న రాశిదశ శుభఫలము నిచ్చును. ఆ గురునకు ముందు వెనుకల నున్న రాశిదశలు క్షేమప్రదములు.

క్షేమదగ్రహయోగోఽస్య రాశేశ్చ ఫలదోగురుః
స్వస్యైవ ఫలయోగే చ పూర్వాపరదశాసు చ 106

తా. ఇతనికి రాశికిని యోగకారక గ్రహసంబంధము గలిగినపుడు పూర్వాపర దశలయందును, తనకు మాత్రము ఫలదాతృత్వమున్నప్పుడును గురుడు ఫలప్రద మగును.

తృతీయైకాదశదశాకాలే క్షేమప్రదో గురుః
ఛాదకత్వే గురోర్యాత్రాకాలే ప్యేవం విచింతయేత్ 107

తా. తృతీయైకాదశస్థానముల దశాకాలమందు గురుడు యోగప్రదుడగును. ఆ గురువున కాచ్ఛాదకత్వము కలిగినపుడును తానున్న రాశిని విడచిపోవునపుడును ఇట్లే విచారించవలెను. అనగా క్షేమప్రదుడని భావము. అనుభవములో కన్యా లగ్నము నకు గురుడు ఏకాదశమైన కర్కాటకములో శని నక్షత్రమైన పుష్యమి, ఉచ్చగతుడై ఉన్న యోగించుటలేదు. విజ్ఞులు దీనిని ఇంకను పరిశీలించతగినది. కాని వ్యయ స్థానమైన సింహములో స్థితిపొందిన కన్యాలగ్నమునకు వ్యయాధిపతియైన రవి, చతుర్థాధిపతియైన గురుడు వీరు ఉభయులు పరివర్తన చెందిన వైద్యవృత్తి నిచ్చును.

గుర్వాచ్ఛాదితరాశీయదశాయాం శుభపాపయోః
అంతర్దశా దిశత్యేవ శుభం పాపం బలే సతి 108

తా. గురుదాచ్ఛాదించిన రాశియందు బలవంతులగు శుభపాపుల అందర్దశా కాలమందు శుభపాప ఫలముల నిచ్చును.

యత్ర కుత్రాపి రాశౌ స్యా ద్యోపికో గ్రహస్థితః
ద్వితీయాదౌ గ్రహే రాశౌ తస్మా న్నృపతిసంజ్ఞికః 109

తా. ఏరాశికైనను ఏ గ్రహములైనను ద్వితీయము మొదలుకొని వరుసగా నున్న యెడల ఆ జాతకుడు రాజు అగును.

లగ్నాధిపే లగ్నగతే తన్నాథౌ పార్శ్వయో ర్యది
ఆయే తృతీయే తన్నాథౌ యది స్యాతాం ప్రభుర్భవేత్ 110

తా. లగ్నాధిపతి లగ్నమందును, ద్వితీయ తృతీయాధిపతులు ద్వితీయ తృతీయ ములయందును లాభవ్యయాధిపతులు లాభవ్యయములందును ఉన్న యెడల జాతకుడు ప్రభువగును.

ద్వితీయాదౌ గృహే లగ్ననాథ స్తస్య నవాంశగః
తన్నవాంశేన సదృశో జన్మరాశి శ్శుభః భవేత్ 111

తా. లగ్నాధిపతి ద్వితీయాది రాసులందుండగా జన్మరాశి అతని నవాంశను పొంది తన్నవాంశతో సమానమైన దయ్యెనేని అది శుభమైనదగును.

గ్రహయుక్తేపిఒ లగ్నే చేద్ద్వితీయాదౌగ్రహోనచేత్
తల్లగ్నం నవమాంశేన తుల్య మిత్యభిధీయతే 112

తా. లగ్నమందు గ్రహముండి ద్వితీయాదులందు గ్రహము లేనియెడల ఆ లగ్నము లగ్నమందలి గ్రహముయొక్క నవమాంశతో సమానమైనది.

లగ్నే పాపే ద్వితీయే చ తృతీయే చ న చేచ్ఛుభః
స యావద్గ్రహసంయుక్త స్తత్సంఖ్యాయు ర్వదే ద్బుధః 113

తా. లగ్నమందు పాపులుండి ద్వితీయతృతీయములందు శుభులు లేకుండెనేని లగ్నమందలి గ్రహసంఖ్యను బట్టి ఆయుపరిమితిని నిర్ణయించవలెను.

బలక్రమాచ్ఛాదకేషు ద్విత్రేషు ప్రవదే త్ఫలం
ఉచ్చ స్వక్షేత్ర మిత్రత్వము గ్రాశి ప్రబలాంశతః 114

తా. ఇద్దరు ముగ్గురు ఆచ్ఛాదకు లున్నప్పుడు వారి వారి బలమును బట్టియు, ఉచ్చ స్వక్షేత్రము మిత్రగ్రహసంబంధము రాశియొక్క ప్రబలాంశ వీనినిబట్టియు, ఫలమును చెప్పవలెను.

ఉచ్చత్వాదిషు ధర్మేషు ద్వాభ్యా మేకేన వాయుతః
రాశి స్ససూర్య స్సశని ర్యతా ప్రజ్ఞా తథోచ్యతే 115

తా. రాశియందు శనిసూర్యులుండి వారు ఉచ్చత్వాది ధర్మములలో నొకటి రెండు ధర్మములు కలిగి యున్నప్పుడు వారివారి బలమునుబట్టి ఫలము చెప్పవలెను.

ఛాదకా ద్వేధబంధాచ్చ ప్రతిబంధా చ్చతుర్విధం
ఫలం తత్ర ఛాదకస్య ప్రాబల్యా త్ఫల ముత్తమమ్ 116

తా. ఛాదక వేధక బంధక ప్రతిబంధకులను బట్టి ఫలము నాలుగు విధము లగుచున్నది. అందులో ఛాదకుని బలమునుబట్టి ఉత్తమఫలము చెప్పవలెను.

భావసంధిగతః ఖేటో భవిష్యత్ఫలదాయకః
ద్విస్వభావగతాః ఖేటాస్తే సర్వే ఫలదాయినః 117

తా. భావసంధియందున్న గ్రహము ముందు రాశిఫలము నిచ్చును. ద్విస్వభావ రాశిని పొందిన గ్రహము లన్నియు ఫలము నిచ్చును.

Scanned by CamScanner

పాశ శ్చరాది ద్రేక్కాణో భుజంగ స్థిరమధ్యమః
ద్విస్వభావాంతిమం ప్రాహుః ద్రేక్కాణంనిగళంబుధా 118

తా. చరలగ్నపు మొదటి ద్రేక్కాణమును పాశమనియు, స్థిరలగ్నపు మధ్యమ ద్రేక్కాణమును భుజంగమనియు, ద్విస్వభావలగ్నపు తుది ద్రేక్కాణము నిగళమనియు సంజ్ఞ కలవి.

గురుదృష్టః క్షీణచంద్రః ప్రబలో హి గురు ర్యథా
చరోచ్చసహితోఽపి స్యాత్ స్థిరోచ్చ సహితశ్శుభః 119

తా. క్షీణచంద్రుడైనను గురునిచే చూడబడెనేని గురునివలె ప్రబలు డగును. చరలగ్నమందుచ్చతో నున్నవానికంటె స్థిరలగ్నమందుచ్చతో నున్నవాడు ప్రబలుడు.

రాశి మధ్యగతః భేటోఽప్యర్ధ రాశిగతః పునః
స్వస్థః ప్రాథమికం దద్యా ద్భక్తి గతఫలం దిశేత్. 120

తా. రాశిలో 14,15,16 భాగలను పొందిన గ్రహమును సగము రాశిలోని పూర్వభాగలను పొందిన గ్రహమును, స్వక్షేత్రమును పొందిన గ్రహమును ముఖ్య ఫలము నిచ్చును. వక్రగ్రహము వెనుకటి గ్రహ మిచ్చిన ఫలము నిచ్చును.

విలగ్న ధర్మకర్మేశాః యుక్తా వాన్యోన్యగేహగాః
సమసప్తమగా స్తేషాం తే సర్వే ఫలదాయకాః 121

తా. లగ్నభాగ్యరాజ్యాధిపతులు ఒకరితో నొకరు కలసి కొనినను, అన్యోన్య క్షేత్రములందున్ననూ, పరస్పరదృష్టి కలవారైనను, శుభఫలము నిచ్చెదరు

యే గ్రహాః ప్రబలా స్సర్వే సప్తమే నిష్ఫలా స్థితాః
గురు దృష్ట క్షీణచంద్రదృష్టా స్సర్వే గ్రహా అపి 122

తా. గురువీక్షణము కలిగిన క్షీణచంద్రునిచే చూడబడు గ్రహము లన్నియు శుభ ఫలము నిచ్చును. ప్రబల గ్రహములకు సప్తమమందున్న ప్రబల గ్రహములు నిష్ఫలము లగును.

పాపాంతరితలగ్నే చే త్పాపో భౌమార్కవీక్షితః
స ఏవ పాపమధ్యస్థ స్స పాపో నాత్రసంశయః 123

తా. పాపమధ్యస్థమైన లగ్నమందు కుజసూర్యులచే చూడబడిన పాపగ్రహ మున్నను, ఆ గ్రహమే కేవల పాపగ్రహమధ్యస్థమైనను పాపియే యగును.

కేంద్రత్రికోణే మంద శ్చేన్నిశాయాం భృగుజోఽహని
పాపదృష్టిః పాపమధ్యే లగ్నే చే న్మాతృమారకః 124

తా. కేంద్రత్రికోణములందు శనియున్న యెడల రాత్రియందును, పాపమధ్యస్థ మైన లగ్నమునకు పాపదృష్టి కలిగినపుడు పగటియందును, శుక్రుడు మాతృమారకు డగును.

కుజార్కీ మధ్యే లగ్నే చే చ్చశీ రంధ్రే దివాకరః
పాపేక్షితే క్రమా ద్రాత్రౌ దివా మాతృమృతింపదేత్ 125

తా. కుజశనులమధ్యనున్న రాశియందు చంద్రుడుండెనేని రాత్రియందును, అష్టమమందు సూర్యుడుండి పాపులచే చూడబడెనేని పగటియందును మాతృమార కము చెప్పవలెను.

బ్రూయాదుక్త గ్రహాణాం చ దృష్టానాం చ దశాసు చ
మారకస్థానతన్నాధబల మీక్ష్య శుభాస్వదేత్ 126

తా. పైన చెప్పిన గ్రహములయొక్కయు చూచెడి గ్రహములయొక్కయు దశల యందు ద్వితీయసప్తమ స్థానముల యొక్కయు తదధిపతులయొక్కయు బలమును విచారించి శుభఫలముల చెప్పవలెను.

రాత్రిజస్య పితుర్మంధభౌమౌసప్తమ గౌరవేః
చంద్రస్య సప్తమే జీవమందౌ మాతృవిరోధినౌ 127

తా. రాత్రియందు పుట్టినవాని విషయములో సూర్యునకు సప్తమమందున్న శన్యంగారకులు తండ్రికిని, చంద్రునకు సప్తమమందున్న గురుశనులు తల్లికిని మారక లగుదురు.

ఏవ మే వాష్టమగతౌ కుజార్కీ జీవచాదకౌ
సూర్యేందూ బలవంతౌ చే త్పితృమాతృవిరోధినౌ 128

తా. ఇట్లే బృహస్పతి నాచ్ఛాదించుచు నష్టమమందున్న కుజశనులును, సూర్య చంద్రులును, బలవంతులైనయెడల క్రమముగా పితృమాతృ మారకమును చేయు దురు.

పాపస్థితో యత్ర రాశౌ పాపాంతరితవీక్షితః
బలవాం స్తుభసంబద్ధః హ్యైన్యే త ద్భావనాశకః 129

తా. పాపమధ్యస్థుడై పాపవీక్షణము కలిగిన గ్రహమునకు శుభసంబంధము కలిగెనేని ఆ భావమున కాగ్రహము బలవంతమైనదగును. శుభ సంబంధము లేనియెడల నా గ్రహ మా భావమునకు నాశము చేయును.

బలవత్సుభసంబంధీ యద్భావే బలవాన్ స్థితః
స భావో వృద్ధిమాప్నోతీ త్యేవం శాస్త్రవిదాం మతమ్ 130

తా. భావాధిపతి భావమందు శుభసంబంధము కలిగి బలముగా నుండెనేని ఆ భావము వృద్ధి పొందును.

కర్మస్థానగతైః పాపైః శుభసంబంధవర్జితైః
పరసేవోపజీవీస్యాత్ త్రిభి స్సేవ్యుపసేవకః 131

తా. దశమస్థానమందు శుభసంబంధములేని పాపులున్నచో సేవావృత్తిచే జీవించు వాడగును. ఆ దశమమందు మూడు పాపగ్రహములున్నచో సేవకులను సేవించి జీవించు వాడగును.

లగ్నరాశినవాంశేశౌ గురుపూర్ణనిశాకరౌ
యే చాన్యే నీచశత్రుస్థాః ఖేటా శ్చే త్సరకర్మకృత్. 132

తా. గురువును పూర్ణచంద్రుడును క్రమముగా లగ్ననవాంశాధిపతులుగా నుండి ఇతరగ్రహములు నీచయందును, శత్రుస్థానమందును ఉన్నయెడల జాతకుడు పరులకు నౌకరిచేయును.

పాపగ్రహాః పుత్రరాశౌ పాపమిత్రేణ వీక్షితాః
యది తత్ర భవే దర్భలాభో న హ్యత్ర సంశయః 133

తా. పుత్రస్థానమందున్న పాపగ్రహములు మిత్రములగు పాపులచే చూడబడి రేని వారి వారి దశలు దర్భలాభము నిశ్చయముగా కలుగును.

అపి క్రూరగ్రహా స్సర్వే కేంద్ర నీచారి సంస్థితా
బలవచ్ఛుభసంబంధే భవంతి శుభదాయకా 134

తా. గ్రహములు కేంద్రమందును, నీచయందును, శత్రు క్షేత్రములందున్నను బలవంతులగు శుభులతో సంబంధము గలిగెనేని శుభఫలము నిత్తురు.

రిపురంధ్రవ్యయస్థేషు క్రూరేషు హ్యబలేషు వా
సర్వేషు క్రమత స్సౌమ్యసంబంధా న్నృపతి ర్భవేత్ 135

తా. క్రూరగ్రహములు బలహీనములై షష్టాష్టమవ్యయ స్థానములందుండి శుభ సంబంధము కలిగెనేని జాతకుడు రాజు అగును.

దివార్క శశినౌ సౌమ్యస్తే హిలగ్నస్య కారకా
ధనభ్రాత్రో శ్శనిగురూ బంధుశ్శూన్యః కుజః కవిః 136

తా. పగలుజన్మించినవానికి ప్రథమద్వితీయ తృతీయ ద్రేక్కాణములందు క్రమముగా సూర్యచంద్రబుధులు తనుకారకులగుదురు. ధనమునకు గురుడును, భ్రాతలకు శనియు, బంధువులకు కుజుడును, వ్యయమునకు శుక్రుడును కారకులగుదురు.

కళత్రధర్మయో ర్భౌమః సూర్యజో ధిషణ స్మితః
త ఏవ కారకా లాభరిః ఫయోః పండితైస్స్మృతాః 137

తా. కుజశనులు కళత్రభాగ్యములకును, గురుశుక్రులు లాభవ్యయములకును కారకులు.

వివరణ: కుజ శనులు కళత్ర భాగ్యమునకు కారకులు అనిరి. కళత్ర భాగ్యము అనగా వివాహమునకు, వివాహము తరువాత కలిగెడి సంపద సప్తమ భావములో ఈ కుజశనులు అయిన జాతకములు అనుభవములో కలవు. అనుభవ ములో గ్రంథకర్త చెప్పినది జరుగుటలేదు. కాని శనికిని కుజునకు ఏ ఆధిపత్యము లున్నను లగ్నాత్తు సప్తమభావములో వారు స్థితిపొంది యున్నను తప్పక నాశకారకు లగుచున్నారు.

ఆధిపత్యం హి ముఖ్యం స్యా న్మధ్యమం స్థానమీరితం
కారకం తు లఘుం విద్యా జ్జాతస్య ఫలనిర్ణయే 138

తా. జాతకునకు ఫలము నిర్ణయించుటలో గ్రహముల ఆధిపత్యము ముఖ్యమనియు, స్థితి మధ్యమమనియు, కారకత్వము స్వల్పమనియు తెలిసికొనవలెను.

భావసంధిర్వి గందాంత స్తత్ర జాతోన జీవతి
కులహంతా వాతరోగీ జీవేచ్చే న్నృపతిర్భవేత్ 139

తా. భావసంధి గందాంత మనుట నిర్వివాదము. అందుపుట్టినవాడు జీవించడు. ఒకవేళ జీవించెనేని వంశనాశకుడుగాని వాతరోగిగాని రాజుగాని అగును.

అనేకతురకోపేతో బలవచ్ఛుభలక్షణే
జ్ఞానవైర్యాశాలీ వా బలనాశా ద్భవైస్స్మృతః 140

తా. భావసంధియందున్న లగ్నమునకు శుభవీక్షణము కలిగెనేని జాతకుడనేక తురంగములు కలవాడగును. అట్టి లగ్నము బలహీనమైనచో జాతకుడు జ్ఞాన వైరాగ్య సంపన్నుడగును.

లగ్నస్య సప్తమస్థానే లగ్నేశాత్సప్తమేఽపివా
శుభశ్చే దనిస్య కస్యాపి భావస్యేశస్య వా ఫలమ్ 141

తా. లగ్నమునకుగాని, లగ్నాధిపతికిగాని, తదితర భావములకుగాని తదధిపతు లకుగాని సప్తమమందు శుభగ్రహమున్న యెడల ఆయాస్థానములకును తదధిపతుల కును బలము కలుగును.

లగ్నస్య యావత్సంఖ్యాకదూరరాశౌ తదీశ్వరః
ఆరూఢరాశిస్తస్యాపి తావద్వ్యవహితం ఫలమ్ 142

తా. లగ్నమునకు లగ్నాధిపతి ఎన్నిరాసుల దూరముగా నుండునో ఆ గ్రహమున కన్నవరాశి ఆరూఢమగును. లగ్నమునకును ఆరూఢమునకును ఎంత వ్యవధాన ముండునో ఫలము కూడా అంత వ్యవధానముగా నుండును.

ఆరూఢలాభే శుక్రేణ దృష్టే రాజా భవే న్నరః
తస్మిం చ్ఛుభయుతే సంపద్దారిద్ర్యం పాపసంయుతే. 143

తా. ఆరూఢలగ్నమునకు లాభస్థానమును శుక్రుడు చూచెనేని జాతకుడు భూపతి యగును. ఆ లాభస్థానమందు శుభగ్రహముండెనేని సంపదయు, పాపగ్రహ ముండె నేని దారిద్ర్యమును కలుగును.

లగ్నస్య వా తదీశస్య భావా ద్వాదశ కీర్తితాః
శుభాశుభత్వం ఖేటానాం పశ్యన్నేవ చ తాన్ వదేత్ 144

తా. లగ్నమునుండిగాని లగ్నాధిపతినుండిగాని పండ్రెండు భావములను విచా రించి, అందలి గ్రహముల శుభాశుభత్వములను పరిశీలించి ఆయా ఫలములను చెప్పవలెను.

స్వక్షేత్రమిత్రక్షోచ్చాంశస్థితా స్యు ర్బలినో గ్రహాః
స్వమిత్రోచ్చాంశగైర్దృష్టాస్తే చ కాలే శుభప్రదాః 145

తా. స్వక్షేత్ర మిత్రక్షేత్ర స్వోచ్చాంశలను పొందిన గ్రహములు స్వక్షేత్ర మిత్ర క్షేత్ర స్వోచ్చాంశలను పొందిన గ్రహములచే చూడబడెనేని అవి తమతమ దశలందు శుభమునిచ్చును.

అర్కస్య బలహోరాయాం గ్రహాస్సర్వే ప్రతిష్ఠితాః
కుర్వంతి సగరీనాథం జాతం నైవాత్ర సంశయః 146

తా. సూర్యుని బలముగల హోరయందున్న గ్రహము లన్నియు జాతకుని ప్రభువుగా చేయును.

భావషట్కే గ్రహాస్సర్వే స్థితా యది నిరంతరం
నృపతి స్యా చ్చతుర్థాదౌ భావషట్కే క్షితీశ్వరః 147

తా. లగ్నమునుండిగాని చతుర్థమునుండిగాని గ్రహములన్నియు వరుసగా నారు భావములందున్న యెడల జాతకుడు నృపతి యగును.

భూమిశ్వరో గ్రహా స్సర్వే యది తుర్యాది భవగాః
స్వయం వర్షాణి నవతిం మంత్రీ వా స తు జీవతి. 148

తా. గ్రహములన్నియు చతుర్థము మొదలుకొని ఉన్న యెడల ఆ జాతకుడు రాజుగాగాని, మంత్రిగాగాని తొంబదివత్సరములు జీవించును.

పంచమాదౌ గ్రహై ర్యుక్తై షష్టివర్షాణి జీవతి
నవమాదౌతు తైర్యోగే స్యాదాయుష్మాం శ్చతం సమాః 149

తా. పంచమస్థానము మొదలుకొని గ్రహము లన్నియు నుండెనేని జాతకుడు అరువది వత్సరములు జీవించును. నవమస్థానము మొదలు గ్రహము లన్నియు నుండెనేని నూరువత్సరములు జీవించును.

పూర్వషట్కే గ్రహాస్సర్వేస్థితా యస్యతు జన్మని
భాగ్యాధిపో ధనస్థ శ్చేత్సచంద్రో నృపతి ర్భవేత్ 150

తా. జన్మకాలమదు గ్రహములన్నియు లగ్నము మొదలుకొని ఆరురాసుల యందు వరుసగానుండి భాగ్యాధిపతి చంద్రునితో గలసి ద్వితీయమందుండెనేని జాతకుడు ~~ప్రభువగును~~. ప్రభుత్వో ద్యోగము చేయును.

గ్రహాశ్చా పరషట్కస్థాః ఫలం త్వేవం హి పూర్వవత్
తత్ర రాజ్ఞో భవేద్దీర్ఘ మాయుష్యం నత్ర సంశయః 151

తా. గ్రహములన్నియు అపరషట్కమందు అనగా సప్తమము మొదలుకొని ఆరు రాసులం దుండెనేని వెనుక చెప్పినట్లే ఫలము కలుగును. అంతేకాక జాతకు నకు పూర్ణాయుర్దాయము కలుగును,నిశ్చయము.

వర్గోత్తమత్వయుగ్లగ్నే బంధుశూన్యే చ చంద్రమాః
యది దృష్ట శ్చతుర్థాదినాధై ర్వావింశకో నృపః 152

తా. లగ్నము వర్గోత్తమాంశను పొందినపుడు,చంద్రుడు చతుర్థముకంటె భిన్న మగు స్థానమందుండి చతుర్థాధిపతి మొదలైన వారిచే చూడబడెనేని రాజు ఇరువది రెండు సంవత్సరములు జీవించును.

ఏకేనాపి ద్వితీయాదినాధేషు న నిరీక్షితం
లగ్నం చే జ్జాతపురుష స్సమస్త గుణవర్జిత. 153

తా. లగ్నము ద్వితీయాధిపతి మొదలైనవారిలో నొకరిచే నైనను చూడబడనిచో ఆ జాతకుడు గుణరహితుడగును.

నరో లగ్నం ద్వితీయాదినాధైర్ దృష్టం భవే ద్యది
షడాదిత్రితయాధీశైః న దృష్టం చే త్సుఖీ భవేత్ 154

తా. లగ్నము ద్వితీయాదినాధులచే చూడబడుచు షష్టాష్టమవ్యయాధిపతులచే చూడబడకుండెనేని జాతకుడు సుఖవంతుడగును.

Scanned by CamScanner

తా. లగ్నము శుభమై శుభాధిపతులచేగాని అశుభాధిపతులచేగాని చూడ బడెనేని జాతకుడు సుగుణవంతుడును ధనవంతుడును సౌఖ్యవంతుడును అగును.

పాపగ్రహస్య లగ్నం చే ద్వితీయాధీశవీక్షితం
దీర్ఘజీవీ గతభయ స్సుగుణో బలివీక్షితమ్ 156

తా. లగ్నము పాపగ్రహక్షేత్రమై ద్వితీయాధిపతిచే చూడబడెనేని జాతకుడు దీర్ఘజీవియు, భయరహితుడును అగును. ఆ లగ్నమును బలవద్గ్రహము చూచెనేని సుగుణములు కలవాడగును.

లగ్నం తస్దం తదీశం వా నేత్రరిఃఫాధిపౌ యది
పశ్యేతాం దీర్ఘజీవీ స్యాద్రా జా స్యాత్కృపణోఽన్యథా 157

తా. లగ్నమునుగాని, లగ్నమందున్న వానినిగాని, లగ్నాధిపతినిగాని ద్వితీయ ద్వాదశాధిపతులుచూచిరేని జాతకుడు దీర్ఘజీవియు, నృపతియు నగును. అట్లుకాదేని దరిద్రుడగును.

ఏక స్సుతుంగే మిత్రేవా స్యా దోజే బలవాన్ స్థితః
లగ్నేతు శుభసంబద్ధే రాజా స్యాత్కిం పరం గురుః 158

తా. ఒకగ్రహ ముచ్చయందుగాని, మిత్రక్షేత్రమందుగాని ఉండి, ఓజరాసులందు అనగా 1,3,5,7,9,11 రాసులందు బలవద్గ్రహముండి, లగ్నమందు శుభులున్న యెడల జాతకుడు రాజగును. లగ్నమందు గురువుకూడా ఉన్నయెడల ఇక చెప్పునదే మున్నది. విశేష విభవముగల రాజగునని భావము.

కేంద్రషష్ఠాధిప స్యాంతర్దశా హ్యశుభదాభవేత్
రాహుణా త్య తత్రైవ యోగే త్వశుభదావరమ్ 159

తా. కేంద్రమందున్న షష్ఠాధిపతి యందర్దశ అశుభఫలము నిచ్చును. ఆషష్ఠాధి పతికి రాహుసంబంధము కలిగెనేని మిక్కిలి అశుభఫలము నిచ్చును.

రాహుణా యుక్తఖేటస్య పాక శ్శుభకరోఽపి చ
అశుభేనైవ తుల్య స్స్యాదిత్యేవం శాస్త్ర నిశ్చితమ్ 160

తా. రాహువుతో కూడిన గ్రహదశ శుభకరమైనను పాపగ్రహదశతో సమాన మైనదే అగును.

వ్యయేఽష్టమే చతుర్థే వా రాహు శ్చే ద్రంధ్రపేక్షితః
యుతః పాపేన దృష్టో వా జలద్వీపమృతి ర్భవేత్ 161

తా. అష్టమాధిపతిచే చూడబడిన రాహువు చతుర్థాష్టమ వ్యయములందుండ పాపగ్రహముతో దృగ్యోగములు కలిగియుండెనేని జాతకుడు జలమందుగాని ద్వీప మందుగాని మరణించును.

తా. లగ్నద్వితీయాధిపతులు షష్టాష్టమ వ్యయములయందు శని శుక్రులతో సంబంధించిరేని రేచీకటి కలవాడును, సూర్యశుక్రులతో సంబంధించిరేని జాత్యంధుడును నగును.

నేత్రపః పితృమాత్రాదిస్థానపై శ్శుక్రసంయుతః
షడాదిత్రిషు వర్తేత నేత్రవైకల్య మాప్నుయాత్ 175

తా. నేత్రాధిపతి వాహనభాగ్యాధిపతి మొదలైనవారితోను శుక్రునితోను కలిసి షష్టాష్టమవ్యయములందున్నచో జాతకును నేత్రవైకల్యమును బొందును.

షడాదిత్రితయం తూక్త గ్రహాణా ముచ్చతాం వ్రజేత్
యది తే దోషకర్తారో న భవంతీతి నిశ్చయః 176

తా. పైన చెప్పిన గ్రహములకు షష్టాష్టమవ్యయములు వాని వాని ఉచ్చస్థానములైనచో ఆ గ్రహములు దోషమును కలిగించవు.

కుటుంబదారసౌ పాపయుక్తా శుక్రసమన్వితౌ
షడాదిత్రిషు సంస్థౌ చేత్తత్సంఖ్యాదారనాశనమ్ 177

తా. ద్వితీయసప్తమాధిపతులు పాపులతోను, శుక్రునితోను, కలిసి షష్టాష్టమ వ్యయములయందున్నచో ఆ పాపుల సంఖ్యతో సమానమగు కళత్రములు నశించును.

కళత్రకారకాః కేంద్రత్రికోణేషు వ్యవస్థితా
కుటుంబం చ కళత్రం చ పశ్యంతి యది వా తయోః
స్థితా శ్చే త్తా స్సవయో రేకవివాహే హి భవే ద్ధ్రువమ్ 178

తా. నిత్యులు అనిత్యులు నగు కళత్రకారకులు కేంద్రత్రికోణములందుండి ద్వితీయ సప్తమస్థానములను చూచినను, ఆ స్థానములందున్నను జాతకునకు ఏక కళత్రమే అని చెప్పవలెను.

కుటుంబేశకళత్రేశ సహితా స్తద్గ్రహే గ్రహాః
యావంత స్సంస్థితా స్తావత్సంఖ్యా భార్యా విచక్షణైః
యద్వా సంఖ్యాకళత్రాణాం బలాధిక్యనిబంధనా 179

తా. కుటుంబకళత్ర స్థానములందు తన్నాధులతో గలసి ఎన్ని గ్రహములుండునో అంతమంది భార్యలుందురు. లేదా కళత్రసంఖ్య ఆయా గ్రహముల బలా బలములనుబట్టి నిర్ణయించవలెను.

రవే ష్ష డ్దశ చంద్రస్య సప్త భామస్య షోడశ
గురోరేవం క్రమేణోహ్యా భార్యాసంఖ్యా విచక్షణైః 180

Scanned by CamScanner

తా. లగ్నాధిపతి లగ్నమునుండి యెన్నవరాశియందుండునో యా రాసుల సంఖ్యచే క్రమముగా లగ్నమునకు ముందు వెనుకల నుండుటనుబట్టి ఓజయుగ్మ రాసుల దశలను చెప్పవలెను. అనగా ఓజరాశినుండి క్రమముగను యుగ్మరాశి నుండి వ్యుత్క్రమముగను లెక్కపెట్టవలెనని భావము.

శిరోహృదయగుహ్యానా ముదయేషు నృణాం గ్రహాః
యావద్భావగతా స్తేషాం దశా తత్సంఖ్యయా మతా 169

తా. శిరస్సు హృదయము గుహ్యము వీని ఉదయస్థానములందున్న గ్రహములు తమతమ స్థానముల నుండి యెన్నిరాసులలో నుండునో వాని వాని దశలంతంత సంఖ్యగల వగును.

దేహాధిపః పాపయుక్తో దేహార్యష్టమరిః ఫగః
తస్య దేహసుఖం నాస్తి తేషు పాపా హి నిష్ఫలాః 170

తా. జన్మలగ్నాధిపతి పాపయుక్తుడై లగ్నషష్టమవ్యయములందుండెనేని జాతకునకు దేహసౌఖ్యముండదు. అంతేకాక ఆ స్థానములందున్న పాపులు ఫలశూన్యులగుదురు.

బలహీనో దేహనాథో యది స్యా ద్వ్యాధిమాన్నరః
స కేంద్రకోణగ స్స్యాచ్చే న్నహ్యధీమాంస్తు కోపవాన్ 171

తా. తనుస్థానాధిపతి బలహీనుడైన జాతకుడు వ్యాధిగలవాడగును. ఆ తనుస్థానాధిపతి బలహీనుడై కేంద్రకోణములందుండెనేని బుద్ధిమంతుడు కాకపోడు, కాని కోపముగలవాడగును.

కేంద్రత్రికోణనాథోఽపి దేహనాథేన సంయుతః
షష్ఠాష్టమవ్యయస్థ స్స్యా న్మానుషోదుర్బలో భవేత్ 172

తా. కేంద్రత్రికోణాధిపతి దేహాధిపతితో సంబంధించినను, షష్ఠాష్టమ వ్యయస్థానములందుండెనేని జాతకుడు దుర్బలుడగును.

నేత్రాధిపః పాపయుక్తో దేహనాథేన సంయుతః
షడాదిత్రిషు వర్తేత నేత్రవైకల్య మాప్నుయాత్. 173

తా. ద్వితీయాధిపతి పాపులతోను, దేహాధిపతితోను సంబంధించి షష్ఠాష్టమవ్యయములయందుండెనేని జాతకుడు గ్రుడ్డివాడగును.

నిశ్యంధ శ్శనిశుక్రాభ్యాం తత్ర చే ద్దేహనేత్రభా
జాత్యంధ స్సూర్యశుక్రాభ్యాం తౌ తత్రయది సంస్థితౌ 174

తా. లగ్నద్వితీయాధిపతులు షష్టాష్టమ వ్యయములయందు శని శుక్రులతో సంబంధించిరేని రేచీకటి కలవాడును, సూర్యశుక్రులతో సంబంధించిరేని జాత్యంధుడును నగును.

నేత్రపః పిత్రమాత్రాదిస్థానపై శ్శుక్రసంయుతః
షడాదిత్రిషు వర్తేత నేత్రవైకల్య మాప్నుయాత్ 175

తా. నేత్రాధిపతి వాహనభాగ్యాధిపతి మొదలైనవారితోను శుక్రునితోను కలిసి షష్టాష్టమవ్యయములందున్నచో జాతకును నేత్రవైకల్యమును బొందును.

షడాదిత్రితయం తూక్త గ్రహాణా ముచ్చతాం వ్రజేత్
యది తే దోషకర్తారో న భవంతీతి నిశ్చయః 176

తా. పైన చెప్పిన గ్రహములకు షష్టాష్టమవ్యయములు వాని వాని ఉచ్ఛస్థానము లైనచో ఆ గ్రహములు దోషమును కలిగించవు.

కుటుంబదారసౌ పాపయుక్తా శుక్రసమన్వితౌ
షడాదిత్రిషు సంస్థా చేత్తత్సంఖ్యాదారనాశనమ్ 177

తా. ద్వితీయసప్తమాధిపతులు పాపులతోను, శుక్రునితోను, కలిసి షష్టాష్టమ వ్యయములయందున్నచో ఆ పాపుల సంఖ్యతో సమానమగు కళత్రములు నశించును.

కళత్రకారకాః కేంద్రత్రికోణేషు వ్యవస్థితా
కుటుంబం చ కళత్రం చ పశ్యంతి యది వా తయోః
స్థితా శ్చే త్తా స్సవయో రేకవివాహే హి భవే ద్ధ్రువమ్ 178

తా. నిత్యులు అనిత్యులు నగు కళత్రకారకులు కేంద్రత్రికోణములందుండి ద్వితీయ సప్తమస్థానములను చూచినను, ఆ స్థానములందున్నను జాతకునకు ఏక కళత్రమే అని చెప్పవలెను.

కుటుంబేశకళత్రేశ సహితా స్తద్గ్రహే గ్రహాః
యావంత స్సంస్థితా స్తావత్సంఖ్యా భార్యా విచక్షణైః
యద్వా సంఖ్యాకళత్రాణాం బలాధిక్యనిబంధనా 179

తా. కుటుంబకళత్ర స్థానములందు తన్నాధులతో గలసి ఎన్ని గ్రహములుండునో అంతమంది భార్యలుందురు. లేదా కళత్రసంఖ్య ఆయా గ్రహముల బలా బలములనుబట్టి నిర్ణయించవలెను.

రవే ష్ష డ్దశ చంద్రస్య సప్త భామస్య షోడశ
గురోరేవం క్రమేణోహ్యా భార్యాసంఖ్యా విచక్షణైః 180

తా. కుటుంబకళత్రస్థానములందు సూర్యుడు చంద్రుడు కుజుడు బృహస్పతి వీరు బలవంతులై యున్నచో క్రమముగా ఆరు పది రెండు పదహారు మంది భార్యలుందురని చెప్పవలెను.

సమస్తజాతకేభ్యశ్చ జ్యాయో నాక్షత్రజాతకం
తదుక్తరీత్యా వాచ్యాని ఫలానీతి విదాం మతమ్ 181

తా. అన్ని జాతకములకంటెను నాక్షత్రదశల ననుసరించి చెప్పు జాతకము గొప్పది. ఆ దశాక్రమముచేతనే ఫలములను చెప్పవలెను.

గురువేశ్మాధిపబుధాః షడాదిత్రిషు చేత్స్థితాః
విద్యాహీనో భవేత్కేంద్రకోణే విద్యాయుతో భవేత్ 182

తా. గురుడు చతుర్థాధిపతి బుధుడు వీరు షష్టాష్టమ వ్యయములందున్నచో జాతకుడు విద్యావిహీనుడగును. వారే కేంద్రకోణములందున్నచో విద్యగలవాడగును.

ధనాధిపగురూ యస్య షడాదిత్రిషు చే త్స్థితౌ
స దరిద్రో భవే త్కేంద్రే కోణే చ ధనవాన్ భవేత్ 183

తా. ద్వితీయాధిపతియు బృహస్పతియు షష్టాష్టమవ్యయము లందున్నచో జాతకుడు దరిద్రుడగును. వారే కేంద్రకోణములందున్నచో ధనవంతుడగును.

ధనేశధిషణౌ శత్రురంధ్రరిఃపేషు చేత్స్థితౌ
మూకో భవతి వాచాలః కేంద్రకోణేషు చే త్స్థితౌ 184

తా. ద్వితీయాధిపతియు బృహస్పతియు షష్టాష్టమ వ్యయములందున్నచో జాతకుడు మూగవాడగును. వారే కేంద్ర కోణములందున్నచో వాచాలుడగును. అనుభవములో ద్వితీయాధిపతి గురుడును అష్టమాధిపతితో కలిసి 6,8,12 స్థానము లందు స్థితిపొంది బుధుడు కూడ అస్తగతము పొందినప్పుడే జాతకుడు మూగవాడగు చున్నాడు.

ఏవం పిత్రాధినేతారో ధనేశగురుసంయుతాః
షడాదిత్రిషు వర్తంతే యది మూకా భవంతి తే. 185

తా. ఇట్లే నిత్యానిత్యులగు పితృస్థానాధిపతులు ద్వితీయాధిపతితోను గురునితోను కూడి షష్టాష్టమవ్యయములందున్నచో జాతకుడు మూగవాడగును.

భ్రాతృస్థానాధిపకుజౌ షడాదిత్రిషు చే త్స్థి తౌ
భ్రాతృభావే శుభై ర్యుక్తే భ్రాతృవృద్ధి ర్న సంశయః
భ్రాతృభావే పాపగ్రహే తద్భాయే భ్రాతృనాశనమ్ 186

తా. భ్రాతృస్థానాధిపతియు కుజుడును షష్టాష్టమవ్యయము లందుండి భ్రాతృ భావము శుభగ్రహయుక్తమైనచో భ్రాతృవృద్ధియు, పాపగ్రహయుక్తమైనచో ఆ పాప గ్రహదశలందు భ్రాతృనాశమును కలుగును.

భ్రాతృస్థానే తదీశశ్చ భౌమశ్చ యది వర్తతే
పుమాన్‌భవే త్తత్పుంక్షేత్రే స్త్రీ క్షేత్రేయువతిర్భవేత్ 187
యావద్భిః పుంగ్రహై ర్దృష్టౌ బలిభి స్తౌ యుతౌ యది
నరా భవంతి తావంతః స్త్రీ గ్రహై రంగనా యది 188

తా. భ్రాతృస్థానమందు తదధిపతియు కుజుడును నుండి అది పురుష క్షేత్రమైన సోదరుడును, స్త్రీ క్షేత్రమైన సోదరియునగును. వారిద్దరకు బలవంతులగు ఎన్ని పురుష గ్రహములతో దృగ్యోగసంబంధముకలిగిన నంతమంది సోదరులును, ఎన్ని స్త్రీ గ్రహములతో దృగ్యోగసంబంధము కలిగిన నంతమంది తోబుట్టువులును నగుదురు.

బలవచ్ఛుభసంబద్ధౌ తృతీయేశకుజౌ యది
నపుంసకో భవే దత్ర యదీశో బుధ ఏవ సః 189

తా. తృతీయాస్థానాధిపతి బుధుడేయగుచు తృతీయమందాబుధుడును కుజుడును బలవంతులగు శుభులతో దృగ్యోగ సంబంధము కలిగి యుండిరేని జాతకుడు నపుంసకుడగును.

చతుర్థే చ స్వనాథేన యుక్తే దేహాధిపేన వా
గృహాగమ శ్శీఘ్ర మేవ విలంబేన కుజాన్వితే 190

తా. చతుర్థస్థానము తదధిపతితోగాని తనుస్థానాధిపతితోగాని కూడియుండిన శీఘ్రముగను, కుజునితో కూడియుండిన నాలస్యముగను గృహప్రాప్తి కలుగును.

స చే చ్చతుర్థనాథ స్స్యా చ్ఛుభేన గృహసంభవః
సోఽపి దుఃస్థానవర్తీ చేత్సపాపోఽగ్ని ర్గృహే భవేత్ 191

తా. ఆ చతుర్థాధిపతి శుభయుక్తుడైన గృహప్రాప్తి కలుగును; పాపయుక్తుడైన గృహము తగులబడిపోవును.

భౌమక్షేత్రం చతుర్థం స్యాత్సోఽపి తత్ర స్థితో యది
దాసై స్సుఖ మవాప్నోతి ఏవం శాస్త్రవినిశ్చితమ్ 192

తా. చతుర్థము కుజక్షేత్రమై అచట కుజుడున్న యెడల జాతకుడు సేవక జనముతో సుఖము ననుభవించును.

చతుర్థనాథ శ్శుక్ర స్స్యాత్తత్ర మాతృసుకం భవేత్
తదీశస్తత్ర చంద్రస్స్యాద్యది కార్యకరో భవేత్ 193

తా. చతుర్థస్థానాధిపతి శుక్రుడై అచట నున్నచో జాతకుడు మాతృసుఖము నొందును. ఆ చతుర్థాధిపతి చంద్రుడై అచట నున్నయెడల సత్కార్యములు చేయు వాడగును.

పంచమే సప్తమే జీవో నవమే యది సంస్థితః
పుత్రసంపద్భవేత్తేషాం నాధ శ్చే దుత్తమోత్తమః 194

తా. బృహస్పతి పంచమమందు గాని సప్తమమందుగాని నవమమందు గాని ఉన్నయెడల జాతకునకు పుత్రసంపద కలుగును. ఆ బృహస్పతి పై మూడు స్థానము లలో దేనికైనను అధిపతియైనచో నుత్తమపుత్ర సంతానము కలుగును.

పంచమేశో బుధ స్తత్ర యదిస్యా ద్బుద్ధిమా న్భవేత్
రవిశ్చే త్పితృమాం స్తత్ర నవమేఽ పి తథా భవేత్ 195

తా. పంచమాధిపతి బుధుడై అచటనుండిన జాతకుడు బుద్ధిమంతుడగును; రవి పంచమాధిపతియై అచ్చట నుండిన పితృసౌఖ్యము కలవాడగును; నవమందు రవియున్నను నదియే ఫలము.

పంచమే సప్తమే చైవ నవమేఽ పి రవి స్థి స్థితః
యది నూనం తీర్థయాత్ర తద్దశాయాం నృపో భవేత్ 196

తా. పంచమమందుగాని సప్తమమందుగాని నవమమందుగాని రవి యున్న యెడల తీర్థయాత్ర కలుగును ఆ రవిదశ యందు నృపతి యగును.

షష్ఠాధిపోఽ ష్టమే దేహే యది దేహవ్రణో భవేత్
కర్మణ్యపి వ్రణ స్తేషాం యది పిత్రాదిషు స్థితః 197

తా. షష్ఠాధిపతి లగ్నపంచమసప్తమాష్టమ నవమదశమములందున్నచో జాతకునకు దేహమున వ్రణములు కలుగును.

షష్ఠేశో రవిణా మూర్ధ్ని ముఖే చంద్రేణ తత్ర చేత్
కుజేన కుక్షా సౌమ్యేన హృదయే వ్రణసంభవః 198

గురుణా నాభ్యధోదేశే నేత్రే శుక్రేణ పాదయోః
శనినా రాహు కేతుభ్యా ముదరే వ్రణసంభవః 199

తా. షష్ఠాధిపతి షష్ఠమందుండి రవితోకూడిన శిరస్సునందును, చంద్రునితో కూడిన ముఖమందును, కుజునితోను రాహుకేతువులతోను కూడిన ఉదరమందును, బుధునితో కూడిన హృదయమందును, గురునితో కూడిన పొత్తికడుపు నందును, శుక్రునితో కూడిన నేత్రమందును, శనితో కూడిన పాదములందును, వ్రణములు కలుగును.

లగ్నాధిపః కుజక్షేత్రే షష్ఠేశ స్సంస్థితో యది
తత్సాహచర్యదృష్టిభ్యా మాసనే రోగసంభవః 200

తా. లగ్నషష్ఠాధిపతులు కుజక్షేత్రమందుండి తదధిపతియైన కుజునితో దృష్టి సాహచర్యముల పొందెనేని గుదస్థానమున రోగము కలుగును.

షష్ఠాధిపత్యే సౌమ్యేందురవిధ్వజశనైశ్చరైః
యోగే తదీశ స్యాన్యత్ర శ్వేతకుష్ఠం హి సంభవేత్. 201

తా. షష్ఠాధిపత్యము కలిగిన బుధ చంద్ర రవి కేతు శనులతో ఆ లగ్నాధిపతియైన కుజునకు లగ్నమందు కాక ఇతరస్థానమందు సంబంధము కలిగిన జాతకునకు తెల్ల కుష్ఠము కలుగును.

భానునా రక్తకుష్ఠం స్యా త్కృష్ణ కుష్ఠం హి సౌరిణా
షష్ఠేశస్య తనౌ యోగే తత్తద్గ్రహగృహేషు వా 202

తా. షష్ఠాధిపతికి తను స్థానమందు సూర్య సంబంధము కలిగిన రక్తకుష్ఠమును, శనితో సంబంధము కలిగిన నల్లకుష్ఠమును కలుగును. ఆయాగ్రహ క్షేత్రములందు షష్ఠాధిపతికి సంబంధము కలిగినను నదియే ఫలము.

షష్ఠాధిపత్యే సౌమ్యేందూ శనిభౌమౌ యది స్థితౌ
లగ్నాధిపేన లగ్నే చే జ్జ్వరగండో భవే న్నృణామ్ 203

తా. బుధ చంద్ర శని కుజులు షష్ఠాధిపతులై లగ్నమందు లగ్నాధిపతితో కలిసియున్న జాతకునకు జ్వరముచే మరణము కలుగును.

అరినాధేన చంద్రేణ జలగండా త్కుజేనతు
గ్రంథి శస్త్రవ్రణా త్సౌమ్యాః పైత్యాల్లగ్నేచ సంస్థితః 204

తా. ఆ లగ్నాధిపతి షష్ఠాధిపతియైన చంద్రునితో సంబంధించిన జలగండము వల్లను, కుజునితో సంబంధించిన గ్రంథులు శస్త్రములు వ్రణములు, వీనివల్లను, లగ్నమందు బుధుడున్న పైత్యమువల్లను జాతకుడు మరణించును.

శనే శ్చండాలచోరాభ్యా మహినా చ తమోగ్రహాత్
రవేస్త్రియా చ గండ స్స్యా దేతే షష్ఠాధిపా స్తనౌ 205

తా. శనియు రాహువును సూర్యుడును షష్ఠాధిపతులై లగ్నమందున్నచో క్రమముగా చండాల చోరులవల్లను, సర్పములవల్లను, స్త్రీ వల్లను జాతకుడు మరణించును.

షష్ఠాధిపేన గురుణా షడాదిత్రిషు వర్తినా
రోగో నాస్తి హి లగ్నేఽపి లగ్ననాధేన చే ద్యుతః 206

తా. గురుడు షష్ఠాధిపతియై షష్ఠాష్టమవ్యయములయందున్న జాతకునకు రోగముండదు. ఆ గురువు లగ్నమందు లగ్నాధిపతితో కలిసియున్న నిశ్చయముగా రోగముండదు.

ఏవం షష్ఠాధిపః పుత్ర ప్రముఖస్థాన సంస్థితః
సపాపశుభ సంబంధా ద్భవే త్తేషా మపి వ్రణాః 207

తా. ఇట్లే షష్ఠాధిపతి పుత్రస్థానాదులందున్నను అచట పాపత్వముగల శుభులతో సంబంధము కలిగెనేని జాతకునకు వ్రణములు కలుగును.

షష్ఠాదిత్రిషు షష్ఠేశో యది జ్ఞాత్యరిబాధకృత్
షష్ఠే పాపో బలీస్యా చ్చే దరివృద్ధి ర్న సంశయః 208

తా. షష్ఠాధిపతి షష్ఠాష్టమ వ్యయములయందున్నచో జాతకుడు జ్ఞాతులకు శత్రువులకు బాధకలిగించువాడగును. షష్ఠమందు బలవంతుడగు పాపుడున్నచో తప్పక శత్రువృద్ధి కలుగును.

సప్తమేశ స్తత్ర శుభో బలాధిక్యేన వర్తతే
కళత్రపుత్రభాగ్యం స్యాత్ షడాదిత్రిషు చే న్నహి 209

తా. సప్తమమందు శుభుడుండి సప్తమాధిపతి బలవంతుడైన, జాతకునకు కళత్రపుత్ర సౌఖ్యములు కలుగును. ఆ సప్తమాధిపతి షష్ఠాష్టమ వ్యయములందున్నచో ఆ సౌఖ్యము లుండవు.

సప్తమేశ షడాదిస్థః యది యాత్రా భవే ద్ధ్రువం
బలవచ్ఛుభసంబంధీ స యాత్రా కష్టమిష్యతే 210

తా. సప్తమాధిపతి షష్ఠాష్టమ వ్యయములయందున్నచో జాతకునకు తప్పక తీర్థయాత్ర కలుగును. ఆ సప్తమాధిపతికి బలవచ్ఛుభ సంబంధము కలిగిన యాత్ర యందు కష్టముండదు.

సప్తమే సప్తమేశస్తు శుక్రుణ యది వర్తతే
అతీవకాముకో దేవమంత్రి సంబంధవర్జిత 211

తా. సప్తమాధిపతి సప్తమమందు శుక్రునితోగూడి గురు సంబంధము లేకయున్న మిక్కిలి కాముకుడగును.

మార్జాలమూషకాదిభ్యో భయం మేషాంశసంస్థితే
కారకే వృషభాంశే తు చతుష్పాదభయం భవేత్ 212

తా. ఆత్మకారకుడు మేషాంశయందున్న మార్జాలమూషకాదులవల్లను, వృషభాంశయందున్న చతుష్పాదజంతువులవల్లను, జాతకునకు భయము కలుగును.

కారకే మిథునాంశే తు తండూస్థాల్యాగ్నిభీ ర్భవేత్
కర్కటాంశగతే నీరాత్కుష్ఠాధిభ్యో భయం భవేత్ 213

తా. ఆత్మకారకుడు మిథునాంశయందున్న దురద లావు అగ్ని, వీనివల్లను, కర్కటాంశయందున్న జలము కుష్ఠము వీనివల్లను భయము కలుగును.

సింహాంశే శునకా ద్భీతిః ఆత్మకారక సంస్థితేః
కన్యాంశేఽగ్నే స్తులాంశే తు వాణిజ్యా ల్లాభసంభవః 214

తా. ఆత్మకారకుడు సింహాంశయందున్న శునకములవల్లను, కన్యాంశయందున్న అగ్నివల్లను భయము కలుగును. తులాంశయందున్న వాణిజ్యమువల్ల లాభము కలుగును.

కారకే వృశ్చికాంశస్థే భయం జలసరీసృపాత్
మాతృస్తన్యం చ న లభే దేవం జైమిని నిర్ణయః 215

తా. ఆత్మకారకుడు వృశ్చికాంశయందున్న జలసర్పములవల్ల భయము కలుగును. తల్లిపాలు కూడా లభించవు అని జైమినిసిద్ధాంతము.

వాహనా దున్నతస్థానా త్పతనం ధనురంశగే
కారకే మకరాంశస్థే జలఖేచరభీ ర్భవేత్ 216

తా. ఆత్మకారకుడు ధనురంశయందున్న వాహనమునుండియు, ఉన్నత ప్రదేశము నుండియు పతనము కలుగును. మకరాంశయందున్న జలపక్షులవల్ల భయము కలుగును.

కండూతి ర్దుష్టగ్రంథిశ్చ మకరాంశే న సంశయః
కుంభాంశే కారకే తు తటాకాదికరో భవేత్ 217

తా. ఆత్మకారకుడు మకరాంశయందున్న దురదయు దుష్ట గ్రంథులును కలుగును. కుంభాంశయందున్న తటాకాదులు త్రవ్వించువాడగును.

ధర్మశాలీ మోక్షశాలీ మీనాంశే కారకే స్థితే
కారకే ణాంశరాశిస్థ గ్రహజాతఫలం శ్రుణు 218

తా. ఆత్మకారకుడు మీనాంశయందున్న ధర్మశాలియు, మోక్షశాలియు నగును. ఆ కారకునితో గలసి రాశ్యంశలందున్న గ్రహములవల్ల కలుగు ఫలమును ముందు చెప్పుచున్నాడు.

కారకేణ సహాంశే వా రాశౌ వా సంస్థితే ధనౌ
రాజకార్యపరో జాతో భవేన్నాత్ర విచారణా. 219

తా. సూర్యుడు ఆత్మకారకునితోగలసి రాశియందుగాని అంశయందుగాని ఉన్నచో జాతకుడు రాజకార్యములందాసక్తి కలవాడగును.

కారకస్థాంశరాశ్యో శ్చే దంశరాశ్యో ర్ద్వితీయయోః
రవ్యాదిగ్రహసంస్థానా దేవం కేచి ద్వదంతి హి 220

తా. ఆత్మకారకుడున్న రాశ్యంశలకు ద్వితీయములైన రాశ్యంశలందు రవ్యాది గ్రహములున్నచో పైవిధముగా ఫలము చెప్పవలెనని కొందరనుచున్నారు.

కారకేణ సహస్యాతాం పూర్ణేందుభృగునందనౌ
రాశ్యంశయోర్భోగవాంత్స్యాద్విద్యాజీవీ స సంశయః 221

తా. పూర్ణచంద్రుడును శుక్రుడును ఆత్మకారకునితో కలిసి రాశ్యంశల యందున్నచో జాతకుడు భోగియు విద్యాజీవియు నగును.

కారకేణ తయోర్భౌమే పిశునః కుంతవా నపి
స్వర్ణాభరణజీవీ చ భవే న్నాత్ర విచారణా. 222

తా. కుజడాత్మ కారకునితో గలసి రాశ్యంశలందున్నచో జాతకుడు కొండెగాడును స్వర్ణమును ఆభరణములను జేసి జీవించువాడును కుంతమను నాయుధము కలవాడును నగును.

వాణిజ్యే తంతు వాయానాం ధర్మేశీలే చ చాతురీ
వ్యవహారధురీణశ్చ కారకేణ తయో ర్బుధే 223

తా. బుధుడాత్మకారకునితో గలసి రాశ్యంశలయందున్నచో వాణిజ్యమందును సాలెవాండ్ర ధర్మమందును స్వభావము నందును చతురడును, రాజకీయ వ్యవహారములందు నేర్పరియు నగును.

కారకేణ తయోర్జీవే వేదవిద్యావిశారదః
జ్ఞాననిష్ఠః కర్మనిష్ఠ స్స్యాజ్జాతో నాత్ర సంశయః 224

తా. బృహస్పతి ఆత్మకారకునితోగలసి రాశ్యంశలయందున్నచో జాతకుడు వేద విద్యా విశారదుడును, జ్ఞాననిష్ఠుడును, కర్మనిష్ఠుడును నగును.

రాజకీయః కాముక స్స్యాత్సరేంద్రియపటుత్వవాన్
కారకేణ తయో శ్శుక్రే స్థితే జాతో భవేద్ధ్రువమ్ 225

తా. శుక్రు డాత్మకారకునితో గలసి ఆరాశ్యంశలయందున్నచో రాజాధికారము కలవాడును, కాముకుడును, సర్వేంద్రియ పటుత్వము కలవాడును నగును.

గురుశన్యోః కారకేణస్థితౌ ప్రాచీనకర్మవాన్
కేచి ద్వదంతి విబుధాః ప్రసిద్ధకర్మవానితి 226

తా. గురుశను లాత్మకారకునితోగలసి ఆరాశ్యంశలయందుండిరేని జాతకుడు ప్రాచీనకర్మలు కలవాడగును. కొందరు విద్వాంసులు లోకప్రసిద్ధకర్మలు కలవాడగునని చెప్పుచున్నారు.

కారకేణ స్థితే తత్ర రాహౌ ధానుష్క ఉచ్యతే
శూరశ్చ శూలచక్రాదిధారీ నాత్ర విచారణా 227

తా. రాహువు ఆత్మకారకునితో గలసి ఆరాశ్యంశలలోనున్నచో ధనుర్విద్యావంతుడును శూరుడును శూలము చక్రము మొదలైనవి ధరించువాడును నగును.

గజవాణిజ్యసంపన్నః కారికేణ తయోస్థ్సితౌ
కేతౌ చోరశ్చ వాణిజ్యే జాతో భవతి నిశ్చితమ్ 228

తా. కేతువు ఆత్మకారకునితోగలసి ఆరాశ్యంశలయందున్నచో జాతకుడు గజ వర్తకము చేయువాడును వాణిజ్యమందు చోరుడును నగును.

కారకేణ సహ తయో శ్శనివాహ్వోర్వ్యది స్థితిః
తాంబూలదాయీ రాజ్ఞాం వాప్రసిద్ధానాం భవేన్నరః 229

తా. శనిరాహువులు కారకునితోగలసి ఆరాశ్యంశలయందున్నచో జాతకుడు రాజులకుగాని ధనవిద్యాదులచే ప్రసిద్ధులైనవారికిగాని తాంబూలము చుట్టియిచ్చువాడగును.

నౌభి ర్వాణ్యిశాలీ స్యాద్ధను షీందౌ స్థితేథఒ వా
కర్కటే వాకారకణే తధా శుద్ధాంతభేరుడః 230

తా. చంద్రుడు ధనస్సునందుగాని కర్కాటకమందుగాని కారకునితోగలసి యుండెనేని నావలతో వ్యాపారము చేయువాడును, అంతఃపురద్రోహియు నగును.

కారకే ణాశ్రయధనుష్కర్కటాంశేషు చే చ్ఛశిః
శుక్రదృష్టే ర్విశేషేణ నౌకావాణిజ్యవాన్ భవేత్ 231

తా. చంద్రుడు కారకునితో గలసి తదాశ్రయమైన ధనుష్కర్కటాంశలయందుండి శుక్రునిచే చూడబడెనేని విశేషముగా నౌకావ్యాపారము చేయువాడగును.

భాగాధికాశ్రయాంశే వా రాశౌ రాహురవీస్థితా
జాతస్య సర్వా న్నిధనం పరిహారశ్శుభేక్షణాత్ 232

తా. ఆత్మకారకుని అంశయందుగాని, రాశియందుగాని, రవిరాహువులున్నచో జాతకుడు సర్పమువల్ల మరణించును. వారికి శుభగ్రహదృష్టి కలిగినచో తత్పరిహార మగును.

కారకాశ్రయరాశ్యంశస్థితే రాహుదినేశయోః
శుభేక్షణా త్సాహచర్యా ద్విషవైద్యోఒ పి వాభవేత్ 233

తా. కారకుడున్న రాశ్యంశయందు రవిరాహువులుండి శుభవీక్షణముగాని తత్సాహచర్యముగాని కలిగియుండిన జాతకుడు విషవైద్యుడగును.

కుజదృష్టిः కారకాంశరాశ్యో స్స్యా ద్గృహదాహక
అగ్నిదో నా భవేజ్జాతో న దాహः కవివీక్షణే 234

తా. కారకుని రాశ్యంశలందు రవిరాహువులుండి కుజదృష్టిని పొందిన జాతకుడు గృహమును తగులబెట్టువాడుగాని నిప్పుబెట్టువాడుగాని యగును. వారికి శుక్రవీక్షణముండిన గృహము తగులబడదు.

కారకాశ్రయరాశ్యంశౌ కుజదృష్టౌ చ వీక్షితౌ
గురుణా చే త్సమీపస్థ గృహదాహోఽపి నో భవేత్ 235

తా. కారకుని రాశ్యంశలందు రవిరాహులుండి కుజునితో చూడబడినను, గురుదుదృష్టినొందినేని తనగృహమునకు సమీపమందున్న గృహముకూడా తగుల బడదు.

కారకాశ్రయరాశ్యంశౌ గుళికేన యుతౌ యది
దృష్టౌ వా విషద శ్శత్రో స్స్వయం వా విషభక్షకः 236

తా. కారకుని రాశ్యంశలయందు గుళికుడున్నను, నతని దృష్టికలిగినను జాతకుడు స్వయముగా విషభక్షకుడు గాని పరులకు విషము పెట్టువాడుగాని అగును.

గుళికాంగారసంబంధः కారకాశ్రయయోస్తయోः
చంద్రదృష్టౌ తు చోర స్స్యాచ్చోరైర్హృతధనోపిఽ వా 237

తా. కారకుడున్న రాశ్యంశలకు గుళికునితోను కుజునితోను సంబంధము కలిగిను చంద్రవీక్షణ మున్నచో తస్కరుడుగాని తస్కరింపబడిన ధనముగలవాడుగాని అగును.

కుజదృష్టే కారకస్య రాశా వంశే బుధేక్షణాత్
బృహద్బీజో భవేన్నానం న శుభగ్రహవీక్షణే 238

తా. కుజవీక్షితములగు కారకుని రాశ్యంశలకు బుధవీక్షణము కలిగిన జాతకునకు బృహద్బీజముండును. శుభగ్రహ వీక్షణమున్న నుండదు.

కారకాశ్రయరాశ్యంశౌ పాపదృష్టధ్వజస్థితౌ
కర్ణచ్ఛేదः కర్ణరోగో భవేన్న శుభవీక్షితే 239

తా. కారకుని రాశ్యంశలందు పాపదృష్టిగలకేతు వున్నచో జాతకునకు కర్ణ చ్ఛేదముగాని కర్ణరోగముగాని కలుగును. వానికి శుభగ్రహవీక్షణమున్న అట్టివి కలుగవు.

కారకాశ్రయరాశ్యంశౌ కేతుయుక్తేఽథ వీక్షితే
బలవత్పాపసంబంధాభావే భవతి దీక్షితः 240

తా. కారకుడున్న రాశ్యంశలు కేతుయుక్తములైనను కేతు దృష్టములైనను బలవంతులగు పాపుల సంబంధము లేనిచో, జాతకుడు దీక్షితుడగును.

కారకాశ్రయరాశ్యంశౌ పాపదృష్టధ్వజస్థితౌ
బుధేన దృష్టే నిర్వీర్యో బుధశుక్రేక్షణేన తు 241
విలంబాస్ఫుట బాషీ స్యా ద్దాసీపుత్రో భవేన్నరః
శనీక్షణం చాపి భవే త్తపస్వీ ప్రేష్యకో నరః 242

తా. కారకుడున్న రాశ్యంశలయందు పాపయుక్తుడగు కేతువుండి బుధవీక్షితు డైనచో పరాక్రమాహీను డగును. బుధ శుక్రేక్షితుడైనచో నాలస్యముగ నస్ఫుటముగ భావించు వాడుగాని దాసీపుత్రుడుగాని అగును. శనిక్షితుడైనచో కనికరింపదగినవాడు గాని భృత్యుడుగాని అగును.

శని నైవేక్షితే తస్మిన్ సన్యాసవ్రతభంగవాన్
రవిశుక్రేక్షితే తస్మిన్ రాజప్రేష్యో భవేన్నరః 243

తా. పైనచెప్పిన కేతువు ఒక్కశనిచే చూడబడిన జాతకుడు సన్యాసవ్రత భ్రష్టు డగును. రవిశుక్రులచే చూడబడిన రాజభృత్యుడగును.

స కేతు కారకాంశస్య దశమే బుధసంయుతే
మందవాక్కుభదృష్టే తు సంజాతః స్థైర్యవాన్ భవేత్ 244

తా. కేతువుతోగూడిన యాత్మకారకుని యంశలగ్నమునకు దశమమందు బుధుడున్న మందవాక్కులు కలవాడును, శుభగ్రహదృష్టియున్న స్థైర్యవంతుడును నగును.

కారకాంశస్య దశమే సనూర్యే గురువీక్షితే
సజాతో ధరణీపాతో భవే న్నాత్ర విచారణా 245

తా. కారకాంశకు దశమమందు సూర్యుడుండి గురునిచే చూడబడిన జాతకుడు ధరణీపాలుడగును.

చతుర్థే కారకాంశస్య సచంద్రే శుక్రవీక్షితే
ప్రాసాదవాసీ తత్రోచ్చేగ్రహే ప్రాసాదవాన్ భవేత్ 246

తా. కారకాంశకు చతుర్థమందు చంద్రుడుండి శుక్రునిచే చూడబడెనేని జాతకుడు మేడయందు నివసించువాడగును. ఆ చతుర్థమందు ఉచ్చగ్రహమున్న మేడలు కలవాడగును.

కారకాంశాచ్చతుర్థేతు తదుచ్చగ్రహచంద్రయోః
ఏకేన వా యుతే దృష్టే శనిరాహూ శిలాగృహమ్ 247

తా. ఆత్మకారకాంశ లగ్నమునకు చతుర్థస్థానము, ఆస్థానముచ్చగాగల గ్రహము, చంద్రుడు-వీరిలో నొకనితోకూడిగాని చూడబడిగాని ఉన్నను, ఆ చతుర్థ మందు శని రాహువులున్నను జాతకునకు శిలాగృహము కలుగును.

కారకాంశా చ్చతుర్థే తు చంద్రే ణోచ్చగ్రహేణవా
సంయుతే కుజకేతుభ్యాం దృష్టే ప్రాసాద ఐష్టక 248

తా. కారకాంశకు చతుర్థమందు చంద్రుడుగాని ఆ స్థానము ఉచ్చగాగల గ్రహముగాని ఉండి కుజకేతువుల దృష్టి కలిగెనేని జాతకుడు ఇటుకలతో నిర్మింప బడిన మేడగలవాడగును.

కారకాంశా చ్చతుర్థే చేత్తాదృశే గురువీక్షణాః
ప్రాసాదం జాతపురుషో లభే ద్దారువినిర్మితమ్ 249

తా. కారకాంశను పూర్వోక్తచతుర్థస్థానమందు గురువీక్షణము కలిగిన జాతకు నకు దారునిర్మిత ప్రాసాదము కలుగును.

కారకాశ్రయరాశ్యంశచతుర్థే శశి నాథవా
ఉచ్చగ్రహేణ యుక్తే చ తృణగేహం రవీక్షణాత్ 250

తా. కారకుడున్న రాశ్యంశకు చతుర్థస్థానమందు చంద్రుడుగాని ఉచ్చగ్రహము గాని ఉండి రవివీక్షణము కలిగెనేని జాతకునకు గడ్డియిల్లు లభించును.

కారకాశ్రయరాశ్యంశనవమే శుక్రసంయుతే
దృష్టే వా తేన జాత స్యా న్నిత్యం ధర్మపరాయణాః 251

తా. కారకుడున్న రాశ్యంశకు నవమస్థానమందు శుక్రుడున్నను శుక్రదృష్టి కలిగినను జాతకుడు నిత్యము ధర్మపరాయణుడగును.

సత్యవాదీ గురౌ భక్తస్తస్మి న్సౌమ్యాన్వితే గురౌ
భక్తిహీనోఽ సత్యవాదీ శనిరాహ్వన్వయేన తు 252

తా. ఆనవమస్థానమందు గురుబుధులున్నచో సత్యవాదియు గురుభక్తుడును నగును. అచట శనిరాహువుల దృగ్యోగసంబంధమున్నచో గురుభక్తి హీనుడును, అసత్యవాదియు నగును.

గురుద్రోహీ భవే న్నూనం నవమే కారకాంశతః
రవ్యంగారకసంబంధా ద్విశ్వాసాభావ ఏవ హి 253

తా. కారకాంశకు నవమరాశియందు రవికుజుల దృగ్యోగ సంబంధము కలిగె నేని జాతకుడు గురుద్రోహియు విశ్వాసహీనుడును నగును.

రవ్యంగారకశుక్రాణాం సంయోగా ద్దృష్టితోఽ పివా
జారస్యా దామరణాంతం యోగదృష్ట్యుభయాన్వయాత్ 254

తా. ఆనవమస్థానమందు రవికుజశుక్రుల స్థితిగాని దృష్టిగాని కలిగినచో జాతకుడు జారుడగును. దృగ్యోగములు రెండును కలిగినచో నామకరణాంతము జారుడగును.

కారకాశ్రయరాశ్యంశనవమే కేతుయోగతః
స్త్రియా బంధన మాప్నోతి జాతో నాత్ర విచారణా 255

తా. కారకుడున్న రాశ్యంశకు నవమమందు కేతుసంబంధము కలిగినచో జాతకుడు స్త్రీవల్ల బంధనము పొందును.

గురుసంబంధత స్తత్ర భర్తృతో బంధనం స్త్రియాః
పంచాశద్వర్షతః పశ్చాద్రాహుణా నాస్తి జారతా 256

తా. ఆనవమస్థానమందు గురుసంబంధము కలిగిన భార్యకు భర్తవల్ల బంధనము కలుగును. అచ్చట రాహుసంబంధము కలిగిన ఏబది సంవత్సరములకు పైన జారత్వముండదు.

కారకాశ్రయరాశ్యంశసప్తమే గురుచంద్రయోః
సంబంధే సుందరీ భార్యా రాహోశ్చ విధవా భవేత్ 257

తా. కారకుడున్న రాశ్యంశలకు సప్తమమందు గురుచంద్రుల సంబందమున్న భార్య సుందరి యగును. రాహుసంబంధమున్న విధవయగును.

శనిసంబంధత స్తత్ర రోగిణ్యా వృద్ధయాపి వా
తపస్విన్యా భవే ద్యోగః కారకాంశాచ్చ సప్తమే 258

తా. కారకాంశకు సప్తమస్థానమందు శనిసంబంధమున్నచో రోగముగల దానితో గాని, వయస్సు దాటినదానితోగాని, దుఃఖవంతురాలితోగాని సంయోగము కలుగును. ఇచట ప్రథమాదిద్రేక్కాణముల క్రమమున ఫలము చెప్పవలెను.

కుజేన తత్ర సంబంధా త్కురూపిణ్యా హి సంగమః
రవిసంబంధిత స్తత్ర బంధుభి ర్గుప్తయా భవేత్ 259

తా. ఆసప్తమస్థానమందు కుజసంబంధమున్న కురూపిణి తోడను, రవి సంబంధమున్న బంధురక్షితయగు దానితోడను సంగమము కలుగును.

కారకాశ్రయరాశ్యంశా త్సప్తమే తు బుధాన్వయాత్
వేశ్యయా సంగమః స్యాద్ధి యోగకృద్వీక్షణం న చేత్ 260

తా. కారకుడున్న రాశ్యంశలకు సప్తమమందు బుధుడుండి యోగకారకగ్రహ వీక్షణములేకున్న వేశ్యాసంగము కలుగును.

కారకాశ్రయరాశ్యంశా చ్చతుర్థే చంద్రసంయుతే
క్షుద్రగ్రామే శూన్యగృహే నీచస్త్రీ సంగమోభవేత్ 261

తా. కారకాశ్రయ రాశ్యంశలకు చతుర్థమందు చంద్రుడున్న పల్లెటూరునందు గాని, పాడుబడ్డ యింటిలోగాని నీచ స్త్రీ సంగమము కలుగును.

తృతీయే కారకస్థాంశాత్ పాపే శూరో భవేన్నరః
శుభే తస్మి న్నభయదః కైశ్చి ద్భయద ఇష్యతే 262

తా. కారకాంశకు తృతీయమందు పాపగ్రహమున్న జాతకుడు శూరుడగును. అచట శుభగ్రహమున్న నితరుల కభయమిచ్చువాడును, కొందరిమతమున భయము నిచ్చువాడును నగును.

తృతీయషష్ఠయోః పాపగ్రహయో స్థి స్థితయోస్సతోః
కారకాశ్రయరాశ్యంశా త్కృషికారయితా భవేత్ 263

తా. కారకుడున్న రాశ్యంశలకు తృతీయషష్ఠములందు పాపులున్న జాతకుడు కృష్యాదుల వల్ల జీవించును.

కారకాశ్రయరాశ్యంశా చ్చతుర్థే ధిషణే సతి
కృషికారయితా జాతో గ్రామాధీనో భవేద్ధ్రువమ్ 264

తా. ఆత్మకారకుడున్న రాశ్యంశలకు చతుర్థమందు బృహస్పతియున్నజాతకుడు వ్యవసాయము చేయించువాడును గ్రామాధీనుడును నగును.

కారకాశ్రయరాశ్యంశా చ్చతుర్థే కర్కటే సతి
గురుసంబంధిత స్తత్ర శుభలోకో భవే న్నృణామ్ 265

తా. ఆత్మకారకుడున్న రాశ్యంశలకు చతుర్థము కర్కటకరాశియై అచ్చట గురు డున్న జాతకులకు ఉత్తమలోకము కలుగును.

కేతుసంబంధతో మోక్ష శ్చతుర్థే కారకాంశతః
కర్కటే గురుసంబంధా జ్జాతకస్య న సంశయః 266

తా. కారకాంశకు చతుర్థము కర్కటకమై యచట గురుకేతువుల సంబంధము కలిగినచో జాతకునకు మోక్షము కలుగును.

కేత్వాశ్రయః కారకాంశ శ్చతుర్థో ధను రేవ తు
మేషోవా గురుసంబంధా న్మోక్షప్రాప్తి ర్న సంశయః 267

తా. కేతువున్న కారకాంశకు చతుర్థస్థానము ధనస్సుగాని మేషముగాని యగుచు నచట గురుని సంబంధము కలిగిన జాతకునకు మోక్షప్రాప్తి కలుగును.

కేత్వాశ్రయా త్కారకాంశా చ్చతుర్థే మేషచాపయోః
ఏకస్మిన్నపి కేత్వవ్యపాపయోగేఽన్య లోకభాక్ 268

తా. కారకాంశకు చతుర్థమందు కేతువుండి, ఆ చతుర్థమందును మేష ధనుస్సు లలో నొకదానియందును వితరపాప గ్రహసంబంధము కలిగిన జాతకుడశుభలోక మును పొందును.

సంబంధే రవికేతుభ్యాం ద్వాదశే కారకాంశతః
శివభక్తిశ్చ చంద్రేణ గౌర్యాం శుక్రేణ చశ్రియామ్ 269

తా. కారకాంశకు ద్వాదశమందు రవికేతువులున్న శివభక్తియు, చంద్రుడున్న పార్వతియందు భక్తియు, శుక్రుడున్న లక్ష్మియందు భక్తియు కలుగును.

బుధశన్యన్వయే విష్ణౌ గురుణా హ్యంబికాపతౌ
తత్రైవ తామసీ భక్తిః రాహుణా శివదుర్గయోః 270

తా. కారకాంశకు ద్వాదశమందు బుధశని సంబంధమున్న విష్ణుభక్తియు, గురుసంబంధమున్న నీశ్వరభక్తియు, రాహు సంబంధమున్న శివదుర్గలయందు తామసభక్తియు కలుగును.

కేత్వాశ్రయే కారకాంశా చ్చతుర్థే ద్వాదశేఽపి వా
వినాయకే కుమారే చ భక్తో నాత్ర విచారణా 271

తా. కారకాంశకు చతుర్థమందుగాని, ద్వాదశమందుగాని, కేతువున్న, వినాయకునియందుగాని, కుమారస్వామియందుగాని, భక్తి కలుగును.

కారకాంశా చ్చతుర్థం చే త్పాపర్క్షం శనిసంయుతం
క్షుద్రాసు దేవతా స్వేవ స్యాద్భక్తిః పురతో నరః 272

తా. కారకాంశకు చతుర్థము పాపగ్రహక్షేత్రమై శనితో గూడిన జాతకుడు మొట్టమొదట క్షుద్రదేవతోపాసనము చేయును.

సంవీక్ష్యారూఢలగ్న స్యాపేక్షయాపి ఫలం వజీత్
జన్మలగ్నారూఢలగ్నాపేక్షయా కారకస్థితే
యథాఫలం తథామాత్యస్థితే రపి ఫలం వదేత్ 273

తా. జన్మలగ్నమును ఆరూఢలగ్నమును విచారించి ఫలము చెప్పవలెను. జన్మ లగ్నము ఆరూఢలగ్నము కారకస్థితి వీని ననుసరించి ఫలము చెప్పినరీతిగానే అమాత్య కారకునిస్థితినిబట్టి కూడా ఫలము చెప్పవలెను.

ఆరూఢలగ్నా న్నవమే పంచమే వా యది స్థితం
పాపగ్రహద్వయం మంత్రవేత్తా భవతి నిశ్చితమ్ 274

తా. ఆరూఢలగ్నమునకు నవమమందుగాని, పంచమమందుగాని ఇర్వరు పాపగ్రహములున్నచో జాతకుడు మంత్రవేత్త యగును.

తత్పాపగ్రహదృష్టం చే ద్భవే త్స్వేతరనిగ్రహః
శుభేన యది దృష్టం చే త్స్వేతరానుగ్రహోభవేత్ 275

తా. పాపగ్రహములున్న పంచమనవమములు పాపగ్రహములే చూడబడినచో తనకంటె యితరులను నిగ్రహించువాడును, శుభగ్రహములచే చూడబడినచో తన కంటె యితరులను అనుగ్రహించువాడును నగును.

ఆరూఢకోణయో శ్శుక్రసంబంధే వైద్యవేదిభిః
రసభస్మీకృతౌ పూర్ణసామర్థ్యా ద్వాదవాన్ భవేత్ 276

తా. ఆరూఢమునకు పంచమనవమములందు శుక్రసంబంధమున్నచో రసమును భస్మముచేయుటయందు వైద్యశాస్త్ర వేత్తలతో సమర్థతతో వాదించువాడగును.

ఆరూఢకోణయో స్సౌమ్యదృష్టౌ భైషజ్యవాన్‌భవేత్ 277

తా. ఆరూఢమునకు పంచమనవమములు బుధునిచే చూడబడిన వైద్యుడగును.

చంద్రశ్చతుర్థే శుక్రేణ దృష్ట శ్శ్విత్రీ భవేన్నరః
దృష్టశ్చే న్నీలకుష్ఠీ స్యా త్కేతునా తత్రచంద్రమాః 278

తా. **చతుర్థమందున్న చంద్రుని శుక్రుడు చూచిన జాతకుడు బొల్లికలవాడును, కేతువు చూచిన నీలకుష్ఠము కలవాడును నగును.**

కుజదృష్టే తు తచ్చంద్రే మహారోగః ప్రజాయతే
చంద్రో ద్వితృచతుర్థేషు శుక్రకేతుకుజేక్షితః 279

తా. చతుర్థమందున్న చంద్రుని కుజుడు చూచెనేని కుష్ఠరోగము కలవాడగును. మరియు ద్వితీయ తృతీయ చతుర్థములందున్న చంద్రుని శుక్రకేతుకుజులు చూచినచో వెనుక చెప్పిన రోగములు కలవాడగును. మిగిలిన విషయములు ముమ్ముందు చెప్పబడుచున్నవి.

తత్రైవ కుజరాహుభ్యాం యోగేస్యాత్క్షయరోగవాన్
విశేషేణ తు చంద్రేణ దృష్టే గ్రంధిశ్చ సంభవేత్ 280

తా. ఆస్థానమందు కుజరాహువులుకూడిన క్షయరోగియు, చంద్రదృష్టి కలిగిన విశేషించి కంతులు గలవాడును నగును.

గ్రహణి ర్జలరోగో వా కేతునా సంయుతే భవేత్
అస్మిన్ గుళికరాహుభ్యాం యుక్తే చాసహ్యరోగవాన్ 281

తా. ఆరూఢమునకు పంచమనవమములందు కేతువున్న గ్రహణి రోగము గాని జలోదరరోగముగాని కలుగును. అచట గుళికరాహువులున్న సహింపరాని రోగము కలవాడు అగును.

ఆరూఢలగ్నా ద్ధానుష్కో ద్వితీయే శనియోగతః
కేతునా ఘటికాయంత్రీ జాతస్తేనాథ బాధితః 282

తా. ఆరూఢలగ్నముకు ద్వితీయమందు శనిసంబంధము కలిగినచో జాతకుడు ధానుష్కుడగును. కేతువుతో సంబంధము కలిగిన గడియారములు చేయువాడై పిమ్మట నాయంత్రములచే బాధింపబడును.

రాహుణాలోహయంత్రీ స్యాద్బుధేన లగుడీ భవేత్
తాభ్యామపి చ భీతిర్వా జీవనం వా భవే దిహ 283

తా. ఆరూఢలగ్నముకు ద్వితీయమందు రాహుసంబంధము కలిగిన లోహ యంత్రములు కలవాడును, బుధసంబంధము కలిగిన దారువులు కలవాడును, లేక అలోహయంత్రములు దారువులు మొదలైనవానిచే భీతుడును లేక వానిచే జీవించువాడును నగును.

బుధేన తత్ర సంబంధే చోరో భవతి రాహుణా
రవిణా తత్ర సంబంధే ఖడ్గీ కుంతీ కుజేన తు 284

తా. ఆస్థానమందు బుధరాహు సంబంధము కలిగిన చోరుడును, రవి సంబంధము కలిగిన ఖడ్గములు గలవాడును, కుజసంబంధము కలిగిన బల్లెములు గలవాడును నగును.

ఆరూఢతత్పంచమయోః గ్రంథకృద్గురుచంద్రయోః
తయో శ్శుక్రేణ సంబందే గ్రంథకృత్కించినదేవ హి
బుధసంబంధత స్తత్ర గ్రంథకృద్విరళం భవేత్ 285

తా. ఆరూఢలగ్న తత్పంచమములందు గురుచంద్రులున్న గ్రంథకర్తయగును. వారితో శుక్రుడు కూడిన కొంచెము తక్కువగను, బుధుడుకూడిన విరళముగను గ్రంథకర్తయగును.

ఆరూఢతత్పంచమయోః కవిశ్శుక్రేస్థితే యది
నాటకాలంకృతి ప్రాజ్ఞోవాచాలః కావ్యవిత్ భవేత్ 286

తా. ఆరూఢలగ్నమందును తత్పంచమమందును శుక్రుడున్న యెడల కవియు, నాటకాలంకార శాస్త్రవేత్తయు, కావ్యవేత్తయు నగును.

గురుణా తత్రసంబంధే సర్వజ్ఞో గాంధాకో భవేత్
వైయాకరణ వేదాంతవేత్తా వాచాలకో భవేత్ 287

తా. ఆరూఢలగ్న తత్పంచమములందు గురుడున్నచో సర్వజ్ఞుడును, గ్రాంథికుడును, వ్యాకరణవేదాంత శాస్త్రవేత్తయు, వక్తయు నగును.

ఆరూఢతత్పంచమయోఃశనియోగే జడో భవేత్
మీమాంసకో బుధేన స్యాత్కుజేన న్యాయశాస్త్రవిత్ 288

తా. ఆరూఢలగ్న తత్పంచమములందు శనిసంబంధము కలిగిన జడుడును, బుధసంబంధము కలిగిన మీమాంసకుడును, కుజసంబంధము కలిగిన నైయాయికుడును నగును.

చంద్రేణ సాంఖ్యయోగజ్ఞ స్సాహిత్యజ్ఞశ్చ గాయకః
ఏవ మేవహి యోగే స్యా దితి జైమిని నేరితమ్ 289

తా. ఆరూఢలగ్న తత్పంచమములందు చంద్రుడున్నచో సాంఖ్యశాస్త్రము, యోగ శాస్త్రము, సాహిత్యము, సంగీతము తెలిసినవాడగును. ఈవిధముగా జైమిని మహర్షిచే చెప్పబడినది.

ఆరూఢతత్పంచమయో స్సూర్యే వేదాంతవిద్భవేత్
గీతవిచ్చ భవే త్కేతు యోగే గణితశాస్త్రవిత్ 290

తా. ఆరూఢలగ్న తత్పంచమములందు సూర్యుడున్న వేదాంతశాస్త్రము సంగీతము తెలిసినవాడును నగును. కేతువున్న గణితశాస్త్రము తెలిసిన వాడగును.

గురుణా తత్ర సంబంధే సంప్రదాయేన వేదవిత్
శాస్త్రవిద్గ్రంథకర్తృత్వముఖ సద్గుణవాన్ భవేత్ 291

తా. ఆరూఢలగ్నతత్పంచ మములందు గురుసంబంధము కలిగిన సంప్రదాయముగా వేదము తెలిసినవాడును, శాస్త్రజ్ఞానము గ్రంథకర్తృత్వము మొదలైన సద్గుణములు గలవాడును నగును.

ద్వితీయే లగ్నలగ్నాంశారూఢలగ్నతదంశతః
పాపగ్రహేణ సంబంధే వాగ్మిత్వాభావవాన్ భవేత్ 292

తా. లగ్నము, తన్నవాంశరాశి, ఆరూఢలగ్నము, తన్నవాంశరాశి వీనికి ద్వితీయ మందు పాపగ్రహసంబంధము కలిగిన వక్తృత్వము లేనివాడగును.

భాగాధికాశ్రయో ద్రాశేర్లగ్నా దారూఢతోఽపివా
ద్వితీయాష్టమయోఃపాపసామ్యే కేమద్రుమ స్స్మృతః 293

తా. ఆత్మకారకుడున్న రాశికిగాని, లగ్నమునకుగాని, ఆరూఢలగ్నమునకుగాని, ద్వితీయాష్టమములందు పాపగ్రహ సామ్యమున్న అనగా ద్వితీయమందెన్ని పాపగ్రహములుండునో అన్ని పాపగ్రహము లష్టమమందున్న కేమద్రుమ యోగమగును.

చంద్రదృష్టా విశేషేణ శుభదృష్టే న తద్భవేత్
తత్తత్సాకేషు వైతది ఫలం సర్వం ప్రజాయతే 294

తా. పైనచెప్పిన స్థానములకు చంద్రదృష్టి కలిగినచో నిశ్చయముగా కేమద్రుమము (దారిద్ర్యము) కలుగును. శుభగ్రహదృష్టి కలిగిన అట్టి ఫలము కలుగదు. పై ఫలము ఆయాగ్రహముల దశలందు జరుగును.

సశుభాశుభపూర్వోక్త స్సమస్తశుభదాయకః
సవిశేషఫలద్రోహిదోష ఇత్యపరే జగుః 295

తా. పైవిధముగా ద్వితీయాష్టమములందు శుభాశుభగ్రహములున్న సమస్త శుభముల నిచ్చును. కొందరు విశేషముగా ఫలప్రదములు కావని చెప్పిరి.

దశాపాకేషు సర్వేషాం గ్రహాణాం సముదీరితం
ఫలం వాచ్యం విశేషజ్ఞైరితి జ్యోతిర్విదుత్తమైః 296

తా. సమస్తగ్రహముల ఫలములును వారివారి మహాదశలం దీవిధముగా జరుగునని తెలిసికొని జ్యోతిర్విద్యావిదులు ఫలములు చెప్పవలెను.

ఆరూఢైకాదశస్థానే గ్రహసంబంధతో భవేత్
పుమా నైశ్వర్యం సంపన్న ఇతి జైమిని రబ్రవీత్ 297

తా. ఆరూఢలగ్నమునకు ఏకాదశస్థానమందు శుభాశుభ గ్రహసంబంధము కలిగిన జాతకుడు ఐశ్వర్యసంపన్ను డగునని జైమిన్యాచార్యులు చెప్పిరి.

ఆరూఢైకాదశస్థానే శుభా శ్చే న్న్యాయలాభవాన్
యది పాపగ్రహ స్తత్ర తిష్ఠ త్యన్యాయలాభవాన్ 298

తా. ఆరూఢలగ్నమునకు ఏకాదశమందు శుభగ్రహములున్న న్యాయమార్గముల వల్ల లాభమును, పాపగ్రహములున్న అన్యాయమార్గములవల్ల లాభమును కలుగును.

ఆరూఢైకాదశస్థానే స్వోచ్చమిత్రగ్రహా యది
తత్రత్యానాం విశేషేణ లక్ష్మీప్రాప్తి ర్ననసంశయః 299

తా. ఆరూఢలగ్నమునకు ఏకాదశమందు స్వోచ్చమిత్ర గ్రహములున్న యెడల వానివాని దశలందు విశేషముగా నైశ్వర్యప్రాప్తి కలుగును.

ఆరూఢైకాదశే నీచే తద్గతానాం భవే ద్యది
నీచగ్రహేణ సంబంధా దైశ్వర్యం చ వ్యయ స్సమౌ 300

తా. ఆరూఢలగ్నమునకు ఏకాదశస్థానము అచటనున్న గ్రహములకు నీచస్థానమైనను, నీచగ్రహములతో సంబంధించినను ఆయాగ్రహదశలందు ఆదాయవ్యయములు సమానముగా నుండును.

ఆరూఢైకాదశే సూర్యరాహుశుక్రా యది స్థితాః
నృపాదైశ్వర్యలాభ స్స్యా చ్చంద్రదృష్టే ర్విశేషతః 301

తా. ఆరూఢలగ్నమునకు ఏకాదశమందు సూర్యరాహు శుక్రులున్న యెడల రాజువల్ల ఐశ్వర్యప్రాప్తి కలుగును. ఆయేకాదశమునకు చంద్రదృష్టి యున్నచో విశేషముగా నైశ్వర్యము కలుగును.

ఆరూఢైకాదశే జ్ఞేన వివాదే నార్థసంగ్రహః
వ్యయస్థ గురుణా ధర్మమూలా దర్థవ్యయో భవేత్ 302

తా. ఆరూఢలగ్నమునకు ఏకాదశమందు బుధుడున్న వివాదమువల్ల ధన లాభము కలుగును. ఆరూఢలగ్నమునకు వ్యయస్థానమందు బృహస్పతియున్నచో యజ్ఞాదులవల్ల ధనవ్యయమగును.

ఆరూఢైకాదశే నీచకుజసౌర్యన్వయే భవేత్
ఐశ్వర్యం తద్వ్యయేచాపి భ్రాతృమూలా ద్ధనక్షయః 303

తా. ఆరూఢైకాదశమునందు నీచస్థులైన కుజశనులున్నచో నైశ్వర్యము నిత్తురు. ఆయారూఢ ద్వాదశముకు నాయాగ్రహ సంబంధము కలిగినచో భ్రాతమూలముగా ధననాశము కలుగును.

ఆరూఢాత్సప్తమే రాశౌ రాహుకేతూ యది స్థితౌ
జాత స్యోదరరోగ స్స్యా దితి జైమిని నేరితమ్ 304

తా. ఆరూఢలగ్నమునకు సప్తమమందు రాహువుగాని కేతువుగాని ఉన్న యెడల జాతకునకు ఉదరరోగము కలుగునని జైమినిమహర్షి చెప్పెను.

ఆరూఢా త్సప్తమే రాశౌ కేతౌ తత్రస్థితేయది
తనౌ భవంతి చిహ్నాని వయోవృద్ధికరాణి హి 305

తా. ఆరూఢలగ్నమందుగాని తత్సప్తమమందుగాని కేతు వున్నయెడల శరీర మందు వార్ధక్యచిహ్నములు కలుగును.

ద్వితీయే సప్తమే రాశా వారూఢా త్కేతునైవతు
యోగే తు జపశాలీ తు వేదాంతజ్ఞానవాన్ భవేత్ 306

తా. ఆరూఢలగ్నమునకు ద్వితీయమందుగాని సప్తమమందుగాని కేతువున్నచో జపశాలియు వేదాంత జ్ఞానము కలవాడును నగును.

ఆరూఢా త్సప్తమే చంద్రగురుశుక్రా యదిస్థితాః
ఐశ్వర్యం లభతే జాతో నాత్ర కార్యా విచారణా 307

తా. ఆరూఢలగ్నమునకు సప్తమమందు (కలసిగాని విడివిడిగాగాని) చంద్ర గురుశుక్రు లున్నయెడల తప్పక శ్రీమంతుడగును.

ఏకాదశే సప్తమే స్యా దారూఢా దుచ్చతాం గతః
గ్రహేణ యేన కేనాపి యుక్తే శ్రీమాన్ సదాభవేత్ 308

తా. ఆరూఢలగ్నమునకు సప్తమమందుగాని, ఏకాదశమందుగాని ఉచ్చస్థుడైన గ్రహముండి ఏదోయొక గ్రహముతో కూడి యున్నచో జాతకుడు శ్రీమంతుడగును.

ఆరూఢకారకాంశౌ చేద్గ్రహసంబంధసంయుతౌ
ప్రాయః పూర్వోక్తసర్వాణి ఫలాని స్యు ర్నసంశయః 309

తా. ఆరూఢలగ్నము కారకాంశ-ఈ రెండును గ్రహసంబంధము కలిగి యున్నచో తరచుగా పూర్వము చెప్పిన ఫలము లన్నియు నిశ్చయముగా కలుగును.

లగ్నాదేకాదశే కేంద్రే త్రికోణే సప్తమేఽపివా
ఆరూఢేసతిసంజాతః శ్రీమాన్ సౌమ్యాన్వయేఽధికమ్ 310

తా. లగ్నమునకు ఏకాదశము కేంద్రము త్రికోణము సప్తమము ఇవి ఆరూఢ లగ్నమైనచో శ్రీమంతుడగును. ఆస్థానములందు శుభులున్నచో ఎక్కువ శ్రీమంతుడగును.

అష్టమే ద్వాదశే షష్ఠే లగ్నా దారూఢసంజ్ఞకే
దరిద్రో హి భవే జ్జాత స్తత్ర పాపాన్వయే భృశమ్ 311

తా. లగ్నమునకు షష్టాష్టమద్వాదశ స్థానములలో నొకటి ఆరూఢలగ్నమైనచో జాతకుడు దరిద్రుడగుట నిశ్చయము. ఆ ఆరూఢమందు పాపగ్రహములున్నచో మిక్కిలి దరిద్రుడగును.

పితృమాతృభ్రాతృజాయాస్వామ్యారూఢానిచాత్మనః
కేంద్రంకోణంతధైవ స్యాన్మైత్రీ తేషాం భవేద్ధ్రువమ్ 312

తా. ఆరూఢలగ్నమునకు పితృమాతభ్రాతృకళత్ర రాజ్యారూఢములు కేంద్రములుగాని కోణములుగాని అయినచో నాపిత్రాదులకును జాతకునకును మైత్రి యుండును.

పూర్వోక్తబంధ్వారూఢస్య కేంద్రం కోణం భవే ద్యది
స్వారూఢ స్యాష్టమం షష్ఠం ద్వాదశం వైరముచ్యతే 313

తా. వెనుకచెప్పిన మాత్రారూఢమునకు కేంద్రముగాని కోణముగాని లగ్నారూఢమునకు షష్టాష్టమవ్యయములైనచో తల్లికిని జాతకునకును వైరముండును.

లగ్నం వాసప్తమం వాపియే పశ్యంతి శుభాశుభాః
తేషాం శుభార్గళే శ్రీమాన్ రవేద్ధనసమృద్ధిమాన్ 314

తా. లగ్నమునుగాని సప్తమమునుగాని చూచుచున్న శుభా శుభగ్రహములకు శుభార్గళము కలిగెనేని జాతకుడు ధనసమృద్ధి కలవాడగును.

జన్మలగ్నే కాలహోరాఘటి కాలగ్నయోరపి
సమేన యేన కేనాపి దృష్టేమిస్యా న్మహీపతిః 315

తా. జన్మలగ్నమును, కాలమువల్లవచ్చి హోరాలగ్నమును, ఘటికాలగ్నమును, ఏదోయొక గ్రహముచే సమానముగా చూడబడెనేని భూపతియగును.

లగ్నే వా సప్తమేవాపి శుభదృష్టి ర్భవేద్యది
మౌవరాజ్యంభవేన్నూ సమారూఢాత్కేంద్రవర్తినో 316

తా. ఆరూఢలగ్నమునకు కేంద్రములైన లగ్నసప్తమములకు శుభదృష్టి కలిగిన యౌవరాజ్యము కలుగును.

వర్గోత్తమాంశే లగ్నే వా ద్రేక్కాణే వా శుభాన్వయే
యౌవరాజ్యం భవేత్తస్య కేంద్రే కోణే శుభాన్వయే 317

తా. లగ్నమునకు వర్గోత్తమాంశ వచ్చినను, ఆ లగ్న ద్రేక్కాణము శుభులతో సంబంధించినను, ఆ లగ్నమునకు కేంద్రకోణములు శుభులతో సంబంధించినను యౌవరాజ్యము కలుగును.

పరస్పరం తృతీయస్థౌ యత్ర శుక్రనిశాకరౌ
పరస్పరేక్షణా ద్ధంతి తురగాందోళికాదిమాన్ 318

తా. శుక్రచంద్రు లొకరికొకరు తృతీయమందున్నను, ఒకరినొకరు చూచినను జాతకుడు ఏనుగులు, గుఱ్ఱములు వల్ల కీలు మొదలైనవి కలవాడగును.

పరస్పరం తృతీయాస్థా శ్శుక్ర కేతుకుజా యది
పరస్పరేక్షణా జ్జాతో భవే ద్యజ్ఞపరాయణః 319

తా. శుక్రకేతుకుజులు ఒకరికొకరు తృతీయమందున్నను ఒకరినొకరు చూచినను జాతకుడు యజ్ఞాదులందు ఆసక్తికల వాడగును.

కారకస్య ద్వితీయే వా చతుర్థనవపంచసు
శుభగ్రహాన్వయా జ్జాతో భవే ద్రాజా న సంశయః 320

తా. ఆత్మకారకునకు ద్వితీయ చతుర్థ నవమ పంచమములందు శుభగ్రహ సంబంధము కలిగిన జాతకుడు రాజు అగును.

తృతీయ షష్ఠయోః పాపౌ కారకారూఢలగ్నయోః
వర్తేతాం యది రాజా స్యాద్దర్శనే తు విశేషతః 321

తా. ఆత్మకారకుని లగ్నమునకుగాని ఆరూఢలగ్నమునకు గాని తృతీయ షష్ఠములందు పాపులున్న జాతకుడు రాజు అగును. ఆ పాపులను పాపులు చూచిన తప్పక రాజు అగును.

లగ్నేశసప్తమేశాభ్యాం పాపా షష్ఠత్రతీయయోః
యది రాజా భవే దేవం సప్తమారూఢవాధయోః 322

తా. లగ్నాధిప సప్తమాధిపతులకుగాని, సప్తమారూఢతదధిపతులకుగాని తృతీయ షష్ఠములందు పాపులున్న యెడల జాతకుడు రాజు అగును.

ఆరూఢకారకాభ్యాం వా లగ్నాద్వా సప్తమాదపి
ఏకాదశే పంచమే వా శుక్రేందూ యది రాజవత్ 323

తా. ఆరూఢలగ్న కారకలగ్నములకుగాని, లగ్నమునకు గాని, సప్తమమునకు గాని, ఏకాదశమందుగాని పంచమమందు గాని శుక్రచంద్రులున్నయెడల రాజతుల్యుడగును.

ఆరూఢా త్కారకా ల్లగ్నా త్సప్తమాదపి చ గ్రహాః
పాప స్తృతీయే వర్తేత సేనానాథో భవే న్నరః 324

తా. ఆరూఢలగ్నము, ఆత్మకారకలగ్నము, జన్మలగ్నము, జన్మలగ్నసప్తమము వీనిలో దేనికైనను తృతీయమందుపాపుడున్న సేనాధిపతియగును.

కారకారూఢలగ్నాభ్యాం తృతీయే రిష్టదృష్టితః
తదీశదృష్ట్యా సేనానీ కారకారూఢయోర్భవేత్ 325

తా. ఆత్మకారకలగ్నారూఢ లగ్నములకు తృతీయమందు పాపదృష్టి కలిగినను, ఆ తృతీయాధిపదృష్టి కలిగినను సేనాపతి యగును.

అయం సర్వో యది భవే ద్యోగ శ్చేనాపతి ర్భవేత్
ఏకదేశస్య లాభేతు కించి చ్చేనాపతి ర్భవేత్ 326

తా. పైన జెప్పిన యోగమంతయు పట్టినచ్చుడే జాతకుడు సేనా నాయకుడగును. కొంతయోగము పట్టినచ్చుడు కొలది సేనల కధిపతి యగును.

కారకారూఢయో స్తాభ్యాం పంచమేశస్య దృష్టితః
మేధావంతో జ్ఞానవంతో భవం త్యత్ర న సంశయః 327

కారకలగ్నారూఢలగ్నములకు వానికి పంచమాధిపతియైన గ్రహముయొక్క దృష్టి కలిగెనేని జాతకులు బుద్ధిమంతులును జ్ఞానవంతులును నగుదురు.

ఆరూఢకారకాభ్యాం వా లగ్నా త్తత్సప్తమాదపి
చతుర్థాధిపదృష్టి స్చాత్తత్ర జాతః సుఖీ నరః 328

తా. ఆరూఢలగ్నకారక లగ్నములకుగాని, జన్మలగ్నమునకుగాని, తత్సప్తమ స్థానమునకుగాని, చతుర్థాధిపతియైన గ్రహముయొక్క దృష్టి కలిగెనేని జాతకుడు సుఖవంతుడగును.

అష్టమాధిపదృష్టే ర్వాఽ రూఢ కారకయో ర్భవేత్
లగ్నసప్తమయోర్వాపి స దరిద్రో భవేన్నరః 329

తా. ఆరూఢలగ్నకారకలగ్నములకుగాని, జన్మలగ్న తత్సప్తమములకుగాని అష్టమాధిపతి దృష్టికలిగెనేని జాతకుడు దరిద్రుడగును.

ద్వాదశాధిపతే ర్దృష్ట్యా వ్యయశీలో భవేత్తయోః
లగ్నధర్మేశయోర్దృష్ట్యా జాత స్స్యాత్ప్రబలో నరః 330

తా. ఆరూఢలగ్న కారకలగ్నములకుగాని, జన్మలగ్నతత్సప్తమములకుగాని, వ్యయాధిపతి దృష్టికలిగెనేని జాతకుడు వ్యయముచేయువాడగును. వానికి లగ్న భాగ్యాధిపతుల దృష్టికలిగెనేని జాతకుడు ప్రబలుడగును.

లగ్నాచ్చ ద్విర్ద్వాదశయోర్గ్రహసామ్యేతు బంధనమ్ 331

తా. లగ్నమునకు ద్వితీయద్వాదశములందు పాపగ్రహములు సమానముగా నుండెనేని బంధనము కలుగును.

లగ్నా దారూఢలగ్నాద్వాకోణయో రిపురంధ్రయోః
తృతీయైకాదశయోర్వా గ్రహసామ్యేఽ పి బంధనమ్ 332

తా. లగ్నమునకుగాని, ఆరూఢలగ్నమునకుగాని, పంచమనవమములు షష్టాష్టమములు తృతీయైకాదశములు ఈ స్థానములందున్న పాపగ్రహములకు సమ సంఖ్యాత్వము కలిగిన కారాగృహప్రాప్తి కలుగును.

సమం చతుర్థే దశమే సంస్థితి స్తదపేక్షయా
శుభపాపగ్రహాణాం చే ద్బంధనం వాత్ర సంశయః 333

తా. లగ్నారూఢలగ్నములకు చతుర్థదశమములందు శుభపాపగ్రహముల సామ్యమున్నయెడల బంధనము కలుగును.

మేషాదౌ యస్య కస్యాపి లగ్నారూఢత్వయోగినః
తదీశానాం చైవ మేవ గ్రహసామ్యే ఫలం భవేత్ 334

తా. మేషాదిరాసులలో నేవియైనను లగ్నారూఢలగ్నములైనప్పుడు వానికిగాని వాని యధిపతులకుగాని గ్రహసామ్యము కలిగినయెడల ఇట్లే ఫలము కలుగును.

తేషు చే చ్ఛుభసంబంధోభటై రావరణం క్ర
పాపాన్వయే కృతఖలాదిపీడా ప్రహరణాధిక 335

తా. వెనుక చెప్పిన స్థానములందలి సమసంఖ్యగల పాపగ్రహములకు శుభగ్రహ సంబంధము కలిగినయెడల రాజభటులచే పట్టుబడుటయు, పాపగ్రహ సంబంధము కలిగినయెడల శృంఖలాది పీడయు, ప్రహరణాదికమున కలుగును.

శుక్రరాశేః కోణవర్తీ రాహుశ్చే త్సూర్యవీక్షితః
నేత్రరోగీ భవే న్నూనం నోచేత్తత్రశుభాన్వయ 336

తా. సూర్యవీక్షణముగల రాహువు శుక్రుడున్న రాశి కోణమందుండి శుభసంబంధము నొందకున్నయెడల జాతకుడు నేత్రరోగము కలవాడగును.

ఆరూఢలగ్నే లగ్నేవా చంద్రశుక్రకౌ యది స్థితౌ
చతురంగబలాదీని రాజచిహ్నాని సంతి హి 337

తా. లగ్నమందుగాని ఆరూఢలగ్నమందుగాని చంద్రశుక్రులుండిన జాతకుడు చతురంగబలము మొదలైన రాజచిహ్నములు కలవాడగును.

ద్వితీయంస్యా దుపపదం లగ్నా దారూఢనామకాత్
తస్మి న్పాపే పాపయోగే సన్యాసో దారనాశనమ్ 338

తా. ఆరూఢద్వితీయమునకు ఉపపద మనిపేరు. ఆయుప పదమందు పాపు డున్నను, పాపసంబంధము కలిగినను, సన్యాసముగాని కళత్ర వియోగముగాని కలుగును.

రవిః పాపో నోపపదే నోక్తదోష శ్శుభాన్వయే
స్యాతాం తౌ చ కళత్రేశ నీచత్వాదిస్వభావతః 339

తా. ఉపపద మందున్న రవి పాపుడుకాడు. ఆ ఉపపదమునకు శుభగ్రహ సంబంధము కలిగెనేని, వెనుక చెప్పిన సన్యాసముగాని కళత్రవియోగముగాని కలుగదు. కాని అట్టి దోషములు కళత్రాధిపతికి నీచత్వాదిదోషములు కలిగినప్పుడు కలుగును.

ఉపపదే ద్వితీయే వా గ్రహ స్స్వక్షేత్రగో యది
లగ్నా త్సప్తసు పాప స్స్యా త్స్వక్షేత్రో యదివర్తతే
ఉత్తరాయుషి నిర్దారో భవే న్నోచే చ్ఛుభాన్వయః 340

తా. ఉపపదమందుగాని తద్ద్వితీయమందుగాని స్వక్షేత్రవర్తియగు గ్రహము న్నప్పు డును, లగ్నారూఢలగ్న కారక లగ్నాదులకు సప్తమమందు స్వక్షేత్రవర్తియగు పాపగ్రహ మున్నప్పుడును, శుభగ్రహసంబంధము లేకుండిన ఉత్తరవయస్సులో కళత్రవిహీనుడగును.

కళత్రేశే చోపపదా దుచ్చస్థే స్వకులోత్తమాత్
దారలాభో భవే న్నీచే స్యాచ్చ నీచకులా ద్భవేత్ 341

తా. ఉపపదమునకు సప్తమాధిపతి ఉచ్చయందున్నచో తనవంశముకంటె

సుందరీ శుభసంబందా ద్భార్యా స్యాదన్యధాన్యథా
అపనాదా ద్దారనాశ శ్శనిరాహ్వన్వయేభవేత్ 342

తా. ఉపపదసప్తమమునకుగాని తదధిపతికిగాని శుభగ్రహసంబంధము కలిగె నేని భార్య రూపవతి యగును. అట్టి సంబంధము లేనియెడల కురూపియగును. పై వానికి శనిరాహుసంబంధము కలిగెనేని అపవాదవల్ల భార్యాత్యాగము జరుగును.

తత్ర భార్గవకేతుభ్యాం రక్తప్రదరరోగిణీ
తస్మింస్తు బుధకేతుభ్యాం అస్థిస్రావాభిధామయః 343

తా. ఉపపదసప్తమమందు శుక్రకేతువు లున్నయెడల జాతకుని భార్యకు రక్త ప్రదరరోగమును, బుధకేతువు లున్న యెడల అస్థిస్రావరోగమును కలుగును.

తత్రస్థ శని రాహుభ్యా మస్థిజ్వరగతో భవేత్
సప్తమస్థపదే స్థౌల్యం బుధశుక్రసమన్వితే 344

తా. ఉపపదసప్తమమందు శనిరాహువు లున్నయెడల అస్థిగతజ్వరము కలిగి నదియు, కళత్రారూఢమందు బుధశుక్రులున్నయెడల స్థూలశరీరము కలిగినదియు నగును.

నాసారోగో బుధక్షేత్రే శన్యారసహితే పదే
కుజర్క్ష గురుమందాభ్యాం కర్ణరోగః పదే భవేత్ 345

తా. దారపదము బుధక్షేత్రమై శన్యంగారకులతో సంబంధించిన నాసికారోగ మును, కుజక్షేత్రమై గురుశనులతో సంబంధించిన కర్ణరోగమును కలది యగును.

భాధిర్యం చ తథా రాహుగురుభ్యాం దంతరోగభాక్
కన్యా వోపపదం జూకః శనిరాహుయుతం యది
పంగు ర్వాతరోగీ స్యా చ్ఛుభదృగ్యోగతో నవై 346

తా. ఆదారపదమునందు గురురాహువులున్నచో చెముడును దంతరోగమును కలదియగును. ఉపపదము కన్యారాశిగాని తులారాశిగానియై అచట శనిరాహువు లున్నయెడల కుంటితనముగాని వాతరోగముగాని కలది యగును. వీనికి శుభ గ్రహదృగ్యోగసంబంధము కలిగెనేని అట్టి రోగములు కలుగవు.

కారకాంశా త్సప్తమస్థగ్రహై రుపపదా దపి
వాచ్య మేతత్ఫలం సర్వం లగ్నా దపి చ సంభవేత్ 347

తా. కారకాంశలగ్నమునకుగాని ఉపపదమునకుగాని జన్మలగ్నమునకుగాని సప్తమస్థానమందుండు గ్రహములనుబట్టి వెనుక చెప్పిన ఫలములన్నియు చెప్పవలెను.

తస్మి న్నుపపదే మందబుధశుక్రే ష్వపుత్రకః
లగ్నా దుపపదా దంశా త్కారకా చ్చాపి పంచమః
పుత్రభావ ఇతి జ్ఞేయః సూత్రకారాదిసమ్మతః 348

తా. ఆయుపపదమందు శని బుధశుక్రులున్నచో జాతకుడపుత్రకు డగును. లగ్నము, అంశలగ్నము, నిత్యానిత్య కారకులున్నరాశి వీనికి పంచమస్థానము పుత్ర భావమని తెలియవలెను.

గుర్వర్కరాహుభిస్తేషు బహుపుత్రో భవేన్నరః
చంద్రేణ త్వేకపుత్ర స్సాన్నిశై పుత్రో విలయితః 349

తా. ఆపుత్రస్థానములందు గురురవిరాహువు లున్నచో బహుపుత్రులును, చంద్రుడున్నచో ఏకపుత్రుడును, శుభాశుభగ్రహములున్నచో విలంబముగా పుత్రుడును కలుగుడురు.

బుధారాభ్యాం దత్తపుత్రః శనిమాత్రే మృత ప్రజః
తత్రస్థానే కుజశనౌ సంబంధే దత్తపుత్రకః 350

తా. ఆపుత్రస్థానములందు కుజబుధులుగాని కుజశనులుగాని యున్నచో జాతకుడు దత్తపుత్రుడు కలవాడును, ఒక్కశనిమాత్రమున్నచో మృతసంతతి కల వాడును నగును.

ఓజేఽ స్మిన్బహుపుత్ర స్స్యాద్యుగ్మేఽ స్మిన్నల్పపుత్రకః
తస్మా దుపపదా దుక్తా స్తృంచమస్థైర్గహై రపిః
పంచమేశేన తస్యాంశగ్రహై రప్యేవ మూదిశేత్ 351

తా. ఆ పంచమస్థానములు ఓజరాసులైనచో జాతకుడు బహుపుత్రకుడును, యుగ్మరాశులైనచో నల్పపుత్రకుడును నగును. వెనుక చెప్పిన ఉపపదమునకు పంచమ మందుండు గ్రహములనుబట్టియు, పంచమాధిపతినిబట్టియు, ఆ పంచమాధిప తియొక్క అంశయందున్న గ్రహములకు బట్టియు నిట్లే ఫలములు చెప్పవలెను.

తృతీయే మందరాహుభ్యాం పదా దేకాదశే తథా
భ్రాత్రో ర్నాశః క్రమేణ స్యా త్కనిష్ఠ జ్యేష్ఠ యో రపి 352

తా. తృతీయమందుగాని, ఆరూఢైకాదశమందుగాని శని రాహువులున్నచో క్రమముగా కనిష్ఠజ్యేష్ఠ సోదరుల నాశనము కలుగును.

గర్భోవ్యవహితో నశ్యేత్తస్మిం శ్శుక్రేణవైపదాత్
లగ్నే శుక్రేణ సందృష్టేఽ ప్యేనం గర్భనినాశనమ్ 353

తా. ఆరూఢమునకు తృతీయైకావశములందు శుక్రుడున్నచో నొక్కొక్క సంతానమునకు ముందువెనుకల కలుగు మాతృసంతానము నశించును. జన్మలగ్నమునకు శుక్రుడు చూచినను ఇట్లే ఫలము కలుగును.

భ్రాతృస్థానస్థితై ర్భౌమగురుచంద్రబుధై ర్గహైఃు
బహవస్తు ప్రజాయంతే జాతకో నాత్ర సంశయః 354

తా. భ్రాతృస్థానమందు కుజగురుచంద్రబుధులున్నచో చాలమంది సోదరులు కలుగుదురు.

ఆత్మశేషస్తు శనినా దృష్టే తు భ్రాతృభేయుతే
తస్మి న్నేతౌ భగిన్య స్తు స్సప్తమేశా ద్వితీయభే 355

తా. భ్రాతృస్థానమందు శనియున్నను చూచినను తన మాతృసంతానములో తానొక్కడే మిగులును. అచట కేతువున్నచో సోదరీ లుందురు. సప్తమాధిపతికి ద్వితీయ మందు (ముందు శ్లోకముతో నన్వయము.)

రాహుభవేచ్చ దంష్ట్రావాన్ కేతౌతుస్తబ్ధవాగ్భవేత్
కురూప స్యా చ్చనౌ తస్మిన్ స్వాంశాద్వర్ణవినిర్ణయః 356

తా. ఆసప్తమాధిపతికి ద్వితీయమందు రాహువున్నచో పెద్దపండ్లు గలవాడును, కేతువున్నచో ముద్దమాటలుగలవాడును, శనియున్నచో కురూపియు నగును. జన్మలగ్నాధిపతియొక్క అంశనుబట్టి జాతకుని గౌరనీలపీతాది వర్ణములను నిర్ణయించవలెను.

అమాత్యాద్దేవతాభక్తిం విజానీయా ద్విచక్షణఃు 357

తా. అమాత్యునిబట్టి జాతకుని దేవతాభక్తిని తెలిసికొనవలెను.

కేవలం కారకాంశే తు పాపసంబంధసంయుతే
పరజాతో భవే జ్జాతో నాత్రపాపో దివాకరఃు
ప్రసిద్ధ శ్శనిరాహుభ్యాం కారకాంశే పరోద్భవ 358

తా. ఆత్మకారకునియంశ కేవలపాపుల దృగ్యోగ సంబంధము కలదయ్యేనేని జాతకుడు ఇతరునికి బుట్టినవాడగును. ఈ విషయమున సూర్యుని పాపగ్రహముగా నెంచరాదు, ఆత్మకారకాంశయందు శనిరాహువులున్నచో జాతకుడు పరునకు బుట్టిన వాడనుట సిద్ధము.

శన్యన్యేభ్యో గ్రహేభ్యస్తు గోపనం పరజన్మతఃు
శుభవర్గే కారకాంశే పరజన్మాపవాదభృత్ 359

తా. ఆత్మకారకాంశయందు శనికంటె ఇతర గ్రహములున్నచో పరునకు బుట్టిన సంగతి గుప్తముగా నుండును. ఆ యాత్మకారకాంశ శుభగ్రహవర్గము కలదయ్యేనేని పరునకు బుట్టినవాడను నపవాదము నొందును.

శుభద్వయయుతే తస్మిన్ కారకాంశే ముభేక్షితే
కులముఖ్యో ఽభిజాత స్స్యాత్ కులశ్రేష్ఠో గుణాన్వితఃు 360

తా. ఆత్మకారకాంశయందు రెండు శుభగ్రహములున్నను, శుభగ్రహవీక్షణము నొందినను, జాతకుడు కులముఖ్యుడును, కులశ్రేష్ఠుడును, సుగుణాన్వితుడును నగును.

ఆయుస్థానాధిపః పాపైః శత్రురంధ్రవ్యయేషు చేత్
అల్పాయు రేతదధిపైః రాహుణాల్పతరం భవేత్ 361

తా. ఆయుస్థానాధిపతి షష్ఠాష్టమ వ్యయస్థానములందు పాపులతో గలసియున్న నల్పాయుష్కుడును. రాహువుతో గలసియున్న నత్యంతాల్పాయుష్కుడును నగును.

ఆయుస్థా నాధిపః కేంద్రే స్వస్థానే యది సంస్థితఃు
శుభో వా యది వా పాపో దీర్ఘమాయు ర్భవేద్ధ్రువమ్ 362

తా. ఆయుస్థా నాధిపతి శుభుడైనను పాపుడైనను కేంద్రమందుగాని, స్వక్షేత్రమందుగాని యున్నచో దీర్ఘాయుర్దాయము కలుగును. సంశయంలేదు.

శరీరాష్టమకర్మేశా శ్శరీరాష్టమకర్మసు..
స్థితా శ్చే ద్దీర్ఘమాయు స్యా దితి జ్యోతిఃు వేది మతఃు 363

తా. లగ్నాష్టమదశమాధిపతులు లగ్నాత్ అష్టమదశమములందున్నచో దీర్ఘాయుర్దాయము కలుగును.

రంధ్ర దేహాధిపౌ షష్ఠే వ్యయే.....
నాదౌ రంధ్రే శరీరే వాస్థితై.... 364

తా. లగ్నాష్టమాధిపతులు షష్ఠమందుగాని.....గాని యున్నను, షష్ఠలాభాధిపతులు లగ్నమందుగాని యున్నను దీర్ఘాయుర్దాయము కలుగును.

కర్మాష్టమాధిపౌ కర్మ ణ్యష్టమే వాయది
పరస్పరర్క్షగౌ వాపి దీర్ఘ మాయుర్లభేత్ 365

తా. దశమాష్టమాధిపతులు దశమమందుగాని, అష్టమమందుగాని, ఒకరియింట నొకరుగాని యున్నచో దీర్ఘాయుర్దాయము కలుగును.

కర్మాష్టమాధిపౌ షష్ఠే వ్యయేవా సంస్థితౌ తయోః
నాధౌ కర్మాష్టమగతౌ యది దీర్ఘం స జీవతి 366

తా. దశమాష్టమాధిపతులు షష్ఠమందుగాని వ్యయమందుగాని దశమాష్టమములందుగాని ఉన్నచో జాతకుడు దీర్ఘాయుష్మంతు డగును.

దేహాష్టమాధిపౌ కేంద్రే త్రికోణేవా యది స్థితౌ
దీర్ఘమాయు స్స లభతే బలే సత్యుత్తమోత్తమమ్ 367

తా. లగ్నాష్టమాధిపతులు కేంద్రమందుగాని కోణమందుగాని ఉన్నయెడల జాతకుడు దీర్ఘాయుష్మంతుడగును. వారు బలవంతులైనచో నత్యుత్తమమగు నాయుర్దాయము కలుగును.

మందకర్మాష్టమ తనునాధానాం తు బలాబలం
విచిం త్యాయు ర్వదే త్ప్రాజ్ఞ ఇతి శాస్త్రవినిర్ణయః 368

తా. శనియొక్కయు, లగ్నాష్టమ దశమాధిపతులయొక్కయు, బలాబలములను విచారించి ఆయుర్దాయమును చెప్పవలెను.

గుళికాశ్రయ భావస్య త్రికోణే శనిసంయుతే
బాలారిష్టం భవే త్తస్య యది నస్యా చ్ఛుభాస్వయః 369

తా. గుళికుడున్న రాశికి త్రికోణమందు శనియుండి, ఆ శనికి శుభ సంబంధములేకున్న బాలారిష్టము కలుగును.

లగ్నాష్టమేశసహితౌ చరే వాపి స్థిరో భయోః
స్యాతాం చే ద్దీర్ఘజీవీ స్యా జ్జాతో నాత్రవిచారణా 370

తా. లగ్నాష్టమాధిపతులు కలసి చరరాశియందుగాని స్థిర ద్విస్వభావరాసులందుగాని ఉన్నచో జాతకుడు దీర్ఘాయుష్మంతుడగును.

లగ్నం చ చంద్రరాశిశ్చ చరం వాపి స్థిరోభయోః
స్యాతాం చే జ్ఞాతపురుషో దీర్ఘజీవీ న సంశయః 371

తా. లగ్నమును చంద్రలగ్నమును చరముగాని స్థిర ద్విస్వభావములుగాని అయిన యెడల జాతకుడు దీర్ఘాయుష్మంతుడగును. సంశయములేదు.

సర్వదా లగ్నతత్కాల హోరాలగ్నవిచారతః
ఆయుర్వదేద్ధి తస్యైవ ప్రామాణ్యం నాత్ర సంశయః 372

తా. ఎల్లప్పుడును జన్మలగ్న హోరాలగ్నములను బట్టి ఆయుర్దాయమును నిర్ణయించుటయే సర్వదా ప్రామాణ్యమగును.

లగ్నతత్కాలలగ్నే చే చ్చరే చాపి స్థిరోభయే
తత్రజాతో దీర్ఘజీవీ తృతీయా త్సూత్రతో భవేత్ 373

తా. జన్మలగ్నహోరాలగ్నములు చరములుగాని స్థిరద్విస్వభావములుగాని అయిన యెడల పూర్ణాయుర్దాయము కలుగును. ఈ విషయము జైమినీయ శాస్త్రములోని మూడవ (పితృకాలతశ్చ) సూత్రముచే చెప్పబడినది.

చరస్థిరగతౌ స్యాతాం ద్విస్వభావగతా వపి
లగ్నాష్టమేశౌ జాతస్య మధ్యమాయు ర్నసంశయః 374

తా. లగ్నాష్టమాధిపతులు చరస్థిరరాసులందుగాని, ద్విస్వభావరాశులందుగాని ఉన్నయెడల మధ్యమాయుర్దాయము కలుగును.

చరస్థిరౌ ద్వస్వభావౌ లగ్నచంద్రాశ్రయౌ యది
లగ్నతత్కాలలగ్నే చే న్మధ్యమాయుః ప్రకీర్తితమ్ 375

తా. లగ్నచంద్రలగ్నములుగాని, లగ్నహోరాలగ్నములు గాని, చరస్థిర రాసులు గాని, ద్విస్వభావరాసులుగాని అయిన యెడల మధ్యమాయుర్దాయము కలుగును.

స్థిరౌ చరద్విస్వభావౌ లగ్న రంధ్రేశ సంయుతౌ
లగ్నచంద్రాశ్రయౌ లగ్నకాలహోరేఽల్ప జీవినః 376

తా. లగ్నాష్టమాధిపతులున్న రాసులు, లగ్నచంద్రలగ్నములు, లగ్నహోరాలగ్నములు ఇవి, స్థిరరాసులుగాని, చరద్విస్వభావములుగాని అయిన యెడల జాతకుడల్పాయుష్కుడగును.

జ్ఞేయం ప్రామాణ్య మేతస్య సంవాదో యది సూత్రతః
జైమినేస్తు విసంవాదే పితృకాలాచ్చ నిశ్చయః 377

తా. ఆయుర్దాయవిషయములో జైమిని సూత్రములతో నానుకూల్యమున్నంత వరకు వెనుకచెప్పిన ఆయుర్దాయము ప్రమాణమగును. ప్రాతికూల్యమున్నచో జన్మ లగ్న హోరా లగ్నములనుబట్టి ఆయుర్దాయము నిర్ణయించవలెను.

ద్వయో స్త్రయాణాం సంవాదే తదే వా యుర్వినిర్ణయః
విసంవాదే తృతీయేన సూత్రేణైవ హినిర్ణయః 378

తా. లగ్నాష్టమాధిపతులు, లగ్నచంద్రలగ్నములు, లగ్న హోరాలగ్నములు వీనిలో రెంటివల్లగాని, మూటివల్లగాని వచ్చిన ఆయుర్దాయమే జాతకుని ఆయుర్దాయమగును. పై వానివల్ల భిన్నభిన్నాయుర్దాయములు వచ్చినచో పితృకాలతశ్చ విసంవాదే పితృకాలతః అను జైమిని సూత్రములనుబట్టి ఆయుస్సు నిర్ణయించవలెను.

చత్వారింశ ద్వత్సరాణి త్రీణి చాల్పాయు రుచ్యతే
అశీతివత్సరమితం మధ్యాయుః పరికీర్తితమ్ 379

తా. నలువదిమూడు సంవత్సరములు అల్పాయుర్దాయమనియు, ఎనుబది వత్సరములు మధ్యాయుర్దాయ మనియు తెలియవలెను.

శతసంవత్సరా ణ్యేవ దీర్ఘమాయుః ప్రకీర్తితం
పారాశర్యానుసారేణ చైవం విద్వద్భి రీతితమ్ 380

తా. నూరుసంవత్సరములు దీర్ఘాయుర్దాయమని పారాశర్య మతము ననుసరించి విద్వాంసులు చెప్పుచున్నారు.

శనిచంద్రౌ సప్తమే చే ల్లగ్నా త్పూర్ణం హి జీవతి
రాజయోగకరే మందే కక్ష్యాహ్రాసో న సంశయః 381

తా. లగ్నమునకు సప్తమమందు శనిచంద్రులున్నచో పూర్ణాయుర్దాయము కలు గును. ఆ శని రాజయోగప్రదుడయ్యేనేని వాని దశావత్సర పరిమితి తగ్గును.

కక్ష్యా తత్తద్దశావర్ష సంఖ్యా విద్వద్భి రీరితా
తస్యా శ్చరాది క్రమతో హ్రాసో వత్సరశూన్యతా 382

తా. కక్ష్యయనగా నాయా దశాసంవత్సరసంఖ్యయనియు, ఆ సంఖ్య తగ్గిపోవుట హ్రాసమనియు చరస్థిరద్విస్వభావ క్రమమునుబట్టి తెలియవలెను.

శన్యాశితం సప్తమం చే చ్చర మేకో హి వత్సరః
స్థిరం చే ద్వత్సరద్వంద్వం ద్విస్వభావం చ తత్త్రయమ్
ఏవం హి వృద్ధి ర హ్యూహ్యా జ్యోతిశ్శాస్త్ర విశారదైః 383

తా. సప్తమందు శనియుండి అది చరమైనచో నొకవత్సరమును, స్థిరమైనచో రెండు వత్సరములును, ద్విస్వభావమైనచో మూడు సంవత్సరములును దశావత్సర ములు తగ్గిపోవును. ఇట్లే ఆ సంఖ్యావృద్ధిని ఊహించవలెను.

కక్ష్యాహ్రాసో నాస్తి పాపా శ్చన్యన్యే యది కారకాః
కక్ష్యాహ్రాసో నాస్తి శనౌ స్వక్షేత్రస్థే స్వతుంగగే 384

తా. కారకులు శనికంటె ఇతరగ్రహములైనచో కక్ష్యాహ్రాస ముండదు. ఆ శనియు స్వక్షేత్రమందుగాని, స్వోచ్ఛయందుగాని ఉన్నయెడల కక్ష్యాహ్రాసముండదు.

కక్ష్యాహ్రాసో భవత్యేవ పాపసంబంధత శ్శనేః
జామిత్రగే శనౌ జీవే నైసర్గికశుభాన్వయాత్
కక్ష్యావృద్ధి ర్భవే దుక్తచరాదిక్రమతో ధ్రువమ్ 385

తా. శనికి పాపసంబంధము కలిగెనేని కక్ష్యాహ్రాసమగును. శని గురులు సప్తమమందుండి నైసర్గిక శుభగ్రహముతో సంబంధించిన చరరాశ్యాదిక్రమమున కక్ష్యా వృద్ధి యగును.

ద్వారం లగ్నం దశాయాం ద్వితీయం బాహ్యమీరితం
విభజేత తథా ద్వారం లగ్నేశస్య నవాంశతః 386

తా. దశావిషయములో లగ్నము ద్వారమనియు, ద్వితీయము బాహ్యమనియు సంజ్ఞకలవి. ఈ విధముగా లగ్నాధిపతి నవాంశనుబట్టి ద్వారమును బాహ్యమును నిర్ణయించవలెను. ఆ ద్వార బాహ్యరాసుల దశలందు మరణమును జెప్పవలెను.

ప్రస్తుతా యల్లగ్నదశా తద్ద్వారం పరికీర్తితం
తద్ద్వితీయం బాహ్య మేత ద్దశాయాం ద్వార మేవతత్ 387

తా. ఏలగ్నదశ జరుగుచున్నదో ఆ లగ్నము ద్వారమనియు తద్ద్వితీయము బాహ్యమనియు చెప్పబడును. ఈ బాహ్యరాశి దశ జరుగుచున్నప్పుడారాశి కదియే ద్వారమగును.

తృతీయం బాహ్య మేతస్య దశాయాం ద్వార మేవతత్
తృతీయం తస్య బాహ్యం చ పంచమం హి తథేరితమ్ 388

తా. రెండవరాశిదశ జరుగునప్పుడు దానికి ద్వితీయమగు తృతీయము బాహ్య మగును. తృతీయరాశిదశ జరుగునపజడు ఆ తృతీయమే ద్వారమగును. అపుడా తృతీయమునకు తృతీయము అనగా పంచమరాశి బాహ్యమగును.

దశాయాం హి చతుర్థస్య తదేవ ద్వారముచ్యతే
తచ్చతుర్థం తస్య బాహ్యం లగ్నాత్తత్సప్తమం ఖలు
ఏవ మేవ హి రాశీనాం ద్వారబాహ్య విచారణా 389

తా. చతుర్థ రాశిదశకు ఆ చతుర్థమే ద్వారమగును. దానికి చతుర్థము అనగా లగ్నమునకు సప్తమము దాని బాహ్యరాశియగును. ఇట్లే మిగిలిన రాసులకుగూడ ద్వారబాహ్యముల విచారణ చేయవలెను.

ద్వాదశే ద్వారనాథస్య యోగః పాపగ్రహేణ చేత్
తద్రాశీయదశాయాం స్యా న్మరణం న శుభాన్వయే 390

తా. ద్వారనాథునకు (లగ్నాధిపతికి) ఆ లగ్న ద్వాదశమందు పాపగ్రహ సంబంధ మున్నచో నారాశిదశయందు మరణము కలుగును. శుభగ్రహసంబంధ మున్నచో కలుగదు.

ద్వారరాశిదశాయాం స్యా దష్టమేశనవాంశతః
రిఃఫే తూచ్చస్థితే తస్మిన్ నవాంశోపరివా భవేత్ 391

తా. ద్వారరాశిదశయం దష్టమాధిపతియొక్క నవాంశకు వ్యయమం దుచ్చ గ్రహమున్న యెడల ఆ ఉచ్చగ్రహదశయందుగాని, ఆ నవాంశకు ముందున్న గ్రహదశ యందుగాని, మరణము సంభవించును.

అష్టమేశనవాంశా దప్యుపరిష్టా న్నవాంశతః
లగ్నాష్టమాధిపదశాకాలాంతే నిధనం భవేత్ 392

తా. అష్టమాధిపతియొక్క నవాంశకు పైనున్న గ్రహదశయందుగాని, లగ్నాష్టమాధిపతుల దశాకాలము చివరలోగాని మరణము కలుగును.

పాపయుగ్ద్వారదశాయా మారూఢేశ నవాంశతః
లగ్నాష్టమేశకోణాంశదశాయాం వా మృతిర్భవేత్ 393

తా. పాపులతోగూడిన ద్వారదశయందుగాని, ఆరూఢ లగ్నాధిపతియొక్క నవాంశరాశిదశయందుగాని, లగ్నముయొక్క అష్టమాధిపతికి కోణమైన నవాంశ రాశి దశయందుగాని మరణము కలుగును.

లగ్నసప్తమరంధ్రేశమధ్యే యో బలవత్తరః
ఆత్మకారకకేంద్రాదౌ తస్య స్థితిఫలం శ్రుణు 394

తా. లగ్నసప్తమాష్టమాధిపతులలో నెవడ బలవంతుడో ఆ గ్రహ మాత్మకారకునకు కేంద్రాదిస్థానమందున్నప్పుడు కలుగు ఫలమును చెప్పుచున్నాడు.

కేంద్రేస్థితే దీర్ఘమాయు ర్మధ్యమం మధ్యమేభవేత్
ఆపోక్లీబేఽల్ప మాయు స్స్యాదితి జైమిని నేరితమ్ 395

తా. ఆలగ్న సప్తమాష్టమాధిపతులలో బలవంతుడు కేంద్రమందున్న పూర్ణాయుర్దాయమును, ఫణపరమునందున్న మధ్యమాయుర్దాయమును, ఆపోక్లీబమందున్న అల్పాయుర్దాయమును కలుగునని జైమిని మహర్షిచే చెప్పబడినది.

లగ్నసప్తమరంధ్రేశ సంవాదాయుస్తయోర్యది
సంవాదేవాద్వయోరాయుస్తత్ప్రామాణ్యం గమిష్యతి 396

తా. లగ్నసప్తమాష్టమాధిపతుల బలసంవాదము వల్ల వచ్చిన ఆయుర్దాయముగాని, వానిలో నిరువురిబలసంవాదమువల్ల వచ్చిన ఆయుర్దాయముగాని ప్రామాణ్యమగును.

విసంవాదేఽష్ట మపతేర్బలా దాయుర్విచింతయేత్
యద్వాకార కేంద్రాదివాసా దాయుర్విచింతయేత్ 397

తా. లగ్నసప్తమాష్టమాధిపతులకు విసంవాదము కలిగినపుడు అష్టమాధిపతి బలమునుబట్టి ఆయుర్విచారము చేయవలెను. కానిచో నాత్మకారకుని కేంద్రాదిస్థితిని బట్టి తద్విచారణచేయవలెను.

లగ్నసప్తమయో రాత్మకారకస్య చ రంధ్రపః
కేంద్రాదౌ సంస్థిత స్యా చ్చేదాయురేవం విచింతయేత్ 398

Scanned by CamScanner

తా. లగ్నము సప్తమము ఆత్మకారకుడు వీనికి అష్టమాధిపతి కేంద్రఫణ పరాపోక్లీ బములందున్నచో వెనుకచెప్పిన రీతిగా నాయుర్విచారము చేయవలెను.

విసంవాదే ప్రమాణాయుః కారకాది శుభాన్వయాత్
ప్రబల స్తద్బలా దాయుః కేంద్రే వా స్థితితో భవేత్. 399

తా. లగ్నము సప్తమము కారకుడు వీరి యష్టమాధిపతులకు విసంవాదము కలిగినపుడు, కారకాదులకు శుభగ్రహ సంబందమువల్లగాని, కేంద్రాదిస్థితిచే కలిగిన ప్రాబల్యమువల్లగాని వచ్చిన ఆయుర్దాయమే ప్రమాణమగును.

లగ్నసప్తమరంధ్రేశ యోగా దాయు స్సమం న చేత్
కేంద్రాదౌ కారకస్య స్యా ద్విపరితం హి యోగతః 400

తా. లగ్నసప్తమముల కష్టమాధిపతుల యోగమువల్ల వచ్చిన ఆయుర్దాయము సమము కానియెడల కారకుడు కేంద్రాదులం దున్నప్పుడు వచ్చిన ఆయుర్దాయము విపరీత (దీర్ఘ) మగును.

కేంద్రాదౌ పూర్ణమాయుస్స్యాన్మధ్యమంఫణపరేసతి
ఆపోక్లీబే త్వల్ప మాయుః కారకస్య తు యోగతః 401

తా. కారకుడు కేంద్రాదులందున్న పూర్ణాయుర్దాయమును, ఫణపరమందున్న మధ్యాయుర్దాయమును, ఆపోక్లీబమందున్న అల్పాయుర్దాయమును కలుగును.

ప్రాబల్య మాయుషో జ్ఞేయ ముత్తమం శుభరాశితః
మధ్యం శుభాశుభా జ్ఞేయం దుర్బలం పాపరాశితః 402

తా. కారకుడు శుభరాశియందున్న పూర్ణాయుర్దాయమనియు, శుభాశుభులతో సంబంధించిన మధ్యాయుర్దాయమనియు, పాపరాశియందున్న అల్పాయుర్దాయ మనియు తెలియవలెను.

చరాత్ స్థిరం స్థిరా ద్ద్వంద్వం ప్రబలం తత్ప్రభుత్వతః
గ్రహాణా మపి విజ్ఞేయం ప్రాబల్యం ప్రజ్ఞయా బుధైః 403

తా. చరరాశికన్న స్థిరరాశికిని, స్థిరరాశికన్న ద్విస్వభావ రాశికిని, చరాదిరాసుల యాధిపత్యమువల్ల ఆయా గ్రహములకును ప్రాబల్యము కలుగును.

కేంద్రకోణేశతద్వర్తిగ్రహా స్స్యుః ప్రబలాః పరం
కుశాగ్రబుధ్యా సంవీక్ష్య వక్తవ్యం తత్ఫలం బుధైః 404

తా. కేంద్రకోణముల అధిపతులును, అందున్న గ్రహములను మిక్కిలి ప్రబలములు. సూక్ష్మబుద్ధిచే పరిశీలించి విద్వాంసుడు ఆయా ఫలములను చెప్పవలెను.

కారక శ్చే దష్టమేశ స్తదీశేన యుతోఽపివా
అశీతివత్సరమితం మధ్యమాయు ర్భవే న్నృణామ్ 405

తా. కారకుదష్టమాధిపతియైనను, ఆయష్టమాధిపతితో కూడినను జాతకునకు ఎనుబది వత్సరముల మధ్యమాయుర్దాయము కలుగును.

లగ్నసప్తమయో ర్మధ్యే ద్వయో రేకస్య వా యది
పాపమధ్యగతత్వే తత్కోణే పాపే స్థితేఽ పివా 406
కారకే వా పాపమధ్యగతే పాపయుతేఽ పివా
కక్ష్యాహ్రాసో భవే త్పాపైః నీచతుంగశుభాన్వయే 407

తా. లగ్నసప్తమములలో నొకటిగాని రెండుగాని పాపగ్రహమధ్యస్థములైనను, వానికోణములందు పాపులున్నను, కారకుడు పాపమధ్యస్థుడైనను, పాపులతోకూడినను పాపులు నీచోచ్చశుభగ్రహసంబంధముల నొందిను కక్ష్యా హ్రాసము కలుగును.

లగ్నసప్తమయో కోణే పూర్ణేందుగురు భార్గవాః
సహస్థితా యది వృణాం కక్ష్యావృద్ధి ర్భవే ద్ధనమ్ 408

తా. లగ్నసప్తమములకు కోణమందు పూర్ణచంద్ర గురుశుక్రులు కలసియున్న జాతకునకు కక్ష్యావృద్ధి యగును.

లగ్నసప్తమయో కోణే శనిశ్చ యదివర్తతే
పూర్ణేందుశుక్రగురుభిః కక్ష్యాహ్రాసో భవేత్తదా 409

తా. లగ్నసప్తమములకు కోణమందు గురుశుక్ర పూర్ణచంద్రులతో శని గలసియుండెనేని ఆయుపరిమాణము తక్కువయుండును.

స్థిరరాశిదశాయాంతు యత్స్యాదాయుస్తభామృతిః
కక్ష్యాహ్రాసకరే ముందే రాశిచ్ఛిద్రం హి మారకమ్ 410

తా. స్థిరరాశియందు కలుగు ఆయుర్దాయమును బట్టి మరణమును జెప్పవలెను. శని కక్ష్యాహ్రాసము చేయువాడై నప్పుడు రాశి దశాకాలమందు మారకమును జెప్పవలెను.

ద్వాదశాష్టమరాశీ చే త్పాపమధ్యగతౌ తయోః
పాపాధిపౌ త్రికోణస్థా యది పాపౌ స్థితౌ యది
మధ్యమాయుః పూర్ణమాయుర్భవత్యేవ న సంశయః 411

తా. లగ్నసప్తమములకు ద్వాదశాష్టమములు పాపమధ్యస్థములైనను, వాని త్రికోణములందు పాపాధిపతులున్నవా? యందు పాపులున్నను, జాతకునకు మధ్యమాయుర్దాయమే నిస్సంశయముగ సంపూర్ణాయుర్దాయ మగును.

ఆపోక్లీబే ఫణపరే నిధనం గండయో ర్యది
ఆయుర్ద్వితీయయో ర్ధ్యే యంక్షీణేందుకవివీక్షణాత్ 412

తా. ఆ లగ్నసప్తమములకు ఆపోక్లీబఫణపరములం దంక్షీణ చంద్రశుక్రుల దృష్టికలిగిన మరణము కలుగుననియు, పైవానికి గండస్థానములైన ద్వితీయములందు పై వానిదృష్టి కలిగిన ఆయుర్దాయము కలుగుననియు తెలియవలెను.

లగ్నస్య వా సప్తమస్య ద్వాదశాష్టమయో ర్యది
అష్టమాధిపదృష్టి స్స్యాత్తథా ద్వాదశరంధ్రయోః
నిధనం నవమే కోణేతద్దశాయాం మృతి ర్భవేత్ 413

తా. లగ్నమునకుగాని సప్తమమునకుగాని ద్వాదశాష్టమములం దష్టమాధిపతి దృష్టి కలిగినను, ఆ ద్వాదశాష్టమముల నవమకోణమం దష్టమాధిపతి దృష్టి కలిగినను ఆ దశయందు మరణము కలుగును.

స రుద్రో బలవాన్ మధ్యే సప్తమాష్టమనాథయోః
బలహీనః పాపదృష్టః శుభదృష్టో బలాధికః 414

తా. సప్తమాష్టమాధిపతులలో బలవంతుడైనవాడు రుద్రుడగును. వాడు పాపగ్రహదృష్టుడైనచో బలహీనుడును, శుభగ్రహ దృష్టుడైనచో బలాధికుడును నగును.

లగ్నా త్సప్తమరంధ్రేశౌ శుభౌ వా పాపినా వపి
తయో ర్భలీ రుద్రసంజ్ఞ స్తచ్ఛూలాంతం హి జీవితమ్ 415

తా. జన్మలగ్నమునకు సప్తమాష్టమాధిపతులు శుభులైనను పాపులైనను రుద్రసంజ్ఞ కలవారగుదురు. ఆ రుద్రగ్రహముయొక్క శూలదశయే ఆయుర్దాయ విషయమున నంత్యదశ యగును.

రుద్రా త్పంచమరాశీయదశా శూలా ప్రకీర్తితా
తస్మా న్నవమరాశీయదశా చ పరికీర్తితా 416

తా. రుద్రగ్రహమున్నరాశికి పంచమరాశిదశయు, నవమరాశిదశయు శూల యని చెప్పబడును.

దివాకరేతరైః పాపైః యోగశ్చే దశుభాన్వయే
రుద్రశూలదశాయాం స్యాన్నిధనం నాత్ర సంశయః 417

తా. శుభగ్రహసంబంధములేకుండ సూర్యునికంటె ఇతరములగు పాపగ్రహములతో గలసిన రుద్రుని దశ మరణప్రదమగును.

నవమం పంచమం రుద్రశూలం తత్ర రవౌ స్థితే
శుభకారకసంబంధే తద్దశాయాం మృతి ర్నహి 418

తా. రుద్రగ్రహరాశికి పంచమనవమములు శూలసంజ్ఞకలవి. ఆ స్థానములందు శుభసంబంధముగల రవియున్నచో మరణము కలుగదు.

రుద్రశూలే పాపయుక్తే శుభసంబంధవర్జితే
శనీందుకుజదృష్టి స్స్యాత్తద్దశాయాం మృతి ర్భవేత్ 419

తా. శుభసంబంధము లేక పాపులతో గూడిన రుద్రశూల యందు శని కుజ చంద్రదృష్టి కలిగిన ఆ దశయందు మరణము కలుగును.

ఉక్తాభావే రుద్రశూలే శుభపాపాన్వయా దపి
రుద్రాశ్రితాష్టమే వా స్యాత్తద్దశాయాం మృతి ర్భవేత్ 420

తా. రుద్రశూలయందు పైనజెప్పిన యోగము లేకున్నను, రుద్రు డాశ్రయించిన రాశి కష్టమమందు శుభులతోగాని పాపులతోగాని సంబంధము కలిగినచో నా యష్టమరాశి దశయందు మరణము కలుగును.

మేషలగ్నే రుద్రయుక్తే తద్దశాయాం మృతిర్భవేత్
ద్విస్వభావే రుద్రయుక్తేతద్దశాయాం మృతిర్భవేత్ 421

తా. మేషమందు రుద్రసంజ్ఞగల గ్రహమున్నచో నామేష రాశి దశయందును, ద్విస్వభావమందు రుద్రగ్రహమున్నచో నాద్విస్వభావరాశి దశయందును మరణము కలుగును.

రుద్రరాశౌ చరే హ్యాదౌ స్థిరే మధ్యే మృతి ర్భవేత్
ద్విస్వభావేఽవసానే స్యాత్తత్తద్రాశిదశా సుహి
మరణం రుద్రశూలే చే త్తరద్దశాంతే మృతిర్భవేత్ 422

తా. రుద్రగ్రహమున్నరాశి చరమైన నాచరరాశి దశయొక్క ఆదియందును, స్థిరమైన నాస్థిరరాశి దశయొక్క మధ్యయందును ద్విస్వభావమైన నాద్విస్వభావరాశి యొక్క అంతమందును, రుద్రశూలయగు రాశిదశయందుగూడ నంతమందును మరణము కలుగును.

కారకాష్టమరాశీశో యో భవే త్సమహేశ్వరః
కారకా ద్ద్వాదశేశస్య ద్వాదశే బలవాం స్తథా. 423

తా. కారకున కష్టమరాశ్యధిపతియు, ద్వాదశాధిపతికి ద్వాదశమందున్న బలవతుడును మహేశ్వరసంజ్ఞగలవాడగును.

అష్టమేశోఽప్యష్టమే స్యా ద్బలవాన్ సమహేశ్వరః
కారకస్య మహేశైస్తుయోగేఽప్యేవం తయోరపి
తేభ్యో బలీ షష్ఠరంధ్రద్వాదశేశో మహేశ్వరః 424

తా. అష్టమాధిపతి అష్టమమందు బలవంతుడుగానున్న నాగ్రహమును, కారకునకు మహేశులకు సంబంధము కలిగినపుడు వారిలో బలవంతుడును, వీరికంటె షష్ఠాష్టమ వ్యయాధిపతులలో బలవంతుడగు గ్రహమును మహేశ్వరు డగును.

లగ్నసప్తయో ర్మధ్యే యో రాశిః ప్రబలస్తతః
పశ్చాత్తనోజరాశిస్థ స్స బ్రహ్మా పరికీర్తితః 425

తా. లగ్నసప్తమములలో ప్రబలమైన రాశికి వెనుకనున్న బేసిరాశియందలి గ్రహము బ్రహ్మయను సంజ్ఞకలది.

పశ్చాల్లగ్నా ద్బ్రహ్మసత్వే కారకో యత్ర తిష్ఠతి
త దారభ్యతు రాశీనాం దశాగణన ముచ్యతే 426

తా. లగ్నము నకవ్యవహితముగా వెనుక రాశియందు బ్రహ్మగ్రహ మున్నప్పుడు కారకుడున్న రాశి మొదలుకొని రాశి దశలను గణించవలెను.

బ్రహ్మత్వే చ శనేస్తస్య షష్ఠరంధ్రేశయో ర్యది
యస్తు బ్రహ్మా స ఏవస్యా న్నూనం నిర్యాణకారకః 427

తా. బ్రహ్మత్వము కలిగిన శనికి షష్టాష్టమాధిపతులలో బలవంతుడగు బ్రహ్మ గ్రహము తప్పక మరణకారకుడగును.

లగ్నసప్తమరాశ్యో ర్యః ప్రబల స్తస్య పశ్చిమే
ఓజే గ్రహేషు యో బ్రహ్మా భాగైరాధిక్యవాన్భవేత్ 428

తా. లగ్నసప్తమములలో ప్రబలమగు రాశికి వెనుకనున్న బేసి రాశియందలి గ్రహములలో నధికభాగలు భుక్తమైన గ్రహము బ్రహ్మ యనబడును.

ఓజే బహుగ్రహై ర్యోగీ రాహు స్తిష్ఠతి తేషు చేత్
భాగహీనోఽపి స బ్రహ్మేభవేజ్జైమినిశాస్త్రము 429

తా. ఓజరాశియం దనేకగ్రహములతో రాహువు కలసి యున్నప్పుడు ఆ రాహువు తక్కువభాగలు భుక్తమైనవాడైనను నతడే బ్రహ్మగ్రహమగునని జైమిని మతము.

అష్టమేశః కారకస్య బ్రహ్మణో వా తదష్టమే
స్థితస్తయో ర్బలీ స్యా చ్చే త్స మహేశ్వరసంజ్ఞికః 430

తా. కారకునకుగాని బ్రహ్మ గ్రహమునకుగాని అష్టమాధిపతి, అష్టమమందున్న గ్రహము వీరిలో బలవంతుడగు గ్రహము మహేశ్వరసంజ్ఞికలది యగును.

బ్రహ్మణో వా కారకస్య రంధ్రేశ స్తత్ర సంస్థితః
యస్త యోర్బలవా న్సౌమ్యసంబంధాత్స మహేశ్వరః 431

తా. బ్రహ్మగ్రహమునకుగాని కారకునకుగాని అష్టమాధిపతి, అష్టమమందున్న గ్రహము వీరిలో శుభగ్రహ సంబంధమువల్ల బలవంతుడైన గ్రహము మహేశ్వరు డనబడును.

ఆరభ్య బ్రహ్మరాశీయదశాం తస్య మహేశ్వరః
యస్మిం స్తద్రాశిసంబంధిదశాంతం జీవితం స్మృతమ్ 432

తా. బ్రహ్మగ్రహమున్నరాశిదశ మొదలుకొని మహేశ్వరుడున్న రాశిదశాంతము వరకు ఆయుః ప్రమాణ మని తెలియవలెను.

మహేశ్వరదశాయాం చ తదష్టమపతేః పునః
త్రికోణరాశివర్షే స్యా స్మరణం తద్బలం క్రమాత్ 433

తా. మహేశ్వర గ్రహదశయందు, ఆ మహేశ్వరున కష్టమాధిపతి యగు గ్రహము యొక్క త్రికోణరాశిదశలలో నా త్రికోణముల బలక్రమమును బట్టి మరణము కలుగును.

త్రిషష్ఠరంధ్రరిః ఫేశమధ్యే యః ప్రబలో గ్రహః
కారకాశ్రితరాశే స్యా న్మారక స్స న సంశయః 434

తా. కారకుడున్నరాశికి తృతీయ షష్ఠాష్టమవ్యయాధిపతులగు గ్రహములలో బలవంతుడు మారకుడగును.

షష్ఠేశః కారకస్య హ్యత్స్వదశాయాం బలీ యది
మారకస్తేషు వా య స్యాద్దుర్బలోఽంతర్దశాధిపః 435

తా. ఆత్మకారకునకు షష్ఠాధిపతి బలవంతుడైనచో వాని దశయందు తరుచుగా మారకము చేయును. పైన చెప్పిన తృతీయాష్టమ వ్యయాధిపతులలో దుర్బలుడైనవాని యంతర్దశలో మారకము జరుగును.

రవిభార్గవయో ర్మధ్యే ప్రబలః పితృకారకః
జననీకారక శ్చంద్రకుజయో ర్బలవాన్ భవేత్ 436

తా. రవిశుక్రులలో ప్రబలుడు పితృకారకుడును, కుజచంద్రులలో బలవంతుడు మాతృకారకుడును నగును.

బలహీనః పాపయుక్తః పాపదృష్టోఽపి దుర్బలః
బలవాం చ్ఛుభసంయుక్త శ్శుభదృష్టోఽపి తాదృశః 437

తా. పాపులతో గూడినవాడును పాపులచే చూడబడిన వాడును దుర్బలు డగును. శుభులతో గూడినవాడును శుభులచే చూడబడినవాడును బలవంతుడగును.

రవిభార్గవయోః కోణదశాయాం నిధనం పితుః
కుజచంద్రమసోః కోణదశాయాం జననీమృతిః 438

తా. రవిశుక్రుల త్రికోణన దశయందు తండ్రికిని, కుజచంద్రుల త్రికోణ దశయందు తల్లికిని మరణము కలుగును.

by CamScanner

కోణకోణదశాయాం వా పితు ర్భార్గవసూర్యయోః
కుజచంద్రమసో ర్మాతు రిత్యన్యే నిధనం జగుః 439

తా. శుక్రసూర్యులయొక్క (మొదటి) కోణమునకు కోణమైన (నవమకోణమగు) రాశిదశయందు తండ్రికిని, కుజచంద్రులయొక్క కోణమునకు కోణమైన రాశిదశ యందు తల్లికిని మరణము కలుగునని కొదరి మతము.

మేషరాశిదశాయా మిత్యన్యే ప్రోచుః పరే జగుః
జన్మరాశిదశాయాం వా మాతాపిత్రో ర్మృతింబుధా 440

తా. తల్లిదండ్రుల మరణము మేషరాశిదశయందు జరుగునని కొందరును, జన్మరాశి దశయందు జరుగునని మరికొందరును చెప్పిరి.

పాపైకదృష్టయో స్సూర్యశుక్రయోః కుజచంద్రయోః
మృతిః కోణదశాయాం వా పిత్రో ర్వాదశవత్సరే 441

తా. పాపులచేతనే చూడబడిన శుక్రసూర్యులయొక్కగాని కుజచంద్రులయొక్కగాని కోణదశయందైనను పండ్రెండవ వత్సరమందైనను తల్లిదండ్రుల మరణము కలుగును.

తృతీయే ఖలుతన్వాది భావానాం పాపయోగతః
పాపమాత్రేణ దృష్టే స్వా ద్రోగ శ్శూలదశా యది
యస్యా ద్బలీ తేషు తస్యాం కళత్రనిధనం భవేత్ 442

తా. తన్వాది భావములకు తృతీయమందు పాపులున్నను పాపమాత్రదృష్టియున్నను శూలదశ జరుగునప్పుడు రోగము కలుగును. ఆ పాపులలో బలవంతుడగు గ్రహముయొక్క దశయందు కళత్రమారకము కలుగును.

భ్రాత్రాదికారకాయేషు గ్రహాస్తిష్ఠంతి రాశిషు
తత్తత్కోణదశాయాం తు మృతి ర్వాదశవత్సరే 443

తా. భ్రాత్రాదికారకులున్నరాసుల కోణరాశిదశయందుగాని పండ్రెండవయేటగాని భ్రాత్రాదులకు మరణము కలుగును.

తృతయే ఖలుతన్వాది భావానాం పాపయోగతః
పాపదృష్టే ర్దుష్ట మృతి స్తేషాం నోచే చ్ఛుభాన్వయః 444

తా. తన్వాది భావములకు తృతీయమందు పాపులుండి శుభసంబంధము లేనిచో దుష్టమరణము కలుగును.

తృతీయే యది తన్వాది భావానాంసమతోఽస్వయః
శుభపాపగ్రహాణాం స్యాత్కించి త్కష్టేన తన్మృతిః 445

తా. తన్వాదిభావములకు తృతీయమందు సమసంఖ్యగల శుభపాపగ్రహము లున్నచో జాతకుడు మొదలైనవారికి కొంచెము కష్టముతో మరణము కలుగును.

రవ్యన్వయో రాజమూలా స్మృతిశ్చంద్రాన్వయోయది
క్షయరోగాస్మృతిర్లగ్నా న్ముఖభావే తృతీయకే 446

తా. లగ్నమునకు ద్వితీయమందుగాని తృతీయమందుగాని రవియున్నచో రాజమూలమునను, చంద్రుడున్నచో క్షయరోగమువల్లను మరణము కలుగును.

కుజాస్వయే చ బలవచ్ఛస్త్రదాహాదిభి ర్మృతిః
శనినా వాతరోగేణ భావబంధుషు యోజయేత్ 447

తా. లగ్నమునకు ద్వితీయమందుగాని, తృతీయమందుగాని కుజుడున్న, శస్త్ర ములు అగ్నిదాహము మొదలైనవానివల్ల బలవన్మరణమును, శనియున్న వాత రోగము వల్ల మృతియు కలగును. మరణవిషయమై ఇట్లే బంధ్వాదిభావములను విచారించవలెను.

నిధనం మందమాందిభ్యాం విషసర్ప జలాధిభిః
కేతోర్విషూచిరోగేణ గురుణా శోఫరోగతః
చంద్రమాందియుతే మృత్యుః పూగాన్నకబళాదిభిః 448

తా. లగ్నమునకు ద్వితీయమందుగాని తృతీయమందుగాని శనియు మాందియు నుండుటచే విషము సర్పము జలము మొదలగువానివల్లను, కేతు వుండుటచే విషూచి వల్లను, గురువుండుటచే నుబ్బురోగమువల్లను, చంద్రుడును మాందియు నుండుటచే పోకలు అన్నపుముద్దలు మొదలగునవి గొంతునబడుటవల్లను మరణము కలుగును.

లగ్నాత్తృతీయే శుక్ర శ్చే న్నిధనం మేహరోగతః
చంద్రాది పూర్వోక్తగ్రహైర్మిశ్రై ర్మిశ్రమృతింవదేత్ 449

తా. లగ్నమునకు తృతీయమందు శుక్రుడున్న మేహరోగమువల్ల మరణము కలుగును. వెనుక చెప్పిన చంద్రాది గ్రహములు సంకీర్ణముగా గలసి అచట నున్నచో సంకీర్ణ (అనేక రోగములు కలసిన) రోగములవల్ల మరణము కలుగును.

తృతీయాదౌ చ తన్వాదే స్తత్తదుక్తగ్రహాన్వయే
తత్తద్రోగేణ చంద్ర శ్చే దవశ్యం నిధనం భవేత్ 450

తా. లగ్నాదులకు తృతీయాదులందు ఆయాస్థానములందు చెప్పబడిన గ్రహము లున్నప్పుడు, అచట చంద్రుడుగూడ నున్నచో నాయా రోగములవల్ల తప్పక మరణము కలుగును.

శుభగ్రహై శ్శుభే దేశే నీచైః పాపైర్వనాదిషు
యోగేన గురుశుక్రాభ్యాం జ్ఞానా దజ్ఞానతః పరైః 451

తా. వెనుకచెప్పిన స్థానములందు శుభగ్రహములున్నచో పుణ్యభూములందును, నీచగ్రహములును పాపగ్రహములును నున్నచో నరణ్యాది భూములందును మరణము కలుగును. ఆ స్థానములందు గురుశుక్రులున్న తెలివితోడను, ఇతర గ్రహములున్న స్మృతి తప్పియు మరణించును.

లగ్నమధ్యే రాహుకేతుశనయః సంస్థితా యది
సంస్కర్తా నైవ పిత్రో స్స్యాత్పుత్రో నో చే చ్ఛుభాన్వయః 452

తా. లగ్నముయొక్క మధ్యభాగలందు రాహు కేతు శనులుండి శుభగ్రహసంబంధము లేకున్న జాతకుడు తన తల్లిదండ్రులకు దహనాది సంస్కారములు చేయువాడు కాడు.

పిత్రో ర్న పుత్రసంస్కర్తా యది తే పూర్వషట్కగాః
తే స్థితా వాన్యషట్కేఽపి తథా నోచే చ్ఛుభాన్వయః 453

తా. వెనుక చెప్పిన శనిరాహు కేతువులు పూర్వషట్కమందున్న యెడల జాతకుడు తన తల్లిదండ్రులకు దహనాది సంస్కారములు చేయువాడు కాడు. ఈ గ్రహము లుత్తరషట్కమునందున్నను శుభసంబంధము లేనియెడల నట్లే సంస్కారము చేయువాడు కాడు.

పుత్రస్థానే బుధక్షేత్రే మందక్షేత్రేఽథవా భవేత్
యోగశ్చే న్మందమాందిభ్యాం దత్తపుత్రస్తదీక్షనాత్ 454

తా. పుత్రస్థానము బుధక్షేత్రమైనను, శనిక్షేత్రమైనను, అచట శనిమాందులున్నను, లేక వారి దృష్టియున్నను, జాతకునకు దత్తపుత్రుడుండును.

పంచమే నవమే కేంద్రే గురుశుక్రబుధా యది
ఆయుర్దీర్ఘం ద్వితీలాభే స్యాయుర్మధ్యం భవేద్ధ్రువమ్ 455

తా. కేంద్రకోణములందు గురు శుక్ర బుధులున్నచో దీర్ఘాయుర్దాయమును, ద్వితీయ తృతీయ లాభస్థానములందున్నచో మధ్యమాయుర్దాయమును కలుగును.

షష్ఠాష్టమవ్యయే స్థేతే గురుశుక్రబుధా స్థితాః
మధ్యమాయుర్దినమేవ స్యా దే వాత్ర న సంశయః 456

తా. గురు శుక్ర బుధులు షష్ఠాష్టమవ్యయములందున్న యెడల మధ్యాయుర్దాయముగూడ నల్పాయుర్దాయ మగును.

భాగ్యాధిపేన సహితో వాహనాధిపతి ర్యది
షష్ఠాష్టమవ్యయేషు స్యా ద్దుష్టవాహనసంభవః 457

Scanned by CamScanner

తా. షష్టాష్టమవ్యయములందు వాహనాధిపతి భాగ్యాధిపతితో గలసియున్న యెడల దుష్టవాహనము కలుగును.

లగ్నేశ ధర్మ కర్మేశా ఏకభావే స్థితా యది
యజ్ఞలాభో బ్రాహ్మణ స్యాద్రాజా సామ్రాజ్యలాభవాన్ 458

వాణిజ్యలాభో వైశ్య శ్చే చ్ఛూద్రస్తు కృషిలాభవాన్
ఏవం జాత్యనుసారేణ ఫలం వక్తవ్య మేవహి 459

తా. లగ్నభాగ్య రాజ్యాధిపతులొక్క భావమునందున్నచో బ్రాహ్మణునకు యజ్ఞ లాభమును, క్షత్రియునకు సామ్రాజ్య లాభమును, వైశ్యునకు వర్తకలాభమును, శూద్రు నకు వ్యవసాయ లాభమును కలుగును.

యస్తు గ్రహోధర్మకర్మ భావయో స్సంస్థితో భవేత్
స్వదశాయాం శుభఫలం దద్యా త్కేతుం వినాహిసః 460

తా. కేతువు కాక మిగిలినవానిలో భాగ్యరాజ్యభావము లందున్న గ్రహము స్వదశయందు శుభఫలము నిచ్చును.

షష్టాష్టమవ్యయేశానాం మధ్యేయో బలవాన్ భవేత్
మారకాధిపసంబంధే స హి నిర్యాణకారకః 461

తా. షష్టాష్టమవ్యయాధిపతులలో బలవంతుడైన గ్రహమునకు మారక గ్రహ సంబంధము కలిగిన నా గ్రహము మారకము చేయును.

షష్ఠరంధ్రవ్యయేశస్థద్రేక్కాణాంశగృహాధిపాః
శుభసంబంధరాహిత్యే స్వదశాసు హి భాధకాః 462

తా. షష్టాష్టమవ్యయాధిపతులున్న ద్రేక్కాణాంశరాశ్యధి పతులకు శుభసంబం ధము లేనియెడల మారకులగుదురు.

లగ్నాష్టమాధిపౌ కేంద్రే త్రికోణేషు వ్యవస్థితౌ
తేషు కర్మణి ధర్మే వా నూపం దీర్ఘం స జీవతి 463

తా. లగ్నాష్టమాధిపతులు రాజ్యమందుగాని భాగ్యమందుగాని ఉన్నయెడల దీర్ఘాయుర్దాయము కలుగును.

యస్య కస్యాపి గ్రహస్య కర్మలాభధనాధిపైః
చతుర్థనవమేశాభ్యా మన్వయా ద్భూపతి ర్భవేత్ 464

తా. ఏ గ్రహముకైనను ధన రాజ్య లాభాధిపతులతోగాని, వాహన భాగ్యాధిపతు లతోగాని, యోగము కలిగిన జాతకుడు భూపతి యగును.

వివాహోపనయోస్యాతాం లగ్నేశస్య శనీక్షణాత్
విలంబా త్సూర్యకుజయో ర్వీక్షణా న్మధ్యమేవ చ 465

తా. లగ్నాధిపతికి శనివీక్షణమున్నచో నాలస్యముగను, రవి కుజుల వీక్షణ మున్నచో మధ్యకాలమందును వివాహోపనయనములు జరుగును.

ద్వితీయ సప్తమేశాభ్యాం దశావాధస్య యోగతః
వివాహోపనయౌ స్యాతాం బలాత్తత్తద్విపాకయోః 466

తా. దశానాధుడు ద్వితీయ సప్తమాధిపతులతో గలసినపుడు వారివారి యంతర్దశ లందు తప్పక వివామోపనయనములు జరుగును.

వ్యయే బహుగ్రహోపేతే వ్యయే శే ధనలాభయోః
స్థితే ప్రతాపయుక్తశ్చ ధనవాహనవాన్ భవేత్
లగ్నాధిపే వ్యయగతే భాగ్యహీనో భవేన్నరః 467

తా. వ్యయమందు బహుగ్రహము లున్నప్పుడును, వ్యయాధిపతి ధనలాభము లందున్నప్పుడును, జాతకుడు ప్రతాపము గలవాడును, ధనవాహన లాభములు గలవాడును నగును. లగ్నాధిపతి వ్యయమందున్నచో భాగ్యహీను డగును.

వృషే మేషే కర్కటకే చంద్రస్య బల ముచ్యతే
చంద్రస్య బలమేవం స్యాచ్ఛుభా శుభగ్రహాన్వయాత్ 468

తా. చంద్రుడు మేషమందును వృషభమందును కర్కటమందును శుభాశుభులతో గలసియున్నప్పుడతని బలము ముందు చెప్పబడుచున్నది.

ధననాధేన యుక్తస్య దశాయాం ధన ముచ్యతే
యుక్తభావాధిపస్య స్యా దుచ్చే కారకయోగతః 469

తా. ధనాధిపతితో గూడిన చంద్రుని దశయందును, చంద్రుడున్న భావాధిపతి యొక్క ఉచ్చయందు ధనకారకుడున్న వాని దశయందును ధనము కలుగును.

లగ్నాధిపేన సంబంధా ద్రాజయోగ ఇతిస్మృతః 470

తా. చంద్రునకు లగ్నాధిపతితో సంబంధము కలిగిన రాజయోగము కలుగును.

బలహీనా వపి తులాకోదండౌ తద్గతౌ యది
శుభదౌ కుంభరాశి శ్చే ద్బలవత్వేఽపి కష్టదౌ 471

తా. లగ్నాధిపచంద్రులు బలహీనులైనను తులా ధనూరాసులందున్నచో శుభ ఫలములనుగుదురు. వారు బలవంతులైనను కుంభరాశియందునున్నచో కష్టపదులగుదురు.

Scanned by CamScanner

రంధ్రేశాభ్యా మపి గురుశుక్రాభ్యా మన్వయో యది
యస్య కస్యాపి భావస్య శుభదా తద్దశా భవేత్ 472

తా. అష్టమాధిపత్యము నొందిను గురుశుక్రులే భావమందుందురో ఆ భావమునకు వారిదశ శుభప్రదమగును.

భాగ్యే భాగ్యాధిపః కేంద్రే పంచమే వా యది స్థితః
భాగ్యం వదే చ్ఛుభో నాన్యో బలీభాగ్యే యది స్థితః 473

తా. భాగ్యాధిపతి శుభుడై భాగ్యమందుగాని, కేంద్రములందుగాని, పంచమమందుగాని ఉన్నయెడల ఐశ్వర్యము కలుగును. బలవంతుడగు పాపు డా భాగ్యమందున్నచో భాగ్యముండదు.

గురుక్షేత్రం చతుర్థం చే త్సోఽపి తత్ర స్థితో యది
భూషావస్త్రసుగంధాది వాహనం లభతే నరః 474

తా. చతుర్థము గురుక్షేత్రమై యచట నా గురువున్నచో జాతకుడు అలంకారములు వస్త్రములు సుగంధ ద్రవ్యములు వాహనము మొదలగు వానిని పొందును.

చతుర్థనాథో జీవస్స్యా న్నవమే భర్తృత స్సుఖం,
తృతీయే సుఖ మాప్నోతి షష్ఠే హికలహోభవేత్ 475

తా. బృహస్పతి చతుర్థాధిపతియై భాగ్యమందు గాని తృతీయమందుగాని ఉన్న యెడల యజమానునివల్ల సుఖము కలుగును, షష్ఠమందున్నచో కలహము కలుగును.

పితృస్థానగతే జీవే తదీశే కేంద్రసంస్థితే
లగ్నేశే బలసంయుక్తే బహుభాగ్యం లభే న్నరః 476

తా. బృహస్పతి భాగ్యమందుండి, ఆ భాగ్యాధిపతి కేంద్రమందుండి, లగ్నాధిపతి బలవంతుడైనచో జాతకుడు ఎక్కువ భాగ్యమును పొందును.

భాగ్యేశుభే వా నాథే వా పాప శ్చే త్తత్ర దుర్భగః
పితృమాతృగురుస్వామి పుత్రదారాది భాగ్యవాన్ 477

తా. భాగ్యమందు భాగ్యాధిపతిగాని శుభుడుగాని ఉన్న యెడల తల్లి తండ్రి గురువు యజమానుడు పుత్రుడు భార్య మొదలగువారివల్ల సౌఖ్యము కలవాడగును. ఆ భాగ్యమందు పాపుడున్న దౌర్భాగ్యము నొందును.

లాభే భాగ్యాధిపే భాగ్యే భార్గవేన సమన్వితః
లగ్న కేంద్రేస్థితే జీవే పితృభాగ్యం ప్రచక్షతే 478

తా. భాగ్యాధిపతి లాభమందును, శుక్రుడు భాగ్యమందును, బృహస్పతి లగ్న కేంద్రమందును నున్నచో పితృభాగ్యము కలుగును.

Scanned by CamScanner

భాగ్యే భౌమే స్థితే కేతౌ ద్వితీయే సంస్థితే యది
భాగ్యాధిపే తృతీయ చ పితు ర్నిధన ముచ్యతే 479

తా. భాగ్యమందు కుజుడును, ద్వితీయమందు కేతువును,తృతీయమందు భాగ్యా ధిపతియు నున్నచో తండ్రిమరణించును.

పరమోచ్చగతే భాగ్యనాధే గురుసమన్వితే
లగ్నాచ్చతుర్థగే శుక్రే దీర్ఘం జీవతి తత్పితా 480

తా. భాగ్యాధిపతి పరమోచ్చను పొంది గురునితో గూడియుండ, లగ్నమునకు చతుర్థమందు శుక్రుడున్నచో నా జాతకుని తండ్రి దీర్ఘకాలము జీవించును.

కేంద్రభావే స్థితే భాగ్యనాధే గురుసమన్వితే
వాహనాధిప సంబంధే రాజతుల్యో భవేన్నరః 481

తా. భాగ్యాధిపతి గురువుతోగూడి కేంద్రస్థానమందుండగా వాహనాధిపతి సంబంధము కలిగినచో జాతకుడు రాజతుల్యుడగును.

కర్మస్థానగతే భాగ్యనాధే కర్మేశసంయుతే
కర్మిష్ఠో ధనసంపన్నః కీర్తిమా న్పితృమాంశ్చసః 482

తా. భాగ్యాధిపతి రాజ్యాధిపతితో రాజ్యమందు కలిసియున్నచో జాతకుడు కర్మిష్ఠుడును ధనసంపన్నుడును కీర్తిమంతుడును దీర్ఘాయుర్దాయము గల తండ్రి గలవాడును నగును.

సౌమ్యోవా యదివాక్రూర స్స్యాచ్చేదేకాదశేగ్రహః
లాభవా న్బలవత్సౌమ్యసంబంధే సర్వలాభవాన్ 483

తా. ఏకాదశమునందున్న గ్రహము శుభుడైనను పాపుడైనను లాభము నిచ్చును. ఆ గ్రహమునకు బలవంతుడగు శుభుని సంబంధము కలిగిన సమస్త లాభముల నిచ్చును.

లభే ద్గోదావరీస్నానం రవౌ కర్మణిసంస్థితే
రవిపుత్రే స్థితే తత్ర సన్యాసో నాత్ర సంశయః 484

తా. కర్మస్థానమందు సూర్యుడున్న గోదావరీస్నానమును, శనియున్న సన్యాసమును తప్పక కలుగును.

మానే శుక్రే గురుయుతే లగ్ననాధే బలాన్వితే
స్వోచ్చే భానుసుతే చ స్యాద్ధ్యానవాన్ కర్మవాన్నరః 485

తా. దశమమందు శుక్రుడు గురునితో గూడియుండి లగ్నాధిపతి బలవంతుడై యుండి, శని స్వోచ్చను పొందియున్న జాతకుడు దైవభక్తిగలవాడును, యాగాదికర్మలు చేయువాడును నగును.

యదికేంద్రే త్రికోణే వా కర్మనాధ స్థి్నతో యది
గురుసంబంధయుక్త శ్చే త్స కర్మనిరతో భవేత్ 486

తా. దశమాధిపతి కేంద్రకోణములందుండి గురునితో సంబంధించెనేని జాతకుడు యజ్ఞయాగాదికర్మలం దాసక్తిగల వాడగును.

లాభనాధే కర్మగతే కర్మేశే లాభసంస్థితే
శుక్రేందు గురుసంబంధే కీర్తిమాన్ పురుషోభవేత్ 487

తా. లాభాధిపతి కర్మస్థానమందును, కర్మస్థానాధిపతి లాభస్థానమందును శుక్ర గురు చంద్రులతో సంబంధించెనేని జాతకుడు కీర్తిమంతుడగును.

లాభేశే ధనగే కేంద్రే ధనేశే లాభగే గురౌ
బహులాభో భవే న్నృణా మితిశాస్త్రవిదాం మతమ్ 488

తా. లాభాధిపతి ధనమందును, ధనాధిపతి లాభమందును, గురువు కేంద్ర మందును నున్నచో జాతకుడు విస్తారము లాభము గలవాడగును.

లాభస్థితే లాభనాధే గురుశుక్రేందుసంయుతే
ధనధాన్యయుత శ్శ్రీమాన్ రత్నాభరణవాన్ భవేత్ 489

తా. లాభాధిపతి లాభమందు చంద్రగురుశుక్రులతో సంబంధించెనేని జాతకుడు ధనధాన్యములు సంపదలు రత్నాభరణములు గలవాడగును.

లాభే వ్యయే స్థితే సూర్యేమందే కుజసమన్వితే
తదీశే నీచరాశిస్థే జాతస్తునరకే పతేత్ 490

తా. రవి ఏకాదశమందుగాని ద్వాదశమందుగాని ఉండి, శని కుజునితో గూడి యుండి, ఆ లాభ వ్యయస్థానాధిపతులు నీచయందున్నచో జాతకుడు నరకమును పొందును.

వ్యయే గురౌ శుభై ర్దృష్టే తదీశే స్వోచ్చసంస్థితే
వేదవేదాంగతత్వజ్ఞ స్స నరో మోక్ష మాప్నుయాత్ 491

తా. గురుడు ద్వాదశమందుండి శుభులచే చూడబడుచుండ, వ్యయాధిపతి స్వోచ్చస్థానమును పొందెనేని ఆ జాతకుడు వేదవేదాంగ తత్వవేత్తయు మోక్షము నొందు వాడును నగును.

వ్యయే స్థితే రవౌ మందే భౌమ సంబంధసంయుతే
అధర్మ హేతవే నృణాం బహుద్రవ్యవ్యయో భవేత్ 492

తా. సూర్యుడు వ్యయస్థానమునందుండి, కుజునితో శని సంబంధించియున్న అధర్మ మూలకములగు కార్యములకై బహుధనము వ్యయమగును.

వ్యయనాధేన సంయోగే నవమ స్యాధిపే సతి
శుభే వా శుభదృష్టే వా ధర్మమూలా ద్ధనవ్యయః 493

తా. నవమాధిపతి శుభుడైనను శుభదృష్టుడైనను వ్యయాధిపతితో గలిసయున్న ధర్మమూలకముగా ధనవ్యయ మగును.

శుభమధ్యే వ్యయేవ శ్చే త్స్వర్గలోకం వ్రజే న్నరః
పాపమధ్యే తదీశ శ్చే న్నరకం ప్రాప్నుయా ద్ధ్రువమ్ 494

తా. వ్యయాధిపతి శుభులమధ్యనున్న స్వర్గలోకమును, పాపులమధ్యనున్న నరక మును పొందును.

బలవచ్ఛుభసంబద్ధో వ్యయేశ స్తత్ర సంస్థితః
డోలాశయ్యాదివిభవై స్స నర స్సుక మాప్నుయాత్ 495

తా. వ్యయాధిపతి బలవంతులగు శుభులతోగూడి వ్యయమందున్నచో డోలికలు హంసతూలికాతల్పములు మొదలైన వైభవములతో సుఖము నొందును.

ద్వాదశే బలవత్సౌమ్యసంబంధీ చే ద్గ్రహ స్థి స్సతః
కించి త్తదితరం క్రూర ఇతి పాపస్య చింతనమ్ 496

తా. ద్వాదశమందు బలవంతులగు శుభులతోగూడి గ్రహమున్నచో వెనుక చెప్పిన సుఖము కొంచెముగ నుండును. ఆ గ్రహము పాపులతో గూడియున్న కష్టము కలుగును. ఈ విధముగా పాపగ్రహముల ఫలవిచారణ చేయవలెను.

చంద్రే కుజే వా షష్టస్థే మాతృస్థానస్థితే గ్రహే
మాతుః పరస్య నీచస్య సంగమ స్స్యాత్తమోగ్రహే 497

తా. కుజచంద్రులు షష్ఠమందుండగా మాతృస్థానము పాపగ్రహాక్రాంతమైనచో తల్లికి పరపురుష సంగమము కలుగును. ఆ మాతృస్థానమందు తమోగ్రహములున్న నీచునితో సంగమము కలుగును.

శనౌ శుక్రేణ వైశ్యేన సంబంధే క్షత్రసంగమః
సూర్యే బ్రాహ్మణసంగ స్స్యాద్గురౌ శుక్రే చతుర్థగే
యోగకృ ద్బలవత్సౌమ్య సంబంధేన సహోచ్యతే 498

తా. ఆచతుర్థమందు శనియున్న వైశ్యునితోను, శుక్రుడున్న క్షత్రియునితోను, సూర్యుడున్న బ్రాహ్మణునితోను, తల్లికి సంగమము కలుగును. గురుడుగాని శుక్రుడు గాని చతుర్థమందుండి బలవంతులగు శుభులతో సంబంధించినవారు యోగకారకు లగుదురు.

షష్ఠే చంద్రే కుజే మాతృస్థానే స్యాద్గ్రహవద్గుణాః 499

తా. షష్ఠమందు చంద్రుడును, చతుర్థమందు కుజుడును నున్నచో నాయా గ్రహములనుబట్టి తల్లికి గుణముండును.

కుటుంబదారరంధ్రాధినాథశుక్రా స్తనౌ స్థితౌ
సపాపాశ్చే త్పరస్త్రీషు సక్తో భాగ్యే స్థితాః పితా 500

తా. ద్వితీయసప్తమాష్టమాధిపతులును శుక్రుడును పాపులతోగూడి లగ్నమందున్న జాతకుడు పరవనితాసక్తుడగును. వారు పితృస్థానమం దావిధముగా నున్న జాతకునితండ్రి పరస్త్రీ లోలుడగును.

కళత్రషష్ఠనేతారౌ కుటుంబే యది సంస్థితౌ
పరస్త్రీ సక్తచేతాశ్చ జాతో భవతి నిశ్చితః 501

తా. షష్ఠసప్తమాధిపతులు కుటుంబమందున్నచో జాతకుడు పరస్త్రీసక్తుడగును.

పితృమాత్రేశదేహేశా శ్శనిభౌమయుతా యది
శుభసంబంధరాహిత్యే పరజాతో భవేన్నరః 502

తా. లగ్నచతుర్థ నవమాధిపతులు శన్యంగారకులతోగలసి శుభులతో సంబంధించకుండిన జాతకుడు జారునివలన పుట్టిన వాడగును.

ఆయుర్దేహాధిపౌ శత్రునాథమంగళసంయుతౌ
బలహీనౌ భవేతాం చే ద్బుధో మరణ మాదిశేత్ 503

తా. లగ్నాష్టమాధిపతులు షష్ఠాధిపతితోను కుజునితోను గలసి బలహీనులైనచో మరణము కలుగును.

వాహనాధిపతి శ్చంద్రో దేహాధిపతిసంయుతః
దేహస్థితో యది బలీ శ్వేతాశ్వం లభతే నరః 504

తా. వాహనాధిపతియు చంద్రుడును దేహాధిపతితోగూడి దేహమందుండి బలవంతుడైనచో శ్వేతాశ్వమును పొందును.

కేంద్రత్రికోణపతయో విశేషఫలదాయకాః
చతుర్థభాగ్యరాజ్యేశా స్తనుచంద్రతదీశ్వరాః
సంబంధో యోగమాత్రేణ నిధనాంతసుయోగకృత్ 505

తా. కేంద్రత్రికోణాధిపతులు విశేషముగా ఫలమునిత్తురు. చతుర్థభాగ్య రాజ్యాధిపతులును, తనుస్థానము చంద్రుడు తనుస్థానాధిపతి వీరును కలిసినంత మాత్రము చేతనే ఆ మరణాంతము మంచి యోగము నిచ్చువారగుదురు.

అథోచ్యతే దశానాం తు విధిభేదః క్రమా దిహ
ఓజరాశౌ విలగ్నే తు త మారభ్య దశాం నయేత్ 506

తా. ఇకముందు దశలయొక్క విధిక్రమమును చెప్పుచున్నాడు. జన్మలగ్నము ఓజరాశియైనచో దానినుండి ప్రారంభించి దశను నడుపవలెను.

యుగ్మే లగ్నే త దాదర్శరాశి మారభ్య వైదశా
యో రాశి స్సమ్ముఖో యస్య స తస్యాదర్శ ఉచ్యతే 507

తా. లగ్నము సమరాశియైనపుడు దాని యాదర్శరాశి మొదలుకొని దశను నడుపవలెను. ఏరాశి కేరాశి అభిముఖముగా నుండునో అది దానికి ఆదర్శరాశి యగును.

అన్యోన్యసమ్ముఖౌ మేషవృశ్చికౌ గోతులాధరౌ
నృయుక్కన్యే ధనుర్మీనౌ సమ్ముఖౌ ఘటకర్కటౌ
తథైవ సింహమకరౌ సమ్ముఖౌ విది నిశ్చయః 508

తా. మేషవృశ్చికములును, వృషభతులలును, మిథునకన్యలును, ధనుర్మీనములును, కర్కటకుంభములును, సింహ మకరములును సమ్ముఖరాసులగుదురు.

చరస్థిరోభయానాం హి సప్తాష్టనవవత్సరాః
క్రమాత్థి స్నరదశాయాం వై జ్ఞాతవ్యాస్తత్వకోవిద్రైః 509

తా. స్థిరరాశిదశయందు క్రమముగా చరస్థిరద్విస్వభావరాసులకు ఏడు ఎనిమిది తొమ్మిది సంవత్సరములు దశాపరిమాణమగును.

రాశీనాం క్రమతో జ్ఞేయా నిత్యం స్థిరదశావిధౌ
నేయా బ్రహ్మాణ మారభ్య చైషా స్థిరదశా సదా 510

తా. స్థిరరాశిదశను ఎల్లప్పుడును బ్రహ్మగ్రహము మొదలుకొని నడుపవలెను. ఇదియే స్థిరరాశి దశాక్రమము.

అథోచ్యతే గ్రహాణాం చ రాశీనాం బలనిర్ణయః 511

తా. ఇకముందు రాసులకును గ్రహములకును బలనిర్ణయము చెప్పబడుచున్నది.

గ్రహయోగస్తు రాశీనాం గ్రహాణాం చాదిమం బలం
సామ్యే బహుగ్రహై ర్యోగః తత్సమత్వేతు తుంగగైః
స్వర క్షమిత్ర స్వత్రికోణ సంస్థితై ర్యోగ ఉచ్యతే 512

తా. గ్రహములు కలిసియుండుటయే రాసులకును గ్రహములకును మొదటి బలము గ్రహములకు బలసామ్యముకలిగినపుడు అనేక గ్రహములవల్లను, బలసమత్వము కలిగినపుడు ఉచ్చగ్రహముల వల్లను, స్వక్షేత్ర మిత్రక్షేత్ర స్వత్రికోణములందున్న గ్రహములవల్లను బలయోగమును చెప్పవలెను.

తద్గ్రహై ర్యోగసామ్యేతు జ్ఞేయం నైసర్గికం బలమ్ 513

తా. ఆయాగ్రహములకు యోగసామ్యము కలిగినపుడు వానినైసర్గిక బలమును నిరూపించుకొనవలెను.

తచ్చ 'మందావనీసూనుశశాం' కేత్యాది నిశ్చితమ్
గ్రహయోగవిహీనానాం రాశీనాం స్వామినాం బలమ్
జ్ఞేయం తచ్చ బలం స్వామి సంబంధో వాపి తద్గతః 514

తా. గ్రహయోగములేని రాసులకును తదధిపతులకును గల ఆ నైసర్గిక బలమును-

'మందావనీ సూను శశాంక పుత్ర వాగీశ శుక్రేందు
దివాకరాణాం
ఏకోత్తరం రూపమగైర్విభక్తం నైసర్గికం వీర్యముదాహరంతి'

అను శ్లోకమును బట్టి శని, కుజ, బుధ శుక్ర చంద్ర సూర్యుల కళాబలక్రమము ననుసరించి నిర్ణయించవలెను. ఆ బలము ఆయా యధిపతులుతోటి సంబంధమని గాని ఆయా రాసులందలి స్థితియనిగాని తెలియవలెను.

గ్రహయోగస్వాద్యబలం ద్వితీయం తుంగజం బలమ్
నిసర్గజం తృతీయం స్యాచ్చతుర్థం త్వాశ్రయోద్భవమ్ 515

తా. గ్రహములతోటి సంబంధమువల్ల కలిగినది మొదటి బలము. ఉచ్చస్థితి వల్ల కలిగనది రెండవది. నైసర్గికబలము మూడవది. స్థితివల్ల కలిగిన బలము నాల్గవది.

తచ్చ జ్ఞేయం చరాదీనా ముత్తరోత్తరజం బలమ్
ప్రకారాంతరతోఽ ప్యన్య ద్బలం జ్ఞేయం చతుర్విధమ్ 516

తా. ఆ బలము చరాదిరాసులకు ఒకదానికంటె ఇంకొకటి యెక్కువగా నుండును. ఇంకొకరీతిగా నాలుగువిధములైన బలముగూడ కలదు.

ప్రాతివేశిక మాద్యం స్యా ద్బలం తద్విధి రేష హిః
స్త్రీరాశౌ పురుషా ధీశ పుర్షరాశ్నే స్త్రీభనాయకః
యదివర్తేత తన్నామ బలంతు ప్రాతివేశికమ్ 517

తా. ప్రాతివేశికము మొదటిబలము. దాని విధానమును చెప్పుచున్నాడు. స్త్రీ రాశియందు పురుష రాశ్యధిపతియు పురుషరాశియందు స్త్రీ రాశ్యధిపతియు నుండె నేని ఆది ప్రాతివేశిక బలమనబడును.

గురుజ్ఞ స్వామి యోగస్తు ద్వితీయం బలమూహితం
స్వాధిపత్యబలం గ్రాహ్యం రాశీనాం తు తృతీయకం 518

తా. గురువు బుధుడు రాశ్యధిపతి-వీరి యోగము ద్వితీయబలమగును. ఆది పత్యములవల్ల వచ్చిన బలము తృతీయ బలమగును.

చతుర్థం పారదౌర్బల్యం స్వామినోయచ్చతద్బలం
పరతో దుర్బలత్వా ద్వై పారదౌర్బల్య ముచ్యతే 519

తా. అధిపతియొక్క పారదౌర్బల్యము నాలుగవది ఇతర గ్రహముకంటె దుర్బలత్వము కలిగిన నవి పారదౌర్బల్యమని చెప్పబడును.

యద్రాశీశః కారకాత్తు కంటకాదిషు సంస్థితః
పూర్ణం మధ్యం తథాల్పం చ బలం తస్య తు త ద్భవేత్ 520

తా. రాశ్యధిపతి కేంద్రాదులం దుండుటబట్టి అతని బలము పూర్ణము మధ్యము అల్పము అని మూడువిధము లగుచున్నది. అనగా కేంద్రమందున్న పూర్ణమును, ఫణపరమందున్న మధ్యమును, ఆపోక్లీబమునందున్న అల్పమును అనిభావము.

పురుషర్షే ప్రజాతస్య లగ్నసప్తమయోర్వ్యయోః
యత్తు ముఖ్యబలం జ్ఞాతం తదారభ్యైవ సా దశా
రుద్రశూలాశ్రయాంతౌ హి నేయా నిర్యాణకారికా. 521

తా. పురుషరాశియందు పుట్టినవానికి లగ్నసప్తమములో నేది ముఖ్యబలము కలదో ఆ రాశిదశ మొదలుకొని రుద్రశూల రాశిదశ నిర్యాణము కలుగజేయును.

ఉక్తా మృతిః జాతకస్య పిత్రాదే ర్మృతి రుచ్యతే
లగ్నసప్తమయో ర్యస్తు బలవా న్రాశిరిష్యతే 522

తా. జాతకుని నిర్యాణము చెప్పబడినది. ఇకముందు వాని పిత్రాదుల మృతి చెప్పబడుచున్నది. ఈ విషయమున లగ్న సప్తమములలో బలవత్తరమైన రాశి గ్రహింప బడుచున్నది.

తస్య ప్రకృతిచక్రేణ యో రాశి ర్నవమో భవేత్
త మారభ్య దశాం నీత్వా ప్రకృతి చక్రవశేన వై
శూలాశ్రయే మారకస్య రాశౌ పితృమృతిం వదేత్ 523

తా. ప్రకృతి చక్రము ననుసరించి లగ్నసప్తమములలో బలవత్తరమైన రాశికి నవమము మొదలుకొని ప్రకృతి చక్రమునుబట్టి దశలనుగట్టి మారక సంబంధము గలిగిన శూలరాశి దశయందు పితృమారకమును జెప్పవలెను. ఓజరాసులకు క్రమ ముగను, యుగ్మరాసులకు వ్యుత్క్రమముగను దశాగణనము చేయుట ప్రకృతిచక్ర మనబడును.

తద్వ చ్చతుర్థ మారభ్య దశాం మాతృమృతౌ నయేత్
తృతీయరాశి మారభ్య దశాం భ్రాతృమృతౌ నయేత్ 524

తా. వెనుకటిరీతినే చతుర్థము మొదలుకొని మాతృమృతి విషయమున దశను నడుపవలెను. అట్లే తృతీయము మొదలుకొని భ్రాతృమారకదశను నడుపవలెను.

పంచమాచ్చ దశాం నీత్వా భగినీపుత్రయో ర్మృతిం
ఏకాదశా ద్దశాం నీత్వా జ్యేష్ఠభ్రాతృమృతిం వదేత్ 525

తా. వెనుకటి రీతినే పంచమమునుండి దశను నడపి సోదరీలయొక్కయు పుత్రులయొక్కయు మారకమును, ఏకాదశమునుండి దశను నడపి జ్యేష్ఠ భ్రాతృ మారకమును చెప్పవలెను.

పితృవ త్పితృవర్గస్య మాతృవర్గస్య మాతృవత్
తత్తన్మారక శూలాంతం దశాం నీత్వా మృతిం వదేత్ 526

పుంరాశౌ తుప్రజాతానాం బ్రహ్మణస్తుదశాంనయేత్
తద్విధానప్రకారోఽయం స్ఫుట మత్ర ప్రదృశ్యతే 527

తా. తండ్రికివలె తండ్రిసంబంధులకును తల్లికివలె తల్లిసంబంధులకును, ఆయా మారకగ్రహముల శూల దశాంతమువరకు దశలను నడపి వారివారి మరణములను చెప్పవలెను. ఆ దశను నడుపువిధాన మిచట ప్రదర్శింపబడుచున్నది.

పశ్చా ద్విషమరాశిస్థో బ్రహ్మణో యో గ్రహోఽభవత్
పార్ష్ణిగ్రహ స్స విజ్ఞేయః సహి దాసః ప్రకీర్తితః
ఆద్యా బ్రాహ్మణ మారభ్య దశా దాసాంతవత్సరా 528

తా. బ్రహ్మగ్రహమునకు వెనుక విషమరాశియందుండు గ్రహము పార్ష్ణిగ్రహ మనబడును. అదియే దాసగ్రహము. బ్రహ్మ మొదలుకొని దాసగ్రహాంతము వరకు లెక్కింపగా వచ్చిన సంవత్సరముల సంఖ్యయే ఆ మొదటి దశాపరిమాణమగును.

ద్వితీయం రాశి మారభ్య ద్వితీయా తు దశా భవేత్
తృతీయం రాశి మారభ్య తృతీయా చ దశా భవేత్ 529

తా. బ్రహ్మగ్రహమునకు ద్వితీయరాశి మొదలుకొని దాసగ్రహాంతరాశి వరకు లెక్కింపగా వచ్చిన వత్సరసంఖ్య ద్వితీయ దశాపరిమితియు, అట్లే తృతీయరాశి మొదలుకొని గణించగా వచ్చిన సంఖ్య తృతీయ దశాపరిమాణమును నగును.

ఏవం చతుర్థ రాశ్యాదిరాశీ నారభ్య వైదశాః
నేయా స్సర్వా అపి దశాజ్ఞేయా దాసాంతవత్సరాః
సర్వాశ్చోదయచక్రస్య వశాదేవ దశా స్సదా 530

తా. వెనుకటి రీతిగానే చతుర్థరాశి మొదలగు రాసులదదశల నన్నిటిని నడుపవలెను. దశలన్నియు దాసగ్రహాంతమువరకు లెక్కించగా వచ్చుసంవత్సరములే

పరిమాణముగా గలవని తెలియవలెను. ఈ దశలనన్నిటిని ఉదయ చక్రమునుబట్టియే గణించవలెను.

ఫలం చతుష్ప్రకారైస్తు జానీదా దత్ర కోవిదః
పాపదృగ్యోగతస్తుంగ్రహ గతస్తథా
స్వక్షేత్రగ్రహదృగ్యో న్నిచృగ్యోగతోఽపిచ 531

తా. పాపగ్రహ దృగ్యోగములనుబట్టియు, ఉచ్చగ్రహదృగ్యోగములనుబట్టియు, స్వక్షేత్రమందలి గ్రహముయొక్క దృగ్యోగములనుబట్టియు, నీచగ్రహదృగ్యోగములను బట్టియు, ఫలము నాలుగువిధములుగా నుండునని తెలియవలెను.

నేతవ్యా సా చరదశా లగ్నాదేవ పదక్రమాత్
పదక్రమో నామ చరే లగ్నే ప్రకృతి చక్రతః 532

తా. పదక్రమమునుబట్టి చరరాశిదశ లగ్నమునుండిచే నడుపవలెను. పదక్రమ మనగా లగ్నము చరరాశియైనపుడు ప్రకృతి చక్రమునుబట్టి గణించగావచ్చినదని తెలియవలెను.

దశానేయా క్రమేణైవ షష్ఠషష్ఠక్రమా త్థిరే
ద్వంద్వే కేంద్రక్రమేణైవ దశాయాం హి పదక్రమః 533

తా. స్థిరరాశి లగ్నమైనపుడు మొదటిదశ ఆస్థిరమునకు షష్ఠరాశిదశయు రెండ వది ఆ షష్ఠరాశికి షష్ఠరాశియు ఇత్యాది క్రమమున దశలను నడుపవలెను. ద్వి స్వభావము లగ్నమైనపుడు కేంద్రపణ పరాదిక్రమమున పైవిధముగా దశలను నడుపవలెను. దశావిషయములో నిదియే పదక్రమము.

ఓజయుగ్మక్రమా ద్వర్షగణనం చారత లక్షితం
స్వామిప్రభృతిరాశ్యంతా గణనీయాస్తు వత్సరా 534

తా. ఈ శాస్త్రమందు ఓజయుగ్మరాసుల క్రమమునుబట్టి దశాసంవత్సరము లను గణించవలెను. లగ్నాధిపతికి లగ్నమెన్నవస్థానమందుండునో ఆ లగ్నదశ కన్న సంవత్సరముల పరిమాణముమగును.

తా. దశావిషయములో శుభరాశియైన శుభమును, పాపరాశియైన అశుభమును కలుగును. అధిపతి ఉచ్చగ్రహము శుభగ్రహము వీనితోగూడిన రాశిదశ మిక్కిలి శుభము నిచ్చును.

పాపరాశౌ కష్టఫలం పాపనీచాదిభి ర్యుతే
అతీవకష్టం తు ఫలం తత్తద్రాశివశాద్భవేత్ 537

తా. పాపగ్రహరాశిదశ కష్టము నిచ్చును. ఆ పాపగ్రహరాశి పాపగ్రహ నీచ గ్రహాదులతో గూడియుండిన మిక్కిలి కష్టము కలుగును. కనుక ఫలము ఆయా రాసులనుబట్టి కలుగునని తెలియవలెను.

వృశ్చికస్య దశాయాస్తు కేతు మారభ్య వత్సరాః
తద్దశాయాః కష్టతరం ఫలం భవతి తాదృశమ్ 538

తా. వృశ్చికరాశి దశావత్సరములకు కేతువునుండి లెక్కించవలెను. ఆ వృశ్చిక రాశి దశకు (పాపగ్రహరాశికి) తగిన కష్టతరమైన ఫలము కలుగును.

ఫలం హిమకరస్యాపి దశారంభావసానయోః
మకరే రాహుయుక్తే తు ఫలం కష్టతరం భవేత్
తస్మి న్రాశౌ రాహుయోగే రాజా సర్వస్వహారకః 539

తా. చంద్రదశయొక్క ఆద్యంతములందును కష్టపలము కలుగును. మకరమందు రాహువున్న యెడల ఆ మకరరాశి దశ మిక్కిలి కష్టప్రద మగుటయేకాక జాతకుని సర్వస్వమును రాజాధీన మగును.

దశారాశే ర్ద్వాదశే తు చంద్ర శుక్రౌ యది స్థితౌ
రాజకోపో భవేత్తస్మా ద్ద్వితీయే రాజపూజ్యతా 540

తా. దశారాశికి ద్వాదశమందు చంద్రశుక్రులున్నచో రాజావమానమును, ద్వితీయమందున్నచో రాజగౌరవమును జరుగును.

ద్వితీయే రాహుయోగస్తు నిశ్చయా ద్ధననాశకః
అగ్నిబాధా ద్వాదశేతు కేతునా భూసుతేన చ
షష్ఠాష్టమవ్యయదశా శుభయోగేఽ పి కష్టదా 541

తా. దశారాశికి ద్వితీయమందు రాహుసంబంధమున్న ధననాశనమును, ద్వాదశమందు కేతువుయొక్కగాని కుజునియొక్క గాని సంబంధమున్న, అగ్నిబాధయు కలుగును. షష్ఠాష్టమ వ్యయరాసులకు శుభసంబంధమున్నను వాదిదశ కష్టము నిచ్చును.

తత్ర నీచారియోగే తు సా దశాతీవ కష్టదా
కేంద్రస్య పణఫరస్యాపి దశా తు శుభదాయినీ 542

తా. షష్ఠాష్టమవ్యయములందు నీచగ్రహ శత్రుగ్రహసంబంధము కలిగిన వారి దశ మిక్కిలి కష్టమునిచ్చును. కేంద్రము యొక్కగాని పణఫరముయొక్క గాని దశ మిక్కిలి శుభము నిచ్చును.

పుంసాం ప్రకృతిచక్రేణ లగ్న మారభ్య సా దశా
దశాబ్దగణనం చాపి ప్రకృత్యైవహి సంభవేత్ 543

తా. పురుషులకు ప్రతిదశయు లగ్నమునుండియే గణనము చేయవలెను. దశాసంవత్సరపరిమాణము మాత్రము ప్రకృతి చక్రమునుబట్టి గణించవలెను.

స్త్రీణాం వికృతిచక్రేణ చతుర్థాచ్చ దశాం నయేత్
దశాబ్దగణనం త్వత్ర ప్రకృత్యైవ భవేద్ధ్రువమ్ 544

తా. స్త్రీలకు దశానయనము వికృతిచక్రమును బట్టియు చతుర్థమునుండియు చేయవలెను. అయినను దశాసంవత్సర గణనము మాత్రము ప్రకృతి చక్రమును బట్టియే చేయవలెను. ఓజరాసులకు వ్యుత్రమముగను, యుగ్మరాసులకు క్రమముగను, దశాగణనము చేయుట వికృతిచక్రమనబడును.

ఫలం తు చరపర్యాయదశాయాః క్రమ ఉచ్యతే
అత్ర స్వామిగురుజ్ఞానాం దృగ్యోగో బలమిష్యతే 545

తా. చరపర్యాయదశయొక్క క్రమమును ఫలమును చెప్పబడుచున్నది. ఈ దశావిషయమున లగ్నాధిపగురుబుధుల దృగ్యోగసంబంధము బలమగును. లగ్న సప్తమములలో బలవత్తరమైన రాశినుండి గణనచేయుటయే చరపర్యాయదశ యగును.

ద్వారం దశారంభరాశి స్తస్మా త్తావాంస్తు బాహ్యభం
తయోస్తు పాపదృగ్యోగే బంధరోగాదికం భవేత్ 546

తా. దశకు ప్రారంభరాశి ద్వారమనియు, లగ్నమునకు ప్రారంభరాశి ఎన్నవ దగునో ఆ ప్రారంభరాశి కన్నవది బాహ్యమనియు చెప్పబడును. ఆ లగ్న బాహ్యరాసులందు పాపగ్రహముల దృగ్యోగసంబంధము కలిగిన బంధనము రోగము మొదలగునవి కలుగును.

యస్యరాశేర్దశాయాంతుపాపాస్స్యుర్ద్వారబాహ్యయోః
తద్దశాయాం బంధనం చ రోగశ్చాపి ప్రజాయతే 547

తా. ఏకాశిదశ జరుగునపుడు ఆరాశియొక్క ద్వారబాహ్యరాసులందు పాపులుందురో, ఆ దశయందు బంధనమును రోగమును కలుగును.

ద్వారబాహ్యస్థితః పాపః స్వోచ్చస్వర్క్ష శుభాన్వితః
యది స్యాత్తద్దశాయాం తు శుభమేవ ఫలంవదేత్ 548

తా. ద్వారబాహ్యరాసులందున్న గ్రహము స్వోచ్చస్వక్షేత్ర శుభసంబంధములను కలిగియున్నచో ఆ రాశిదశయందు శుభఫలమునే చెప్పవలెను.

బలవద్రాశితో జ్ఞేయం వక్ష్యమాణదశాదికం
లగ్నసప్తమయోర్యత్తు బలవద్భ్యశ్యతే తతః 549

తా. లగ్నసప్తమములలో బలమైనరాశినుండి చెప్పబోవు దశాదులను తెలియ వలెను.

ద్వారబాహ్యస్థితః పాపః స్వోచ్చ స్వర్క్షస్థితో యది
శుభయోగఫలం బ్రూయా ద్దశాయా మత్ర నిర్ణయాత్ 550

తా. ద్వారబాహ్యములందున్న పాపగ్రహమునకు ఆ ద్వార బాహ్యములు ఉచ్చ స్వక్షేత్రములైనచో ఆయారాశిదశయందు శాస్త్రనిర్ణయమునుబట్టి శుభయోగఫలమును చెప్పవలెను.

లగ్నసప్తమయో ర్యస్తు బలవాన్ స తు చే చ్చరః
తస్మా త్పవ్యాపనవ్యేవ సర్వరాశిదశావిధిః 551

తా. లగ్నసప్తమములలో బలముగలది చరరాశియైనచో దానికి సవ్యాపసవ్య ముగా పరిగణించుటయే సమస్తమైన రాసుల దశానిధి యగును.

ఓజే సవ్యాద్దశా యుగ్మే త్వపసవ్యేన వై దశా
యదా చ స్థిరరాశి స్స్యా ల్లగ్నసప్తమయోర్బలీ
తత షష్ఠక్రమేణైవ పదక్రమవశా ద్దశా 552

తా. ఓజరాశియందు సవ్యముగా గణించుటవలనను, సరిరాశియందు అపసవ్యముగా గణించుటవలనను దశలు ప్రవర్తించును. లగ్నసప్తమములలో బలముగలది స్థిరరాశియైనచో దానినుండి పదక్రమము ననుసరించి షష్ఠషష్ఠ రాశి క్రమమున దశ ప్రవర్తించును.

ద్విస్వభావో యది స్యాత్తు లగ్నసప్తమయో ర్బలీ
తస్మాద్దశాస్యుః కేంద్రాణాం పశ్చాత్పణపరోదితాః
ఆపోక్లీబదశా శ్చాంతే నేయాః ప్రోక్తపదక్రమాత్ 553

తా. లగ్నసప్తమములలో బలముగలది ద్విస్వభావరాశియైనచో నా ద్విస్వభావ రాశినుండి మొదట కేంద్రములదశలును తరువాత పణఫరముల దశలును, అటు పిమ్మట ఆపోక్లీబముల దశలును, వెనుక చెప్పిన పదక్రమమునుబట్టి ప్రవర్తించును.

దశామేవం విధాం నీత్వా ద్వారబాహ్యబలాబలైః
ఫలం బ్రూయాద్దశాబ్దాస్తునాధాంతాన్యాయతోభవన్
నాధాస్స్వాసాం దశానాంతుస్యుః కేంద్రాదిస్థితాగ్రహాః 554

తా. ద్వారబాహ్యరాసుల బలాబలములనుబట్టి ఇట్టి దశను నడపి ఫలమును చెప్పవలెను. దశాసంవత్సరములు మాత్రము రాశినుండి రాశ్యధిపతివరకు లెక్కించగా వచ్చిన సంఖ్యయగును. ఈ దశలకు కేంద్రాదులందున్న గ్రహములు క్రమముగా నాధులగుదురు అనగా-దశానాధునకు కేంద్రమందున్న గ్రహములు కేంద్రదశా నాధులును, పణఫరములందున్న గ్రహములు పణఫరదశానాధులును, ఆపోక్లీ బలము లందున్న గ్రహములు ఆపోక్లీబదశానాధులును అగుదురని భావము.

భాగాధికః కారక స్స్యా త్పూర్వ మేవ సమీరితః
లగ్నా ద్యూనా త్కారకాంతగణనే యాధికా భవేత్
తత్సంఖ్యయా కారకస్య దశా జ్ఞేయా విచక్షణైః 555

తా. రాశియందధికభాగలు భుక్తమైనవాడు కారకుడని పూర్వమే చెప్పబడినది. లగ్నమునుండియు సప్తమమునుండియు కారకుడున్న రాశివరకు లెక్కించగా వచ్చిన సంఖ్యయే కారకుని దశాసంవత్సరపరిమాణ మగును. ఈ విషయమే గ్రంథాంతర మందుగూడ.

లగ్నా త్కారకపర్యంతం సప్తమా ద్వా దశాం నయేత్
ఉభయో రధికా సంఖ్యా కారకస్య దశా భవేత్
అనియిట్లు చెప్పబడినది.

కారకే తు విలగ్నస్థే దశా ద్వాదశవార్షికా
దశవర్షా సప్తమస్థేకారకే తత్సమాః పునః
దశాః కారకయుక్తానాం గ్రహాణాం చ పృథక్ పృథక్ 556

తా. కారకుడు లగ్నమందున్నప్పుడు వానిదశ పండ్రెండు సంవత్సరముల పరిమాణము గలదియు, సప్తమమందున్నప్పుడు పదివత్సరములు పరిమాణము గలదియు నగును. కారకునితో గలసియున్న గ్రహముల దశలు కారకుని దశాసంవత్స రములతో సమానసంఖ్యగలవి యగును. గ్రంథాంతరమందుగూడ

కారకేణ యుతానాం చ ప్రత్యేకం తత్సమాదశా
గ్రహాత్కారకపర్యంతం గ్రహాణాం చ దశాక్రమః
అనియిట్లు చెప్పబడినది.

గ్రహా త్కారకపర్యంతగణనే యావతీ భవేత్
తావత్సంఖ్యాకవర్షా స్స్యు రన్యగ్రహదశాస్త్విహ 557

ప్రథమం కారకస్యైవ దశా నేయా తతః పరం
కేంద్రాదిషు స్థితానాంతు గ్రహాణాం హి దశాస్తథా 558

తా. గ్రహమునుండి కారకునివరకు లెక్కించగా వచ్చిన సంఖ్యయే ఇతరగ్రహ దశాసంవత్సరముల సంఖ్య యగును. మొదట కారకునిదశను, తరువాత కేంద్ర పణ ఫరాదులందున్న గ్రహము దశలను నడుపవలెను.

భుక్తిర్నవానాం తుల్యా స్యా ద్విభక్తా నవధా దశా
దశేశస్థితరాశీశా త్తత్కేంద్రాదిస్థితా దశా 559

తా. దశాసంవత్సరములను తొమ్మిదిభాగములుగా విభజించినపుడు తొమ్మిది గ్రహముల భుక్తులును సమానమగును. దశానాథుడున్న రాశ్యధిపతినుండి అతనికి కేంద్రపణఫరాది రాసులందున్న గ్రహములకు ఆభక్తులు క్రమముగానగును.

అథస్థిరదశాయాస్తు నిర్ణయోయం ప్రదృశ్యతే
లగ్నసప్తమయో రస్తు బలవాన్రాశి రాగతః 560
తమారభ్యదశానేయా ప్రథమం తదనంతరం
తత్సప్తమదా నేయా తతః ప్రకృతిచక్రతః 561

తా. ఇక్కడనుండి స్థిరదవానిర్ణయము ప్రదర్శింపబడుచున్నది. లగ్నసప్తమము లలో బలముగల రాశినుండి మొదటి దశను నడుపవలెను. అనంతరము ఆ బలము గల రాశికి సప్తమమగు రాశిదశను నడుపవలెను. తరువాత ప్రకృతిచక్రమునుబట్టి ముందుశ్లోకముతో నన్వయము.

ప్రథమారంభరాశేస్తు ద్వితీయర్షదశా భవేత్
అనంతరం సప్తమస్య ద్వితీయర్ష దశా తతః 562

తా. ప్రకృతిచక్రమునుబట్టి మొదట నారంభించిన రాశికి ద్వితీయమగురాశి దశయు, తదుపరి సప్తమరాశికి ద్వితీయమగు రాశిదశయు నడుపవలెను. తరువాత ముందుచెప్పబడుచున్నది.

ప్రథమారంభారాశేస్తు తృతీయర్షదశాపునః
సప్తమస్య తృతీయర్షదశానేయా తతః పునః 563

తా. తరువాత మొదట నారంభించిన రాశికి తృతీయమగు రాశిదశయు, పిమ్మట సప్తమమునకు తృతీయమగు రాశిదశయు నడుపవలెను. అటుతరువాత ముందు శ్లోకముతో నన్వయము.

ప్రథమారంభరాశేస్తు చతుర్థర్ష దశా భవేత్
ఏవంక్రమాద్దశా నేయా పుంసాం స్త్రీణాం తదన్యథా 564

తా. అటుతరువాత మొదట నారంభించినరాశికి చతుర్థమగు రాశిదశను నడుపవలెను. ఇట్లే మిగలిన దశలను నడుపవలెను. ఈ చెప్పినదంతయు పురుష జాతకముల విషయము. స్త్రీ జాతకములకు దశానయన విధానము వేరుగా నుండును.

లగ్న సప్తమయోర్యస్తు బలవా న్రాశి రీక్ష్యతే
త చ్చతుర్థం సమారభ్య వికృతి చక్రవశా న్నయేత్ 565

తా. స్త్రీ జాతకములకు వికృతిచక్రమునుబట్టి లగ్నసప్తమములలో బలముగల రాశికి చతుర్థమగు రాశినుండి ప్రారంభించి దశను నడుపవలెను.

తతస్తత్సప్తమదశా వికృత్యైవ తతః పరం
ప్రధమారంభరాశేస్తు ద్వితీయర్షదశా భవేత్ 566

తా. వికృతిచక్రము ననుసరించి తరువాత దశ ఆ చతుర్థమునకు సప్తమమగు రాశిదశ యగును. అటుతరువాత మొదట నారంభించిన రాశికి ద్వితీయమగు రాశి దశయగును.

బలవద్రాశి మారభ్య లగ్న సప్తమయో స్తథా
పురుషాణాం దశా నేయా త్రికోణక్రమశ స్స్ఫుటాః 567

తా. పురుషులకు లగ్నసప్తమములలో బలమగు రాశినుండి త్రికోణ క్రమమున దశలను నడుపవలెను.

తతస్తు తత్సప్తమస్య ద్వితీయర్ష దశాం నయేత్
ఏవం క్రమేణ తు దశా నేతవ్యా స్సూక్ష్మదర్శిభిః
దశానా మధిపాః ప్రాగ్వ ద్విజ్ఞేయాశ్చ ఫలం తథా 568

తా. తరువాత నాచతుర్థముయొక్క సప్తమరాశికి ద్వితీయమగు రాశిదశను నడుపవలెను. ఈ విధముగా మిగలిన దశలను నడుపవలెను. ఈవిధముగా మిగలిన దశలను నడుపవలెను. దశాధిపతులను తత్ఫలములను వెనుకచెప్పిన విధమున తెలియవలెను.

స్త్రీణాం చతుర్థ మారభ్య త్రికోణక్రమశో దశా
బలవద్రాశికోణస్య ప్రధమం తు దశా భవేత్ 569

తా. స్త్రీలకు లగ్నసప్తమములలో బలముగల చతుర్థరాశి నుండి దశ ప్రవర్తించును. అందు మొదటిదశ ఆ బలముగల రాశికి త్రికోణమగు రాశిదశ యగును.

తతో ధనత్రికోణస్య దశాపశ్చాత్తృతీయభాత్
త్రికోణస్య దశా నేయా స్త్రీణా మేవం చతుర్థతః 570

తా. తరువాత ద్వితీయమునకు త్రికోణమగు రాశిదశయు అటుపిమ్మట తృతీయ మునకు త్రికోణమగు రాశిదశయు నడుపవలెను. స్త్రీలకు చతుర్థమునుండి త్రికోణ మగు రాశిదశను పైవిధముగా నడుపవలెను.

ఆద్యా చతుర్థకోణస్య తద్ద్వితీయత్రికోణజా
ద్వితీయా తు దశా జ్ఞేయా క్రమా దేవం దశావిధిః 571

తా. మొదటిది చతుర్థమునకు త్రికోణమగు రాశిదశయును రెండవది యా చతుర్థముయొక్క ద్వితీయమునకు త్రికోణమగు రాశిదశయు నగును. ఇట్లే మిగిలిన దశలను నడుపవలెను.

సప్తమాది దశానేయా నిర్యాణేఽ ఫిఫలేఽ పి చ
రుద్రశూలాత్ర యేష్వవ నిర్యాణంచ ఫలంతథా 572

తా. మరణవిషయములోను ఫలవిషయములోను సప్తమము మొదలుకొని అగు దశలను నడుపవలెను.

పుంసాం ప్రకృతిచక్రేణ స్త్రీణాం వికృతిచక్రతః
దశాసమాః పరిజ్ఞేయాః స్థిరపర్యాయ భేదతః 573

తా. పురుషులకు ప్రకృతిచక్రముచేతను, స్త్రీలకు వికృతి చక్రముచేతను స్థిర పర్యాయ దశాభేదము ననుసరించి దశా సంవత్సరములను గణించవలెను.

అథోచ్యతే హ్యుడుదశావివేచనవిధిః క్రమాత్
విభజ్యచ ద్వాదశధా జన్మర్క్షం జన్మభా త్క్రమాత్
గతాభాగాస్తు యావంతః తత్సరస్థస్తు యోఽ శంకః 574
స ఏవ చంద్రలగ్నం స్యాత్తస్మా న్నేయోడుజా దశా
స్త్రీ పుంసాం చ ప్రకృత్యైవ నేయాశ్చ క్రమశస్సమా 575

తా. ఇకను నక్షత్రదశావివేకము చెప్పబడుచున్నది. జన్మనక్షత్రమును పండ్రెండు భాగములుగా విభజించి అందు జనన కాలమునకు భుక్తములగు భాగములుపోను తరువాత భాగమునకు జన్మలగ్నమునుండి లెక్కించగావచ్చిన రాశియే చంద్రలగ్న మగును. ఆ చంద్రలగ్నమునుండి నక్షత్రదశ నడుపవలెను. స్త్రీ పురుషులకు క్రమముగా దశాసంవత్సరములను నడుపవలెను.

అర్ధేన చరపర్యాయదశాయా ఉచితం యది
అర్ధం తు స్థరపర్యాయదశాయాః ప్రస్ఫుటం యథా
సా యోగార్ధదశా నామసూరిభిః పరికీర్తితా 576

తా. చరపర్యాయదశయొక్క సగముతో స్థిరపర్యాయ దశయొక్క సగము సరిగా సరిపోయినయెడల అది యోగార్ధ దశయని చెప్పబడును.

పుంసాం లగ్నాచ్చసానేయాస్త్రీణాం సాతు చతుర్థభాత్
ఫలం చరాదిపర్యాయదశావ త్కల్ప్యతా మిహ 577

తా. పురుషులకు లగ్నమునుండియు, స్త్రీలకు చతుర్థరాశి నుండియు అయోగార్ధదశ నడుపవలెను. ఫలము మాత్రము చరస్థిరపర్యాయ దశలకు వలెనే కల్పించవలెను.

దృగ్దవా నవమాదీనాం త్రికోణక్రమశో భవేత్
విలగ్నా ద్యాతు నవమా ప్రథమా సా త్రికోణజా 578

తా. లగ్నమునకు నవమము మొదలుకొని త్రికోణక్రమమున విచారించునది దృగ్దశ యగును. లగ్నమునకు తొమ్మిదవ రాశిదశ త్రికోణమువల్లనైన మొదటి దృగ్దశ యగును.

కర్మత్రికోణస్య దశా ద్వితీయా పరికిర్తితా
తృతీయా తు దశా లాభత్రికోణప్రభవా భవేత్ 579

తా. కర్మస్థానమునకు త్రికోణమగు రాశిదశ రెండవదియు లాభస్థానమునకు త్రికోణమగు రాశిదశ మూడవదియు నగును.

ఏవంక్రమా ద్వ్యయాదీనాం త్రికోణప్రభవా దశాః
పంచమం వాథ నవమం లగ్నా ద్యద్బలవద్భవేత్ 580

తత్త్రికోణదశై వాద్యా తదాది క్రమశోభవేత్
లగ్నా న్నపమకర్మాదిభావాం విక్రుతిచక్రతః 581

తా. ఈవిధముగానే వ్యయాదిస్థానముల త్రికోణదశలు అగును. లగ్నమునకు పంచమ నవమములలో బలముగల రాశికి త్రికోణమగు దశయే మొదటిదశ యగును. అది మొదలుకొని విక్రుతిచక్రమునుబట్టి లగ్నమునకు నవమదశమాది దశలను నడుపవలెను.

త్రికోణకల్పనం కార్యం సమాః ప్రక్రుతిచక్రతః
ఫలం తు గోచరదశావజ్ఞేయం తత్వకోవిదైః 582

తా. త్రికోణదశలను వాని సంవత్సర పరిమాణమును ప్రకృతి చక్రమునుబట్టి కల్పించవలెను. ఫలము మాత్రము గోచరదశకువలె చెప్పవలెను.

లగ్నపంచమధర్మాణాం యోబలీ తత్త్రికోణజా
పచక్రమవశా న్నేయా ప్రథమం తు క్రమాత్తతః 583
చ రే లగ్నే ప్రక్రుత్యా చ షష్ఠక్రమాత్థిరే
ద్వంద్వే కేంద్రక్రమాన్నేయో దశాయాం హి పదక్రమః 584

తా. ఇచట గోచరదశ చెప్పబడుచున్నది. లగ్నపంచమ నవమములలో బలము గలరాశికి త్రికోణదశ పదక్రమమున ప్రథమమున నడుపవలెను. తరువాత క్రమముగా లగ్నము చరమైనపుడు ప్రకృతిచక్రమునుబట్టియు, స్థిరమైనపుడు షష్ఠ షష్ఠ క్రమమునను ద్విస్వభావమైనపుడు కేంద్ర పణఫరాదిక్రమమునను ఈ గోచర దశయందు పదక్రమమును నడుపవలెను.

యాచోక్తా గోచరదశా ద్వారం బాహ్యం చ తత్రయత్
తాభ్యాం హి పాకభోగాభ్యాం జన్మలగ్నస్థితైర్గ్రహైః 585
తత్తత్స్థానగతైశ్చాపి గోచరా దాగతైర్గ్రహైః
తత్కాలీనైః ఫలోద్దేశః కార్యః కాలవిదాం వరైః 586

తా. ఈ చెప్పబడిన గోచరదశకు ద్వారబాహ్యరాసులగు పాకభోగరాసుల చేతను, జన్మలగ్నమందున్న గ్రహములచేతను, ఆయాస్థానములందున్న గ్రహముల చేతను గోచరమువల్ల వచ్చిన తత్కాలమందలి గ్రహములచేతను ఫలమును చెప్పవలెను.

తచ్చంద్రలగ్నే జన్మర్క్ష నేతా యది చ సంస్థితః
ఉచ్చే నీచేథవా తస్య యది తస్మింశ్చ చంద్రభే 587
శ్రీమంతోహి ప్రజాయంతే శ్రీహస్తో మిత్రభే తథా
శత్రుక్షేత్రే దరిద్ర స్స్యా జ్జాతస్తత్ర స సంశయః 588

తా. వెనుకచెప్పిన ఆచంద్రలగ్నమందు జన్మలగ్నాధిపతియుండి అది అతనికి ఉచ్చరాశిగాని నీచరాశిగాని అయినచో జాతకుడు శ్రీమంతుడును, మిత్రక్షేత్రమైనచో ధనముగలవాడును, శత్రుక్షేత్రమైనచో దరిద్రుడును నగును.

రవీందు కుజరాహ్విజ్య మందబోధన కేతవః
శుక్రశ్చ కృత్తికాదీనాం ఋక్షాణా మధిపా నవ
కృత్తికా చోత్తరా చోత్తరాంబు త్రినవకాదిమాః 589

తా. కృత్తిక ఉత్తరాఫల్గుని ఉత్తరాషాఢ అను నీ మూడు నక్షత్రములును మూడు నవకములకు నాదిమ నక్షత్రములగును. కృత్తిక మొదలుకొని ఒక్కొక్క నవకమునకు క్రమముగా రవిచంద్రుడు కుజుడు రాహువు బృహస్పతి శని బుధుడు కేతువు శుక్రుడు వీరలు దశావిషయమున నధిపతులగుదురు.

మిత్రర్క్షం చే ద్గృహస్థ స్స్యాచ్ఛత్రుభం చేతు దుర్గతః
ఓజయుగ్మానుసారేణ కారకా ద్దుర్బలా గ్రహాః 590

తా. ఆ చంద్ర లగ్నము మిత్రక్షేత్రమైన జాతకుడు గృహస్థుడును, శత్రు క్షేత్రమైన దరిద్రుడును నగును. గ్రహములు ఓజయుగ్మరాసులందలి స్థితి ననుసరించి కారకుని కన్న బలహీనము లగును.

చంద్రలగ్నం సమారభ్య నక్షత్రేశముఖాన్ గ్రహాన్
దశాధీశాన్ ప్రకృత్యైవ స్థాపయే త్తద్విదుత్తమః 591

తా. జన్మనక్షత్రాధిపతి మొదలగు దశాధిపతులను చంద్ర లగ్నమునుండి ప్రకృతి చక్రమును బట్టి స్థాపించవలెను.

తత్ర కారకకేంద్రస్థదశాయాం తు శుభం భవేత్
దుఃస్థానస్థదశాయాం చే దశుభం భవతి ధ్రువమ్ 592

తా. ఆదశాధినాథులలో కారకునకు కేంద్రమందున్న గ్రహముల దశలందు శుభమును, దుఃస్థానమందున్న గ్రహముల దశలందశుభమును కలుగును.

షష్ఠాష్టమవ్యయస్థానాం శుభానాం తు శుభాదశా
కేచి దుఃస్తేఽపి చ శనౌ కారకా చ్ఛుభ మేవ హి 593

తా. షష్ఠాష్టమవ్యయములందున్న శుభగ్రహముల దశలు శుభము నిచ్చును. కారకునకు శని దుష్టస్థానమందున్నను శుభప్రదుడగునని కొందరు చెప్పుచున్నారు.

ఏవ మేవ ఫలం వాచ్య మంతర్భుక్తిషు చా ప్యలం
శుభగ్రహయుతే రాశౌ శుభ మేవ ఫలం భవేత్ 594

తా. అంతర్దశలందుగూడ నిట్లేఫలము చెప్పవలెను. రాశియందు శుభగ్రహము లున్నచో నారాశి దశాఫలము శుభమగును.

రాశిస్వామి న్యుచ్చసంస్థే తద్రాశే శ్శుభదా దశా
నీచారిసంస్థే భస్వామి న్యన్యథా చ ఫలం భవేత్ 595

తా. రాశ్యధిపతి ఉచ్చయందున్న ఆ రాశిదశ శుభము నిచ్చును. నీచ యందు గాని శత్రుక్షేత్రమందుగాని ఉన్నచో నశుభఫలము నిచ్చును.

సిద్ధం హి ద్వారబాహ్యాభ్యా మేవంఫల ముదాహృతంః
జయప్రద శ్శుభో రాశి రశుభ స్త్వశుభప్రదః 596

తా. ద్వారబాహ్యారాసులకు ఫలమిట్లు చెప్పవలెను. రాశి శుభమైన జయమును, అశుభమైన అశుభము నిచ్చును.

శుభరాశిగతే పాపే కష్టం పూర్వం తత శ్శుభం
పాపరాశిగతే సౌమ్యే శుభం పూర్వం తతోఽశుభమ్ 597

తా. పాపగ్రహము శుభరాశియందున్న నా పాప గ్రహదశాకాలములో ముందు కష్టమును పిదప శుభమును కలుగును. శుభగ్రహము పాపరాశియందున్న నా శుభ గ్రహదశాకాలములో ముందు శుభమును పిదప నశుభమును కలుగును.

శత్రురాశౌ ద్రవ్యనాశో మిత్రరాశౌ ధనాగమః
ఉచ్చరాశౌ భవేత్కీర్తిర్నీచే నైచ్య మసంశయః 598

తా. దశాధిపతి శత్రురాశియందున్న ద్రవ్యనాశమును మిత్రరాశియందున్న ధన ప్రాప్తియు, ఉచ్చయందున్న కీర్తియు, నీచయందున్న నైచ్యమును కలుగును.

ద్వితీయే పంచమే సౌమ్యే రాజప్రీతిర్జయో భవేత్
పాపరాశిగతే సౌమ్యే రాజప్రీతిర్జయోభవేత్ 599

తా. ద్వితీయమందుగాని పంచమమందుగాని శుభుడున్న యెడల రాజ ప్రీతియు జయమును కలుగును. ఆ ద్వితీయ పంచమములు పాపగ్రహరాసులైనను నదియే ఫలము కలుగును.

పాపే తృతీయే షష్ఠే చ శత్రో ర్ని గ్రహణం జయః
చతుర్థే తు శుభే సౌఖ్య మారోగ్యం త్వష్టమే భవేత్ 600

తా. తృతీయమందుగాని షష్ఠమందుగాని పాపగ్రహమున్నచో శత్రునిగ్రహ మును జయమును కలుగును. శుభగ్రహము చతుర్థమందున్నచో సౌఖ్యమును, అష్టమ మందున్నచో నారోగ్యమును కలుగును.

ధర్మవృద్ధి ర్గురోః పూజా సౌఖ్యం నవమగే శుభే
విపరీతే విపర్యేతి మిశ్రే మిశ్రం ఫలం భవేత్ 601

తా. భాగ్యమందు శుభగ్రహమున్నచో ధర్మాభివృద్ధియు, గురుపూజయు సౌఖ్యమును కలుగును. పాపగ్రహ మున్నచో దుష్టఫలమును, శుభాశుభగ్రహము లున్నచో మిశ్రఫలమును కలుగును.

ఏతద్రాశిఫలం నిత్యం ప్రాధాన్యా త్పాకభోగయోః
త్రికోణదృష్టిపర్యాయదశా స్వేవం ఫలస్థితి 602

తా. పాకభోగరాసుల ప్రాధాన్యమునుబట్టి ఈ నవమరాశి ఫలమును ఎల్లప్పు డును చెప్పవలెను. త్రికోణదృష్టి పర్యాయదశలయందు నిట్లే ఫలము చెప్పవలెను.

పాకే భోగే చ పాపాఢ్యే దేహపీడా మనోవ్యధా
సప్తమే పాకభోగాభ్యాం పాపే దారాతిపీడనమ్ 603

తా. పాకభోగరాసులు పాపగ్రహాక్రాంతములైనచో దేహపీడయు మనోవ్యధయు కలుగును. సప్తమము పాకభోగరాసులలో నొకటియై అందు పాపగ్రహమున్న భార్యకు మిక్కిలి బాధకలుగును.

దశమే కీర్తిహాని స్స్యా న్నవమే పితృపీడనం
పాకా ద్రంధ్రగతే పాపే పీడా సర్వార్ధ బాధికా 604

తా. పాకభోగరాసులలో నొకటి దశమమైనచో మానహానియును నవమ మైనచో పితృబాధయు కలుగును. పాకరాశికి అష్టమమందు పాపగ్రహ మున్నచో సర్వానర్ధ కరమగు బాధ కలుగును.

ఉక్తస్థానగతే సౌమ్యే తత్తత్సౌఖ్యం వినిర్దిశేత్
కేంద్రస్థానగతే సౌమ్యే లాభ శ్శత్రుజయో భవేత్ 605

తా. వెనుకచెప్పినస్థానములందు శుభులున్న నాయాసౌఖ్యములను చెప్పవలెను. శుభుడు కేంద్రమందున్న లాభమును శత్రుజయమును కలుగును.

పాపేవిపర్యయో భేజ్ఞయా న్మిశ్రే మిశ్రం ఫలం భవేత్
జన్మకాలగ్రహస్థిత్యా గోచరస్థగ్రహై రపి
విచార్య సమ్యగ్వక్తవ్యం స్యా త్త్రికోణదశాఫలమ్ 606

తా. కేంద్రమందు పాపగ్రహమున్నచో వెనుక చెప్పినదానికి విపరీతఫలమును, శుభాశుభగ్రహము లున్నచో మిశ్రమఫలమును కలుగును. జన్మకాలమందలి గ్రహస్థితినిబట్టియు, గోచరదశ యందున్న గ్రహములను బట్టియు చక్కగా విచారించి త్రికోణ దశాఫలమును చెప్పవలెను.

యా చ రాశిదశా ప్రోక్తా రాశి భుక్తిప్రూద్ధవేత్
సర్వదాయేషు సిద్ధ స్యా త్ప్రకృత్యా భుక్తినిర్ణయః 607

శ్రీకాశ్యపకులీనేన సింగయార్యేనా విరచితోఽయం జాతకరాజము స్సంపూర్ణః

తా. రాశిదశ రాశిభుక్తి క్రమముస సగును. అన్నిదశల యందును భుక్తి నిర్ణయము ప్రకృతి చక్రముచేతనే సిద్ధించును.

శ్రీధరవంశాబ్ధి రాకాచంద్రులు శ్రీపత్సగోత్రులు
జ్యోతిర్విద్యా పారంగతులు సగు శ్రీ వెంకయ్య సిద్ధాంతియు
తత్పుత్ర శ్రీ విశ్వనాధశాస్త్రియు విరచించిన
యాంధ్ర వివరణము సంపూర్ణము.

-)0(-